RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



24 జూన్ 2025 మంగళవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:21

# 9 రోజుల్లో రూ.9 వేల కోట్ల రైతు భరోసా

## రాష్ట్ర చరిత్రలోనే ఇదే తొలిసారి ,ప్రజాప్రభుత్వం సాధించిన ఘనత

## -ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



రాష్ట్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని గాంధీ భవన్ లో జరిగిన సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేన్నట్లుగా కేవలం 9 రోజుల్లోనే.. 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసాను ప్రజా ప్రభుత్వం రైతులకు అందించింది అని చెప్పారు. అందులో మహిళలకు ఉచిత బస్సు, రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ, రైతులకు ఉచిత కరెంట్, సబ్సిడీ గ్యాస్ సిలండర్, పేదలకు సన్నబియ్యం వంటి పథకాలను అమలు చేస్తోందని చెప్పారు. వీటితో పాటుగా ఎవరూ ఊహిచనంత పెద్ద స్థాయిలో రైతు భరోసాను ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అమలు చేస్తోందని చెప్పారు. అందులో భాగంగా ఈ సీజన్ మొదలు కాగానే ఎకరాకు గతంలో రూ. 10 వేలుంటే.. మనం రెండువేలు జోడించి.. రూ. 12 వేలు ఇవ్వడం జరిగింది. కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా ఇవ్వడం జరుగుతోంది. గతంలో 5.. 10 ఎకరాలకు మాత్రమే అని పరిమితులు ఉండేదన్నారు. మన ప్రభుత్వంలో అవేమీ లేకుండా వ్యవసాయం యోగ్యమైన అన్ని భూములకు రైతు భరోసా ఇవ్వడం జరుగుతోంది. రైతు భరోసా వేయడం మొదలు పెట్టి కేవలం 9 రోజుల్లోనే పూర్తి చేయడం జరిగింది. ఇంత తక్కువ కాలంలో రైతు భరోసాను పూర్తిగా వేయడం రాష్ట్ర చరిత్రలోనే ఇద తొలిసారని అన్నారు. ఈ నెల 16న మొదలు పెట్టి 24 తారుఖున పూర్తి చేయడం జరుగుతోంది. అదే రోజున రాష్ట్రంలోని రైతు వేదికల వద్ద రైతులను సమావేశ పరుస్తాం. ప్రభుత్వం తరపున సచివాలం ఎదురుగా ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ముఖ్యమంత్రితో సహా రాష్ట్ర మంత్రులంతా వారిని ఉద్దేశించి సందేశాన్న ఇస్తారు. కాంగ్రెస్ పార్టీ ఆలోచనను అనుసరించి ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేసింది కావున.. అన్ని మండల కేంద్రాల్లో మండల కమిటీల ఆధ్వర్యంలో కేవలం 9 రోజుల్లో కోటిన్నర ఎకరాలకు సుమారు 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులను అందించిన విషయాన్ని వివరిచాలి. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించాలని కోరుతున్నా అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. ఈ సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచంద్ రెడ్డి ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



ఈనెల జూలై 13 న సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయినీ మహంకాళి బోనాల ఉత్సవాల ఆహ్వాన పత్రికను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందించిన మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆశీర్వచనం అందించిన ఉజ్జయినీ మహంకాళి ఆలయ అర్చకులు.

## మావోయిస్టులతో ఎలాంటి చర్చలు జరిపేదే లేదు హోంమంత్రి అమిత్ షా స్పష్టం.



న్యూఢిల్లీ, ఆయుధాలు విడిచి జనజీవన స్రవంతిలో కలవాలని కోరారు వర్షాకాలంలో కూడా నక్సల్స్ ఏరివేత కొనసాగుతుందని, మార్చి 2026లోగా నక్సల్ను పూర్తిగా నిర్మూలించడమే తమ లక్ష్యం అన్నారు. ఆయుధాలు వదలిన వారిని తాము హృదయ పూర్వకంగా స్వాగతిస్తామని తెలిపారు. రెండు రోజుల పర్యటన సందర్భంగా పలు కీలక పనులకు శంకుస్థాపన ఆయన ఈ మేరకు ఛత్తీస్గఢ్లో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.

ఛత్తీస్‌గఢ్‌లో విష్ణు దేవ్ సాయి ప్రభుత్వం దూసుకు పోతుందని, నక్సల్స్ ఏరివేతలో అతిపెద్ద విజయం సాధించారని అమిత్ షా ప్రశంసించారు. నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌ను వేగవంతం చేయడమే కాకుండా, ఎప్పటికప్పుడు దానికి మార్గనిర్దేశం చేస్తూ వస్తుందని తెలిపారు. తాను గత పదకొండు సంవత్సరాలుగా ఛత్తీస్‌గఢ్‌కు వస్తున్నాని చెప్పారు. ఛత్తీస్‌గఢ్‌ను అభివృద్ధి చేసిన ఘనత ప్రధాని మోదీకే దక్కుతుందని వ్యాఖ్యానించారు. అంతకుముందు ఛత్తీస్‌గఢ్‌లోని నవ రాయ్‌పూర్ అటల్ నగర్‌లో మూడు నూతన కార్యక్రమాలకు అమిత్ షా ఆదివారం శంకుస్థాపన చేశారు. నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్సిటీ క్యాంపస్, సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ పనులు ప్రారంభించారు. వాటితో పాటు ఎన్ఎఫ్ఎస్ యూనివర్సిటీ శాశ్వత క్యాంపస్, ఛత్తీస్‌గఢ్-ఐహబ్ కూడా ప్రారంభించారు.



నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి:గాంధీభవన్‌లో మాజీ రాష్ట్రపతి వివి గిరి, జాతీయ కాంగ్రెస్ నాయకులు దివంగత నేత స్రంజయ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ , ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్ , కవ్వంపల్లి సత్యనారాయణ ,మేయర్ గద్వాల విజయలక్ష్మి, సిడబ్ల్యుసి సభ్యులు వంశీ చంద్ రెడ్డి.

## హౌసింగ్ బోర్డు స్థలాలకు డిమాండ్

### మరోసారి రికార్డు స్థాయి ధరలతో కొనుగోళ్లు

### గచ్చిబౌలిలో రూ. 33 కోట్లకు ఒక ప్లాట్ కొనుగోలు

హైదరాబాద్, జూన్ 23 రాజధాని పరిసర ప్రాంతాల్లోని హౌజింగ్ బోర్డుకు చెందిన భూముల బహిరంగ వేలంలో మరోసారి రికార్డు స్థాయి ధరలు పలికాయి. గచ్చిబౌలి ప్రాంతంలోని ఒక కమర్షియల్ ప్లాట్ ను ఏకంగా రూ.33 కోట్లకు కొనుగోలు చేయడానికి ముందుకు రాగా, మరో చోట రూ. 13.51 కోట్లు పలికింది. రెండు ఎంఐజి ప్లాట్లను (%ాశ్రీశీం%) కూడా సుమారు 4.50 కోట్లకు పైగా వెచ్చించి బహిరంగ వేలంలో దక్కించుకోడానికి పోటీపడ్డారు. అలాగే చింతల్ ప్రాంతంలోని ప్లాట్లను కూడా కోట్లాది రూపాయలు వెచ్చించి కొనుగోలు చేశారు. మొత్తం 11 ప్లాట్లను వేలం వేయగా రూ.65.02 కోట్ల మేర ఆదాయం వచ్చిందని హౌజింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ , హౌజింగ్ కమిషనర్ శ్రీ వి.పి.గౌతం తెలిపారు. నగరంలోని చింతల్, గచ్చిబౌలి, నిజాంపేట తదితర ప్రాంతాల్లో వివిధ రకాలైన

మిగతా 2లో

## బీసీ బిల్లును చట్టం రూపంలో చేసుకొని గవర్నర్ కు పంపించడం జరిగింది వార్తా 2 లో

## నేడు రైతు భరోసా విజయోత్సవ సభ

### -సి.ఎస్ తో కలసి ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి తుమ్మల



హైదరాబాద్, జూన్ 23 : రైతు భరోసా విజయోత్సవ సభ ను మంగళవారం నాడు సచివాలయం ఎదురుగా గల రాజీవ్ గాంధీ విగ్రహ ఆవరణలో నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర వ్యవసాయ, సహకార,మార్కెటింగ్ జోళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. హైదరాబాద్ సెక్రటేరియట్ ముందు గల రాజీవ్ విగ్రహం ఆవరణ ప్రాంగణంలో మంగళవారం సాయంత్రం రైతు భరోసా విజయోత్సవం సభ నేపథ్యంలో చేపట్టబోయే ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రితో పాటు సహచర మంత్రులు పాల్గొన్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతాంగానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, తెలంగాణ రైతులను రాజులుగా చూడాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని అన్నారు. రైతుల వ్యవసాయ పనులకు తొలకరికి ముందుగానే రైతు భరోసాను తొమ్మిది రోజులలో రూ. 9 వేల కోట్ల రూపాయలు రైతు ఖాతాలో జమ చేయడం జరిగిందని స్పష్టం చేశారు. రైతుల సంతోషాలు పంచుకోవడం కోసం రైతు నేస్తం వేదిక ద్వారా మంగళవారం సెక్రటేరియట్ ముందుగల రాజీవ్ విగ్రహం ప్రాంగణంలో విజయోత్సవ సభ నిర్వహించనున్నట్లు , దేశంలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ గారి ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా రైతులకు రూ. 70 వేల కోట్లు రుణమాఫీ జరిగితే తెలంగాణలో ఇప్పుడు 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ కింద రూ. 21 వేల కోట్లు చెల్లించటం జరిగిందని అన్నారు. ఇట్టి కార్యక్రమానికి అన్ని జిల్లాల నుండి రైతు భరోసా పొందిన లబ్ధిదారులు పాల్గొననున్నారని , కార్యక్రమం ఏర్పాట్లు ఎక్కడ కూడా లోపాలు లేకుండా, రైతులు ఇబ్బంది పడకుండా ఏర్పాట్లు పక్కాగా ఉండాలని మంత్రి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. విద్యుత్, త్రాగునీరు, షామియానాలు, సీటింగ్ కెపాసిటీ, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్ తదితరు అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తో అధికారులకు కలిసి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్ రావు, ప్రిన్సిపల్ సెక్రెటరీ అహమ్మద్ నదీమ్, హైదరాబాద్ కమిషనర్ పోలీస్ సివి ఆనంద్, అడిషనల్ డీజీ లా అండ్ ఆర్డర్స్ ఎంఎం భగవ త్, ట్రాన్స్పోర్ట్ శాఖ కమిషనర్ సురేందర్ మోహన్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్,, ఐ అండ్ పి ఆర్ కమిషనర్ సిహెచ్ ప్రియాంక, ఉద్యాన శాఖ కమిషనర్ యాస్మిన్ భాష, ఫ్రాణజూ ఎండి ముస్రాఫ్ అలీ, వ్యవసాయ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను బాధ్యతతో సత్వరమే పరిష్కరించాలి: కమిషనర్ ఆర్.వి.కర్ణన్

### జీహెచ్ఎంసీ వ్యాప్తంగా ప్రజావాణికి 224 అర్జీలు

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధిజూన్ 23:** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను బాధ్యత తో పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ అధికారులకు సూచించారు. సోమవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి నగరంలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కమిషనర్ వినతులు స్వీకరించారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను ఆయా విభాగాలకు పంపి తక్షణ చర్యలకు సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా కమిషనర్ ఆర్.వి.కర్ణన్ మాట్లాడుతూ... ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఒక్క ఫిర్యాదును ఆయా విభాగాల అధికారులు బాధ్యతతో పరిశీలించి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రతి ఫిర్యాదు ను క్షుణ్ణంగా పరిశీలన చేసి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. వివిధ శాఖల మధ్య సమన్వయం మెరుగుపరుచుకుని ఒకే ఫిర్యాదు రిపీట్ కాకుండా నివారించాలని సూచించారు.

జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 78 విన్నపాలు రాగా, అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి 45, ట్యాక్స్ సెక్షన్ 13, శానిటేషన్ 4, ఇంజనీరింగ్ విభాగం 3, హెచ్.ఎం.డబ్ల్యూ.ఎస్.ఎస్.బి 2, ల్యాండ్ అక్విజిషన్, ఫైనాన్స్, ఏ.సి లీగల్, విజిలెన్స్ విభాగాలకు ఒకటి చొప్పున ఫిర్యాదులు అందగా, ఫోన్ ఇన్ ద్వారా 7 ఫిర్యాదు అందింది.

జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 146 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో 57, సికింద్రాబాద్ జోన్ లో 53, శేరిలింగంపల్లి జోన్ లో 17, చార్మినార్ జోన్ లో 8, ఎల్బీనగర్ జోన్ లో 6, ఖైరతాబాద్ జోన్ లో 5 ఆర్జీలు అందాయి.




ఈ కార్యక్రమంలో సి ఈ లు రత్నాకర్, నిత్యానంద అడిషనల్ కమిషనర్ లు వేణుగోపాల్, సత్యనారాయణ, యాదగిరి రావు, వేణుగోపాల్ రెడ్డి, పంకజ, నళిని పద్మావతి, సిసిపి శ్రీనివాస్, విజిలెన్స్ అడిషనల్ ఎస్ పి శ్రీనివాస్ టౌన్ ప్లానింగ్ అడిషనల్ సి సి పి లు వెంకన్న, గంగాధర్, ప్రదీప్ రంజిత్, చీఫ్ మెడికల్ అధికారి డాక్టర్ పద్మజ, చీఫ్ వెటర్నరీ అధికారి డాక్టర్ అబ్దుల్ వకీల్, డిప్యూటీ సి ఈ పనస రెడ్డి, హౌసింగ్ ఎస్ ఈ పి వి రవీందర్ రాజేశ్వర రావు, ఏ ఈ బాలాజీ, ఎస్ ఎన్ డి పి డిప్యూటీ సి ఈ పి వి రావు ఎస్టేట్ ఆఫీసర్ ఉమా ప్రకాశ్, అడ్వర్టైజ్మెంట్ ఆఫీసర్ మొహమ్మద్ దుర్ధన భాను, ఆయా విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాబలం

24 జూన్ 2025 మంగళవారం

# జి7 సదస్సులో భారత్ కీలక ప్రతిపాదనలు

కెనడాలోని కనానస్కిస్‌లో 2025 జూన్ 18 –19 తేదీలలో జరిగిన 51వ జి-7 సదస్సులో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఔట్‌రీచ్ సెషన్‌లో పాల్గొని, ఉగ్రవాదం, ఇంధన భద్రత, కృత్రిమ మేధస్సు (ఎఐ), గ్లోబల్ సౌత్ ఆకాంక్షలపై కీలక ప్రతిపాదనలు చేశారు. ఈ సమావేశం ప్రపంచ శాంతి, స్థిరమైన అభివృద్ధి కోసం సమష్టి చర్యల అవసరాన్ని నొక్కి చెప్పింది. మోడీ ప్రసంగం భారత్‌ను గ్లోబల్ సౌత్ దేశాల ప్రతినిధిగా నిలబెట్టడమే కాక, ఉగ్రవాద నిర్మూలన, స్థిరమైన ఇంధన విధానాలపై దృఢమైన సందేశాన్ని అందించింది. ఈ సమ్మిట్‌లో చర్చించిన అంశాలు, భారత్ ప్రతిపాదనలు, ఇతర దేశాల స్పందనలు ప్రపంచ రాజకీయ, ఆర్థిక డైనమిక్స్‌ను అర్థం చేసుకోవడానికి కీలకమైనవి. జి–7 సదస్సులో ఉగ్రవాదం ప్రధాన అంశంగా నిలిచింది. పహల్గాం ఉగ్రదాడిని ప్రస్తావిస్తూ మోడీ దీనిని మానవత్వంపై దాడిగా అభివర్ణించారు. 'ఉగ్రవాదంపై ద్వంద్వ వైఖరి ఉండకూడదు. దీనిని సమర్థించే దేశాలు తగిన మూల్యం చెల్లించాలి' అని ఆయన హెచ్చరించారు. పాకిస్తాన్‌ను పరోక్షంగా ఉగ్రవాద కేంద్రంగా ఆరోపిస్తూ, దాని వత్తాసుతోనే పహల్గాం దాడి జరిగిందని వ్యాఖ్యానించారు. ఉగ్రవాద నిర్మూలనకు అంతర్జాతీయ సమన్వయం, ఆర్థిక ఆంక్షలు, సమాచార భాగస్వామ్యం అవసరమని సూచించారు. ఈ వ్యాఖ్యలు పాకిస్తాన్‌పై ఒత్తిడి (%ూతీవంంబతీవ ాఖుఎఅర్ఖుఅ%) తీసుకురావడంతో పాటు, భారత్ జాతీయ భద్రతా విధానాన్ని ప్రపంచ వేదికపై స్పష్టం చేశాయి. ఇంధన భద్రత మరో కీలక చర్చా అంశం. మోడీ స్థిరమైన, సరసమైన ఇంధన వనరుల అవసరాన్ని నొక్కి చెప్పారు. గ్లోబల్ సౌత్ దేశాలు ఇంధన అనిశ్చితులను ఎదుర్కొంటున్నాయని, సౌర, పవనశక్తి వంటి పునరుత్పాదక వనరులపై పెట్టుబడులు పెంచాలని సూచించారు. భారత్‌లో సౌరశక్తి, గ్రీన్‌హైడ్రోజన్ వంటి చొరవలను హైలైట్ చేస్తూ, అంతర్జాతీయ సహకారం కోసం పిలుపునిచ్చారు.

ఎఐ సాంకేతికత శక్తివంతమైనది అయినప్పటికీ, దాని అధిక ఇంధన వినియోగం సవాలని, దీనికి పరిష్కారంగా గ్రీన్ డేటా సెంటర్ల అభివృద్ధిని ప్రతిపాదించారు. ఈ సూచనలు భవిష్యత్–కేంద్రిత దృష్టిని, భారత్ పర్యావరణ నిబద్ధతను ప్రతిబింబించాయి. గ్లోబల్ సౌత్ దేశాల ఆకాంక్షలను మోడీ బలంగా వినిపించారు. ఆర్థిక అసమానతలు, సాంకేతిక వెనుకబాటుతనం, ఇంధన అవసరాలు వంటి సమస్యలను లేవనెత్తి, ఈ దేశాలకు సమాన అవకాశాలు కల్పించాలని కోరారు. ఎఐ ఆవిష్కరణలలో సమన్యాయం, సాంకేతిక బదిలీ ద్వారా గ్లోబల్ సౌత్ దేశాల సామర్థ్యాన్ని పెంచాలని సూచించారు. ఈ ప్రతిపాదనలు భారత్‌ను అభివృద్ధి చెందుతున్న దేశాల స్వరంగా నిలబెట్టాయి. జి–7 దేశాల నాయకుల స్పందన సానుకూలంగా ఉంది. కెనడా ప్రధాని మార్క్ కార్నీ మోడీని ఆహ్వానించడం వెనుక భారత్ పెరుగుతున్న ఆర్థిక, రాజకీయ ప్రభావాన్ని గుర్తించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో జరిగిన ద్వైపాక్షిక చర్చలలో పహల్గాం దాడికి ప్రతిగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌పై చర్చ జరిగినట్లు నివేదికలు సూచిస్తున్నాయి. ఇటలీ, ఫ్రాన్స్, జర్మనీ వంటి దేశాలు ఉగ్రవాద నిర్మూలనకు ఐక్యత అవసరమని సమర్థించాయి. అయితే ఆంక్షల విధానంపై ఏకాభిప్రాయం సాధించడం సవాలుగా కనిపిస్తోంది. ఇంధన భద్రత, ఎఐపై భారత్ సూచనలు గ్లోబల్ సౌత్ దేశాల నుండి విశేష ఆదరణ పొందాయి. జి –7 దేశాలు సహకారం కోసం ముందడుగు వేసే సూచనలు కనిపించాయి. విశ్లేషణాత్మకంగా చూస్తే మోడీ జి–7 సమ్మిట్‌లో భారత్ జాతీయ ప్రయోజనాలను, గ్లోబల్ సౌత్ ఆకాంక్షలను సమతుల్యం చేసే ప్రయత్నం చేశారు. ఉగ్రవాదంపై దృఢమైన వైఖరి, పాకిస్తాన్‌పై విమర్శలు అంతర్జాతీయ సంఘంలో భారత్ గళాన్ని బలోపేతం చేశాయి. ఇంధన భద్రత, ఎఐపై సూచనలు భవిష్యత్ –కేంద్రిత దృష్టిని సూచిస్తాయి. అయితే, ఈ ప్రతిపాదనల అమలుకు అంతర్జాతీయ సమన్వయం, రాజకీయ సంకల్పం అవసరం. జి–7 దేశాల సానుకూల స్పందన ఉన్నప్పటికీ ఆంక్షలు, సాంకేతిక బదిలీ వంటి విషయాలలో ఏకాభిప్రాయం సాధించడం సవాలుగా ఉంది. ఈ సమ్మిట్ భారత్ గ్లోబల్ లీడర్‌షిప్‌ను బలపరిచింది. ఉగ్రవాద నిర్మూలన, స్థిరమైన ఇంధనం, ఎఐ అభివృద్ధిలో భారత్ చూపిన చొరవలు ప్రపంచ శాంతి, అభివృద్ధికి దోహదపడతాయి. గ్లోబల్ సౌత్ దేశాల స్వరంగా, భారత్ ప్రతిపాదనలు సమతుల్య ప్రపంచీకరణకు మార్గం సుగమం చేస్తాయి. ఈ సమ్మిట్ ఫలితాలు భవిష్యత్ అంతర్జాతీయ సహకారానికి దిశానిర్దేశం చేస్తాయని ఆశిద్దాం.

# బీసీ బిల్లును చట్టం రూపంలో చేసుకొని గవర్నర్ కు పంపించడం జరిగింది

## మంత్రి, పొన్నం ప్రభాకర్

హైదరాబాద్కవిత సూటి ప్రశ్న బిఆర్ ఎస్ హయంలో బలహీన వర్గాల తరఫున గొంతెత్తి ఉంటే బీసీల గురుంచి కవితకు మాట్లాడే అర్హత లేదు,

రాజ్యసభ సభ్యులు, బీసీ నేత ఆర్.కృష్ణయ్య అంటే గౌరవం

డిల్లీ వస్తాం.. మీరు ప్రధాని అపాయింట్మెంట్ తీసుకోండి అందరం కలిసి వెళదాం.

మీ తమ్ముడిగా రీక్వెస్ట్ చేస్తున్నా ఆర్. కృష్ణయ్య కు మా నాయకుడు రాహుల్ గాంధీ పార్లమెంట్ సాక్షిగా బీసీ విజన్ గురించి బల్ల గుద్ది చెబుతున్నారు.

కవిత సత్రంలో భోజనం పెడుతుంటే కూడా సిఫార్సు లెటర్ కావాలి అనే రకం

సన్నాయి నొక్కులు నొక్కితే అర్థమే లేదు.

సీఎం రేవంత్, టీపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ నుంచి క్యాబినెట్ వరకు క్లియర్ కట్ గా ఉన్నాం

పదేళ్ల లో బిఆర్ఎస్ బీసీలను పట్టించుకున్న పాపాన పోలేదు,కేసీఆర్ కావొచ్చు ఆయన చుట్టూ ఉన్న దెయ్యాలు కావొచ్చు ఎవరైనా సరే బీసీల కోసం మాతో కలిసి రండి.

బీసీల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేస్తోంది

బలహీన వర్గాలను పట్టించుకోని కవితతో కూర్చొని మద్దతు గురుంచి కృష్ణయ్య మాట్లాడటం సమంజసం కాదు.

బీసీ బిల్లుకి రాజకీయ రంగు పులమడం సబబు కాదు

తెలంగాణలో 56 శాతం బీసీలు ఉన్నారు అన్నది క్లియర్.

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రాహుల్ గాంధీ మార్గదర్శకం లో సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో బీసీ బిల్లును చట్టం రూపంలో చేసుకొని గౌరవ్ గవర్నర్ కి పంపిన కవిత సూటి ప్రశ్న బిఆర్ ఎస్ హయంలో బలహీన వర్గాల తరఫున గొంతెత్తి ఉంటే

బీసీల గురుంచి కవితకు మాట్లాడే అర్హత లేదు.

రాజ్యసభ సభ్యులు, బీసీ నేత ఆర్.కృష్ణయ్య అంటే గౌరవం

డిల్లీ వస్తాం..మీరు ప్రధాని అపాయింట్మెంట్ తీసుకోండి అందరం కలిసి వెళదాం

మీ తమ్ముడిగా రీక్వెస్ట్ చేస్తున్నా కృష్ణయ్య కు మా నాయకుడు రాహుల్ గాంధీ గారు పార్లమెంట్ సాక్షిగా బీసీ విజన్ గురించి బల్ల గుద్ది చెబుతున్నారు.

కవిత సత్రంలో భోజనం పెడుతుంటే కూడా సిఫార్సు లెటర్ కావాలి అనే రకం

సన్నాయి నొక్కులు నొక్కితే అర్థమే లేదు.

సీఎం రేవంత్, టీపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ




మహేష్ కుమార్ గౌడ్ నుంచి క్యాబినెట్ వరకు క్లియర్ కట్ గా ఉన్నాం

పదేళ్ల లో బిఆర్ఎస్ బీసీలను పట్టించుకున్న పాపాన పోలేదు

కేసీఆర్ కావొచ్చు ఆయన చుట్టూ ఉన్న దెయ్యాలు కావొచ్చు ఎవరైనా సరే బీసీల కోసం మాతో కలిసి రండి.

బీసీల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేస్తోంది

బలహీన వర్గాలను పట్టించుకోని కవితతో కూర్చొని మద్దతు గురుంచి కృష్ణయ్య మాట్లాడటం సమంజసం కాదు.

బీసీ బిల్లుకి రాజకీయ రంగు పులమడం సబబు కాదు

తెలంగాణలో 56 శాతం బీసీలు ఉన్నారు అన్నది క్లియర్.

బలహీన వర్గాల సంక్షేమం కోసం రాజకీయాలకు అతీతంగా కలిసిరావాలని రిక్వెస్ట్

పదేళ్లు అధికారంలో ఉండి బీసీల గురించి మాట్లాడటం చేతకాని కవితకు ఇప్పుడు బీసీలు గుర్తుకు రావడం విడ్డూరం.

# ప్రజావాణిలో వినతి పత్రం ఇచ్చిన బద్దం సతీష్‌గౌడ్




**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:**సోమవారంనాడు ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా గోషామహల్ నియోజకవర్గం డెవలప్మెంట్ ఫోరమ్ తరఫున జాంబాగ్, గంఫౌంద్రి డివిజన్ ప్రాంతాలోని సమస్యలను తెలియ చేయడం జరిగింది, 1.గంఫౌంద్రి డివిజన్ ఈసమియా బజార్ ప్రాంతంలో కబ్జా కు గురైన ప్రభుత్వ స్థలంలో అంగన్వాడీ, మరియు మహిళా భావనము ను నిర్మించాలని గతంలో ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ ని కోరడమైనది. వెంటనే ఆనాటి కలెక్టర్ ఆదేశాల మేరకు అ స్థలము ప్రభుత్వం దె అని గుర్తించి దానిని స్వాదినం చేసుకోవాలని ఆదేశాలు డిస్ట్రిక్ వెల్ఫేర్ ఆఫీసర్ కి తెలియ చేస్తూ 2సంవత్సరాల లో నిర్మాణం పూర్తి చేయాలనీ ఆదేశాలు ఇవ్వడం జరిగింది కానీ నేటివరకు కనీసం తదుపరి కబ్జా కు అవకాశం ఇవ్వకుండా ప్రహరీ గోడ నిర్మించి ప్రభుత్వ స్థలం అని సూచించే సూచిక బోర్డు ను ఏర్పాటు చేయాలనీ గోషామహల్ నియోజకవర్గం డెవలప్మెంట్ ఫోరమ్ తరఫున కోరిన వెంటనే దయానంద్ గుప్త ఎమ్ ఎల్ సి లేఖను ఇవ్వడం జరిగింది. అ యొక్క లేఖను శ్రీమతి. ధన్సారీ అనసూయ (సీతక్క ) మంత్రివర్యులు మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యాలయ అధికారికి, హైదరాబాద్ కలెక్టర్ కి ఇవ్వడం జరిగింది అని తెలుపుతూ, 2.జాంబాగ్ డివిజన్ సూర్యమహల్ నోటీఫైడ్ స్లం ప్రాంతంలో కలెక్టర్ ద్వారా యిచ్చే ఎన్ వో సి, మరియు జి ఎచ్ ఎమ్ సి ద్వారా నిర్మాణానికి పొందే అనుమతులు లేకుండా అక్రమ కట్టడాలని ఆపాలని సంభంధిత రెవిన్యూ అధికారులపై విచారణ చేపట్టి వారిని తొలగించి ప్రభుత్వ స్థలాని కాపాడి అ ప్రాంతంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని మనవి చేయడం జరిగింది అని ఫోరమ్ కన్వీనర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బద్దం సతీష్ గౌడ్ తెలిపారు, ఈ కార్యాక్రమంలో డాక్టర్ వంజరి శ్రీనివాస్,రాధా క్రిష్ణ, చేతన్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు సురేష్, శ్రీనివాస్ యాదవ్, హారిక, ధనలక్ష్మీ తదితరులు పాల్గోన్నారు.

# దోమల నివారణకు ముమ్మరంగా ఏ.ఎల్.ఓ కార్యక్రమాలు చేపట్టాలి: కమీషనర్ ఆర్.వి.కర్ణన్

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి జూన్ 23:** దోమల నివారణకు ముమ్మరంగా ఏ.ఎల్.ఓ కార్యక్రమాలు చేపట్టాలని కమిషనర్ ఆర్.వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు. అడిషనల్, జోనల్ కమిషనర్ లు, ఆయా విభాగాల హెచ్.ఓ.డి లతో సోమవారం ఉదయం దోమల నివారణ, శానిటేషన్, కోర్టు కేసుల పై కమీషనర్ సెల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.

.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ... ఆయా జోన్ లలో ఎంటమాలజీ లో పనిచేస్తున్న సిబ్బంది ఏ.ఎల్.ఓ కార్యక్రమాలు చేయకుండా ఇతర విధులు కేటాయించినట్లు తెలిసినందున వారిని ఏ.ఎల్.ఓ కార్యక్రమాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని జోనల్, డిప్యూటీ కమిషనర్ లను ఆదేశించారు. చెరువుల్లో పేరుకుపోయిన గుర్రపు డెక్క వలన దోమల ఉత్పత్తి ఎక్కువయ్యే అవకాశం ఉంటుందని, గుర్రపు డెక్క తొలగింపునకు ప్రణాళిక తయారు చేయాలని అడిషనల్ కమీషనర్ లేక్స్ ,హెల్త్ ను ఆదేశించారు. పరిశుభ్రత పై నగరంలో చేపడుతున్న ముందస్తు వర్షాకాల శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ ను మరిన్ని రోజులు కొనసాగించాలని ఏ.సి శానిటేషన్ ను ఆదేశించారు. వార్డు లోని మిగిలిపోయిన కాలనీలలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రత్యేక డ్రైవ్ యొక్క ప్రగతి పై శానిటేషన్ ఏ.సి ని వివరణ కోరారు.

ఈ సందర్భంగా ఏ.సి శానిటేషన్ రఘు ప్రసాద్ మాట్లాడుతూ... ఈ నెల 3వ తేదీ నుండి 25 తేదీ వరకు ముందస్తు వర్షాకాలం శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ ఇప్పటి వరకు 120 వార్డులో పూర్తయ్యాయని, 3900 మెట్రిక్ టన్నుల సి అండ్ డి వేస్ట్, 5400 మెట్రిక్ టన్నుల చెత్త ను తొలగించినట్లు వివరించారు. ఒక్కొక్క వార్డులో ఇంకా మిగిలి పోయిన కాలనీల కోసం ఈ నెల 26వ తేదీ నుండి మరో 20 రోజుల పాటు అనుమతిస్తే నిర్వహించడానికి చర్యలు తీసుకుంటామని కమీషనర్ ను కోరారు. కోర్టు కేసుల పై దృష్టి సారించాలని, జోనల్ కమీషనర్ లు ఈ విషయంలో కోర్టు కేసులకు సంబంధించి వెను వెంటనే రిప్లై పంపించాలని ఆదేశించారు. కోర్టు కేసులకు సంబంధించిన జోనల్ కమీషనర్ స్థాయిలో ఒక నోడల్ అధికారి నియమించుకుని ఎప్పటికప్పుడు కేసుల పై రిప్లై పంపించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. డిప్యూటీ కమీషనర్ రిప్లై పంపించే సందర్భంగా సంబంధిత జోనల్ కమీషనర్ ఆమోదంతో కోర్టుకు పంపించాలని సూచించారు. అవసరమైన సహాయం కోసం హెడ్ ఆఫీస్ లో ఏ సి లీగల్ ను సంప్రదించాలని కమీషనర్ అధికారులను ఆదేశించారు.

# హౌసింగ్ బోర్డు స్థలాలకు డిమాండ్

ప్లాట్లకు సోమవారం నాడు హౌజింగ్ బోర్డు అధికారులు బహిరంగ వేలం నిర్వహించారు. చింతల్ ప్రాంతంలో 266 చదరపు గజాల విస్తీర్ణంలోని రెసిడెన్షియల్ ప్లాట్లు, గచ్చిబౌలి ప్రాంతంలో కమర్షియల్ ప్లాట్లు, నిజాంపేటలో 413 చదరపు గజాల ప్లాట్లు వీటిలో ఉన్నాయి. కూకట్ పల్లి కెపిహెచ్ బి కాలనీ కమ్యూనిటీ హాల్ లో నిర్వించిన ఈ స్థలాల వేలం పాటలో 55 మంది పాల్గొన్నారని హౌజింగ్ కమిషనర్ పేర్కొన్నారు. గచ్చిబౌలి ప్రాంతంలో 3271 చదరపు గజాల భూములు, చింతల్ ప్రాంతంలో 799.98 చదరపు గజాలు, నిజాంపేటలో 1653 చదరపు అడుగుల విస్తీర్ణంలోని %ఖీశ్రీఫ్ం%, వేలం వేయగా రూ.65.02 కోట్లు బోర్డుకు ఆదాయంగా వచ్చింది.

**గచ్చిబౌలి భూముల ద్వారానే సుమారు రూ.56 కోట్లు** గచ్చిబౌలి హౌజింగ్ బోర్డు కాలనీలో ఉన్న 1487 గజాల కమర్షియల్ ల్యాండ్ ను గజానికి రూ.2.22 లక్షలు చొప్పున సుమారు రూ. 33 కోట్లకు కొనుగోలు చేశారు. ఈ భూములకు చదరపు గజానికి 1.20 లక్షలను ఆఫ్ సెట్ ధరగా నిర్ధారించగా వేలం పాటలో అది 2.22 లక్షలు పలికింది. అట్లాగే ఇదే ప్రాంతంలోని 1200 గజాల పాఠశాల భూములకు ఆఫ్ సెట్ ధర చదరపు గజానికి 80 వేలుగా నిర్ధారించగా, వేలంలో ఆ భూములకు రూ 1.12 లక్షలకు కొనుగోలు చేశారు. అలాగే ఇక్కడి రెండు ఎంఐజి ప్లాట్లు చదరపు గజం రూ.1.86 లక్షలు, రూ. 1.32 లక్షల ధరలు పలికాయి. ఒక్క గచ్చిబౌలి ప్రాంతానికి సంబంధించిన భూముల ద్వారానే రూ.55,56,84,000(55 కోట్ల 56 లక్షల 84 వేల ) మేర ఆదాయం హౌజింగ్ బోర్డుకు సమకూరింది.చింతల్ భూముల రేట్లు ఆకాశానికే .... కుత్బుల్లాపూర్ మండలంలోని చింతల్ ప్రాంతంలోని హౌజింగ్ బోర్డు ఎంఐజి ప్లాట్లు కూడా అత్యధిక ధరలతో బహిరంగ వేలంలో అమ్ముడు పోయాయి. ఈ ప్రాంతంలో మొత్తం పది ప్లాట్లను వేలం వేయగా, వీటిలో ప్లాట్ నెం.113,114,115 ల ద్వారానే సుమారు 8.11 కోట్ల మేర ఆదాయం వచ్చింది. నిజాం పేట- బాచుపల్లిలోని నాలుగు ప్లాట్లను సుమారు రూ.70 లక్షలకు వేలం పాటలో కొనుగోలు చేశారు.

# ఇరాన్‌పై అమెరికా దాడులు
# 3వ ప్రపంచ యుద్ధంగా మారనుందా !

ఇరాన్ చేస్తున్న అణ్వాయుధాల తయారీ ప్రయత్నాలను వ్యతిరేకించిన ఇజ్రాయిల్ తీసుకున్న తీవ్ర నిర్ణయంతో ఇరాన్ న్యూక్లియర్ ప్రదేశాలను లేదా ఫెసిలిటీలను నేరుగా "ఆపరేషన్ రైజింగ్ లయన్" కోడ్‌తో బాంబులతో పేల్చి మరో యుద్ధానికి తెర లేపారు ఇజ్రాయిలీ అగ్రనేత నేతన్యాహు. ఇప్పటికే ఉక్రెయిన్ - రష్యా, ఇజ్రాయిల్ - పాలస్తీనా యుద్ధాలు తీవ్ర స్థాయిలో కొనసాగుతున్న వేళ నేడు ఇజ్రాయిల్ - ఇరాన్ సంక్షోభం ముదిరినా వేళ అమెరికా 21 జూన్ 2025న ఇరాన్‌లోని మూడు అణ్వాయుధ తయారీ కేంద్రాలను బాంబులతో పేల్చడంతో ఈ సంక్షోభం మరో ప్రమాదకర మలుపు తిరగవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. నేడు ఇజ్రాయిల్ పక్షాన అమెరికా చేసిన తీవ్ర దాడులతో చైనా, రష్యా ఇరాన్ పక్షాన చేరితే మరో 3వ ప్రపంచ యుద్ధానికి తెర లేస్తుందేమో అని పౌర సమాజం భయపడుతున్నది. ఇప్పటికే గత 10 రోజులుగా జరుగుతున్న ఇజ్రాయిల్ - ఇరాన్ యుద్ధంలో ఇరాన్‌కు చెందిన 865 మంది చనిపోగా, 3,500ల వరకు గాయపడడం, టెహరాన్ నగరంలో కోట్ల డాలర్ల ఆస్తులు నష్టం కావడం జరిగింది. ఇజ్రాయిల్‌పై ఇరాన్ చేసిన ప్రతి దాడుల్లో రాజధాని టెల్ ఎ వీవ్‌తో పాటు ఇతర పౌర ఆవాసాలు నేలమట్టం కావడం, వంద వరకు ప్రాణాలు పోవడం, 500 వరకు గాయపడడంతో పాటు ప్రధాన రక్షణ కేంద్రాలే లక్ష్యంగా మారడం జరిగింది. ఇరాన్ సుప్రీమ్ లీడర్ అయొతుల్లా అలీ ఖోమినీని చంపడానికి కూడా వెనకాడబోమని ఇజ్రాయిల్ తెలుపడం ఈ యుద్ధ తీవ్రతను సూచిస్తున్నది.

21 జూన్న అకస్మికంగా, అనూహ్యంగా అమెరికన్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న ఆక్షేపణీయ నిర్ణయంతో ఇరాన్‌లోని మూడు అణ్వాయుధ ప్రదేశాలు ఫర్డో, నటాంజ్, ఇస్ఫాహన్ కేంద్రాలను క్షణాల్లో నేలమట్టం చేయడంతో ఈ సంక్షోభం ముదిరి మరో భీకర యుద్ధంగా మారుతూ పాకానపడుతున్నట్లు తోస్తున్నది. ఇజ్రాయిల్ పక్షాన చేరి అమెరికా విజయవంతంగా చేసిన ఈ మూడు దాడులకు ప్రతిస్పందనగా చైనా, రష్యాలు ఇరాన్ పక్షాన చేరితే రానున్న రోజుల్లో 3వ ప్రపంచ యుద్ధ వాతావరణం నెలకొనవచ్చని అంచనా వేయడం జరుగుతున్నది. నేడు అమెరికా చేసిన బాంబు దాడులకు స్పందించిన చైనా ఈ చర్య మరో "ప్రమాదకర మలుపు తిరగవచ్చు (జేంజరస్ టర్నింగ్ పాయింట్)" అని తెలుపడం గమనార్హం. రెండు దేశాల మధ్య నెలకొన్న సంక్షోభంలో మూడవ దేశంగా అమెరికా దూరడంతో పాటు మిలటరీ చర్యలకు ఉపక్రమించడం సరైన నిర్ణయం కాదని, ఇది మరో యుద్ధానికి ఆజ్యం పోసినట్లు కనిపిస్తున్నదని చైనా విమర్శించడం చూస్తున్నాం. రష్యన్ అధ్యక్షులు పుతున్ మాట్లాడుతూ ఇజ్రాయిల్‌లో రష్యన్ భాష మాట్లాడే ప్రజలు 2 మిలియన్లకు పైగానే ఉన్నారని అంటూనే అనాదిగా రష్యా అరబ్, ఇస్లామిక్ దేశాలతో రష్యా మంచి సంబంధాలను కలిగి ఉందని తెలిపారు. నేడు యుద్ధ విరమణకు మార్గాలను వెతకాలని, కాల్పుల విరమణ చేసి చర్చలతో సమస్య పరిష్కారానికి కృషి చేయాలంటూ పరోక్షంగా అమెరికన్ ట్రంప్‌కు సలహా చురుకు ఇవ్వడం జరిగింది. ఇరాన్‌పై అమెరికా చేసిన బాంబు దాడులు నేటి సంక్షోభ మంటలకు ఆజ్యం పోస్తున్నాయి. నేడు తీవ్రంగా దెబ్బతిన్న ఇరాన్ ప్రతి చర్యలు ఎలా ఉండనున్నాయో అంచనాకు దొరకడం లేదు. అమెరికా దాడులకు ప్రతిగా ఇరాన్ కూడా తగు సమాధానం ఇస్తుందని ఇరాన్ విదేశాంగా మంత్రి స్పందించడా కొన మెరుపు. నేడు అన్ని విధాలుగా దెబ్బతిన్న ఇరాన్ తిరిగి ప్రతి చర్యలకు పూనుకోవడం ప్రశ్నార్థకంగానే తోస్తున్నది. నేడు ట్రంప్ తీసుకుంటున్న వివాదాస్పద నిర్ణయాలతో అమెరికా అంతర్గత సంక్షోభ నిరసన మంటలు కొనసాగడం, ప్రపంచ దేశాలు సుంకాల భారంతో వ్యతిరేకించడం జరుగుతోంది. ఇరాన్‌లోని బషేహర్ అణు కేంద్రంపై ఇజ్రాయిల్ దాడి జరిగితే నాటి "చెర్నోబిల్ తరహా మారణహోమం" జరగవచ్చని కూడా హెచ్చరిస్తున్నారు.

# భారతీయ తత్త్వశాస్త్రానికి మార్గదర్శక దీపస్తంభాలు

భారతీయ తత్వశాస్త్రం, వేదాంత సిద్ధాంతం, సంస్కృత సాహిత్య పరిష్కారానికి తన జీవితాన్నే అంకితం చేసుకున్న మహా మనిషి పుల్లెల శ్రీరామ చంద్రుడు (అక్టోబరు 24, 1927 – జూన్ 24, 2015). 20వ శతాబ్దపు భారతీయ పండిత లోకంలో ఆయన ఒక వెలుగొందిన నక్షత్రంగా నిలిచారు. సంస్కృత భాష పట్ల అపారమైన ప్రేమ, వేదాల మీద లోతైన అవగాహన, తత్త్వ గ్రంథాలపై నిబద్ధత, విశ్లేషణ సామర్థ్యం ఆయన్ను ఋషి సమానంగా చేసి మానవ సంస్కృతిలో అమర చరిత్రగా నిలిపాయి. ఆయన జీవితం ఒక నిరంతర విజ్ఞానాధ్యయన ప్రయాణం. జీవన ధ్యేయంగా సంస్కృతం, తత్త్వ చింతనను స్వీకరించి, అన్వేషణను, అధ్యయనాన్ని, బోధనను త్రిబంధంగా మలిచిన వారిలో పుల్లెల ప్రథమ శ్రేణిలో నిలిచారు. పాండిత్యంలో, వ్యాస రచనలో, ఉపనిషత్ వ్యాఖ్యానంలో, వేదాంత విశ్లేషణలో ఆయనకు సమకాలీనుల్లో సాటి లేరు. ఆయన పదునైన తత్త్వ దృష్టి, సారగ్రాహిత్యం, భాషా పటిమ ఆయన రచనల్లో ప్రతిఫలించి, భక్తజన హృదయాల్లో చిరస్థాయిగా నిలిచాయి. 1927 అక్టోబరు 24న తూర్పుగోదావరి జిల్లా ఐనవోలు మండలం ఇందుపల్లి గ్రామంలో పుల్లెల సత్యనారాయణ శాస్త్రి, సత్యవతి దంపతులకు జన్మించిన శ్రీరామ చంద్రుడు చిన్ననాటి నుంచే పాండిత్య వాతావరణంలో ఎదిగారు. తండ్రి వద్దే పంచ కావ్యాలు, నైషధం, అనర్ఘ రాఘవం వంటి ప్రాచీన కావ్యాలను, సిద్ధాంత కౌముదిని అధ్యయనం చేశారు. ఆయన విద్యారంభం నరేంద్రపురం లోని సంస్కృత పాఠశాలలో మొదలై మైలాపూర్ సంస్కృత కళాశాలలో వేదాంత శిరోమణి విద్యతో పరిపుష్టి చెందింది. ఆంగ్ల భాషను వి.వెంకటాచలం అనే సహపాఠి వద్ద నేర్చుకొని, హిందీలో విశారదగా ఉత్తీర్ణులై మలికిపురం హైస్కూలులో హిందీ పండితుడిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. విద్య పట్ల ఉన్న అసాధారణ అభిరుచి ఆయనను అనేక విశ్వ విద్యాలయాల దాకా తీసుకెళ్లింది. బెనారస్ హిందూ యూనివర్సిటీలో అలంకార శాస్త్రంలో ఎం.ఎ., ఆంగ్లంలో ఎం.ఎ., హిందీలో ఎం.ఎ పూర్తి చేశారు. 1966లో ఉస్మానియా విశ్వ విద్యాలయం నుంచి పీహెచ్.డి పొందారు. జశీతీఱఎఙఱశీం శీటౌఖఱఅఱౌఱయియి ఱుష్ట్రఱఅఙ్ఘ్రఖ్ఖ శీ ౠఱఅంనెతీఱ్రాశీవఙఎం అనే అంశంపై చేసిన పరిశోధన ఆయన్ను తత్త్వ సాహిత్యంలో అధ్యయన శ్రేణి లోనూ, విశ్లేషణా దృష్టి లోనూ అగ్రగామిగా నిలిపింది. ఉద్యోగ జీవితంలో మలికిపురం నుండి అమలాపురం, వరంగల్, హైదరాబాద్, తిరుపతి వరకు వివిధ కళాశాలల్లో సంస్కృత పండితునిగా, లెక్చరర్‌గా, ప్రొఫెసర్‌గా సేవలందించారు. ఉస్మానియా విశ్వ విద్యాలయం ఆర్ట్స్ కళాశాలలో సంస్కృత విభాగ అధిపతిగా, సంస్కృత అకాడెమీ డైరెక్టర్‌గా, సురభారతి సమితి కార్యదర్శిగా, ఉపాధ్యక్షునిగా పలు బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన బోధనా శైలి లోతైన తత్త్వాన్ని సరళంగా వివరిస్తూ, శిష్యులకు ఆధ్యాత్మిక అధ్యయనంలో ఆరాటాన్ని కలిగించేదిగా ఉండేది. ఆయన రచనలు భారతీయ తత్త్వ శాస్త్రానికి మార్గదర్శక దీప స్తంభాలు. ఉపనిషత్తులపై ఆయన చేసిన వ్యాఖ్యానాలు – ఐతరేయ, కేన, కఠ, మాండూక్య, ఇశావాస్య, శ్వేతాశ్వతర, బృహదారణ్యక – విశ్లేషణా దృష్టిలో, భాషా నైపుణ్యంలో, తత్త్వనిష్ఠలో అత్యున్నతంగా నిలిచాయి. వేదాంత ప్రసారం కోసం రాసిన శంకర విజయం, ఉపనిషత్తుల సారం, శ్రీరామకృష్ణ పరమహంస చరితం, భగవద్గీత భావ దీపిక, వేదాంత దర్శనం, భారతీయ తత్త్వశాస్త్ర పరిచయం వంటి గ్రంథాలు ఆధ్యాత్మిక విభూతుల దృష్టికీ, సాధారణ పాఠకుల ప్రశ్నలకూ సమాధానాలుగా నిలిచాయి. బ్రహ్మసూత్ర శంకర భాష్యానికి తెలుగులో వ్యాఖ్యానం, భరతముని నాట్య శాస్త్రానికి తెలుగు వ్యాఖ్యానం, మహాభారత. సార సంగ్రహం" తో పాటు, శ్రీ వాల్మీకి రామాయణము (అనువాదం – 10 సంపుటాలు), అలంకార శాస్త్రంలో 16 గ్రంథాలకు తెలుగులో వ్యాఖ్యానం వ్రాసిన ఏకైక పండితులు పుల్లెల. తమ పదునాలుగవ యేట నుండి రచనలు చేయడం ప్రారంభించారు. తెలుగు, సంస్కృత, ఆంగ్ల భాషలలో 200లకు పైగా పుస్తకాలను వెలువరించారు. ఆయన భాషాశైలి శాస్త్రీయంగా ఉండి కూడా అర్థవంతంగా ఉంటుంది. సంస్కృతం, తెలుగు, ఆంగ్లం భాషల్లో సమానమైన పట్టు కలిగిన పుల్లెల శ్రీరామ చంద్రుడు మల్టీ లింగ్వల్ స్కాలర్‌గా అంతర్జా తీయంగా గుర్తింపు పొందారు. భాషల మధ్య మాధుర్యాన్ని, తత్త్వాల మధ్య అన్వయాన్ని, భావాల మధ్య సంస్కారాన్ని నిర్మించిన తత్త్వవేత్త ఆయన. ఆయనకు భారత ప్రభుత్వం 2011లో పద్మశ్రీ పురస్కారం ప్రకటించింది. కేంద్ర సాహిత్య అకాడెమీ నుండి ఉత్తమ అనువాద పురస్కారం (1996), ఉత్తమ సాహితీ విమర్శ పురస్కారం (2002) లభించాయి. బిర్లా ఫౌండేషన్ వాచస్పతి పురస్కారం (2004), మహామహోపాధ్యాయ బిరుదు, తెలుగు విశ్వ విద్యాలయం గౌరవ డాక్టరేట్ (2011), కేంద్ర రాష్ట్రీయ సంస్కృత సంస్థాన్ గౌరవ డి.లిట్ (2013), సి.పి. బ్రౌన్ అకాడమీ తెలుగు భాషా పురస్కారం (2011) తదితర ఎన్నో అవార్డులతో ఆయన్ను సత్కరించారు. రాష్ట్రపతి పురస్కారం, ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల విశిష్ట సత్కారాలు ఆయన సేవలకు గౌరవ సూచకాలు. విద్యార్థులపై ఆయనకున్న మక్కువ, ఉపాధ్యాయ ధర్మంపై ఆయనకున్న నిబద్ధత ఆయనను గౌరవప్రదమైన గురువుగా మార్చాయి. పరిశోధన పరంగా విద్యార్థులకు సహకరించడంలో ఆయన చిరస్థాయిగా గుర్తింపు పొందారు. జ్ఞానాన్ని వితరణగా పరిగణించి, అధ్యయనాన్ని సాధనగా స్వీకరించి, తన శిష్య బృందానికి దారి దీపంగా నిలిచారు. శిష్యులు ఆయనకు కనకాభిషేకం చేసి, తన తత్త్వ ప్రయాణానికి అక్షర సాక్ష్యం ఇచ్చారు.ఆయన చివరి రోజుల్లో అనారోగ్యంతో బాధ పడుతూ, 2015 జూన్ 24న హైదరాబాద్ బంజారా. హిల్స్‌లోని స్టార్ హాస్పిటల్‌లో తుదిశ్వాస విడిచారు. భారతీయ తత్త్వ విజ్ఞానానికి జీవ రూపం ఇచ్చిన పుల్లెల శ్రీరామ చంద్రుడు, తన జీవితాన్ని ధర్మ సిద్ధాంతానికి, వేదాంత ప్రచారానికి అంకితం చేశారు. ఆయన రచనలు, బోధనలు, జీవన ఆదర్శం భావితరాలకు బోధనా చరిత్రగా నిలిచిపోతాయి. పుల్లెల శ్రీరామ చంద్రుడి జీవితకథ, భారతీయ ఆధ్యాత్మిక విజ్ఞాన సముపార్జనకు వెలకట్టలేని సంపద. భావితరాల్ని ప్రభావితం చేసే ఆయన సాహిత్య ప్రస్థానం, తపస్సుతో కూడిన పాండిత్యం, నిరంతర అధ్యయన సంకల్పం భారతీయ సంస్కృతిని, తత్త్వ దృష్టిని పదిలంగా నిలిపే శాశ్వత దీపం. అలాంటి మహానుభావుని వర్ధంతి (జూన్ 24) రోజున మనం ఆయనకు జ్ఞాపకార్థాంజలి ఘటించాల్సిందే.

# పాత్రికేయ దిగ్గజం జి.వి. కృపానిధి

తెలుగు నేలపై జన్మించి ఆంగ్ల పత్రికా రంగంలో ఉన్నత స్థాయికి ఎదిగిన తెలుగు వారు ఎందరో ఉన్నారు. అలా స్వాతంత్ర్యానికి పూర్వం, అనంతరం కూడా తమ సత్తా చాటుకున్నారు. ఆంగ్ల భాషపై పట్టు, పాత్రికేయ విలువల పట్ల తమ నిబద్ధత నిరూపించు కున్నారు. అలాంటి వృత్తి నిబద్ధత కలిగిన వారిలో చాలా మంది పేర్లు నేటి తరానికీ తెలియవు.లంకా సుందరం, కోటంరాజు పున్నయ్య, మానికొండ చలపతి రావు, కోటంరాజు రామారావు, ఖాసా సుబ్బారావు, వరదరాజులు నాయుడు, జి.ఎస్ భార్గవ, జి.కె. రెడ్డి, కుందూరి ఈశ్వరదత్తు, సి. వై.చింతామణి, కె.వి రామశర్మ, మల్లాది రామారావు, జి.వి కృపానిధి, సి.వి.హెచ్ రావు, ఎ.ఎస్ రామన్, మొదలైన వారెందరో మేధావులు ఉన్నారు.వారిలో పలు ఆంగ్ల పత్రికలలో తన సత్తా చాటిన అనుభవశాలి, పత్రికా సంపాదకులు జి.వి. కృపానిధి ఒకరు. కృపానిధి 1896, జూన్ 24వ తేదీన కృష్ణా జిల్లా, మచిలీపట్నంలో జన్మించారు. అయన విద్యాభ్యాసం మచిలీపట్నంలో జరిగింది. తరువాత మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో బి.ఎ.ఆనర్స్ చదివి ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులైనారు. మద్రాసు న్యాయ కళాశాలలో చదివి బి.ఎల్.పట్టా పొందారు. టంగుటూరి ప్రకాశం పంతులు మద్రాసు నుండి ఒక ఆంగ్ల దినపత్రిక ప్రారంభించాలని నిర్ణయించుకుని 1928, అక్టోబరు 28 నుండి స్వరాజ్య అనే ఆంగ్ల దినపత్రికను ప్రకటించారు. కృపానిధి పత్రికలో మొదట కార్యాలయ నిర్వహణలో బాధ్యత వహించి తరువాత పత్రికా సంపాదక వర్గంలో సహాయ సంపాదకుడిగా చేరారు. ఆ పత్రిక ప్రారంభం నుండి 1935లో నిలిచిపోయే సమయానికి మూడు నెలల ముందు వరకు ఈ పత్రికలో పనిచేశారు. అయన ఇండియన్ న్యూస్ క్రానికల్ అనే పత్రికను స్థాపించిన వారిలో ఒకరు. ఆ పత్రిక 1947-50ల మధ్యకాలంలో వెలువడింది. కృపానిధి ఈ పత్రికకు అసోసియేటెడ్ ఎడిటర్‌గా వ్యవహరించారు. స్వరాజ్య పత్రిక నుండి వచ్చిన తరువాత ఢిల్లీలో దేవదాస్ గాంధీ సంపాదకత్వంలో వచ్చిన హిందుస్తాన్ టైమ్స్ పత్రికలో స్పెషల్ కరెస్పాండెంట్‌గా ప్రవేశించి కొంత కాలం పార్లమెంట్ కార్యకలాపాలను నివేదించిన విలేఖరిగా ఆ పదవిలో ఉండి, ఆ తర్వాత పత్రిక సంయుక్త సంపాదకునిగా (జాయింట్ ఎడిటర్)గా పనిచేశారు. స్వాతంత్ర్య సముపార్జన తర్వాత కృపానిధి ఆ పత్రికకు కొంతకాలం అసోసియేట్ ఎడిటర్ హోదాలో కూడ పనిచేశారు. ఆయన సుమారు 15 సంవత్సరాలు హిందుస్తాన్ టైమ్స్ పత్రికలో వివిధ హోదాలలో పనిచేశారు. హిందుస్తాన్ టైమ్స్ పత్రిక నుండి బయటకు వచ్చి, తర్వాత సౌత్ ఇండియా బుక్ ట్రస్ట్ ఛైర్మన్‌గా మూడు సంవత్సరాలు పనిచేసారు. తన సేవలు పత్రికా రంగానికే పరిమితం కావాలని పునరాలోచించి, తిరిగి పత్రికా రంగంలోనికే వెళ్ళి, బెంగుళూరు నుండి వెలువడే డెక్కన్?హెరాల్డ్ దినపత్రికలో పోతన్ జోసెఫ్ తర్వాత సంపాదకులుగా చేరారు. ఆ పత్రికకు 1958 నుండి 1966 వరకు మధ్య కాలంలో సంపాదకునిగా పనిచేశారు. డెక్కన్ హెరాల్డ్ పత్రికనుండి విరమించిన తరువాత ఆయన బెంగళూరులోనే తన విశ్రాంత జీవితాన్ని గడుపుతూ ఫ్రీలాన్స్ జర్నలిస్టుగా వివిధ పత్రికలకు రచనలు చేశారు. పాత్రికేయులుగా, సంపాదకులుగా ఆంగ్ల పత్రికలలో విశిష్ట సేవలందించిన తెలుగువారిగా, కీర్తి ప్రతిష్టలను గడించిన కృపానిధి తమ 75వ యేట 1970, మే 5వ తేదీన బెంగుళూరులో మరణించారు. జర్నలిస్టులకు ఆదర్శనీయులుగా, మార్గదర్శకులుగా నిలిచారు.

# పూజిత ఆత్మహత్య పై దర్యాప్తు ముమ్మరం




హైదరాబాద్ కేపి.హెచ్.బి పోలీస్ స్టేషన్ పరిధిలో వివాహిత పూజిత (19) ఆత్మహత్య చేసుకున్న ఘటన పైన పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. దీనిలో భాగంగా భర్త శీను ని అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. ఇప్పటికే పూజిత మృతదేహానికి పోస్టుమార్టం పూర్తయిందని కూకట్ పల్లి ఏసిపి రవికిరణ్ రెడ్డి వెల్లడించారు. పూజితకు శీనుతో వివాహం జరిగి రెండున్నర నెలలు అవుతుందని తెలిపారు. దీనిలో భాగంగా కెపిహెచ్ బి ఈడబ్ల్యూఎస్ 1140 భార్యాభర్తలు ఇద్దరూ నివాసము ఉంటున్నారని శనివారం 9 గంటలకు సమయంలో పూజిత ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు ఉప్పాల్పడింది అని అన్నారు. అధిక కట్నం కోసం భర్త వేధిస్తుండడం పెళ్లి సమయంలో 11 లక్షల రూపాయల కట్నం ఇవ్వడంతో పాటు అదనంగా మరొక పది లక్షలు కావాలంటూ భార్యాభర్తల మధ్య గొడవలు జరగడంతోనే ఆత్మహత్యకు పాల్పడిందని ఏసిపి వెల్లడించారు. ఇప్పటికే మృతురాలి నానమ్మ భద్రమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బి.ఎన్.ఎస్ సెక్షన్ 80 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని వెల్లడించారు

# ఇరాన్–ఇజ్రాయెల్ యుద్ధ ప్రభావం

ఇరాన్– ఇజ్రాయెల్ మధ్య ప్రస్తుతం జరుగుతున్న యుద్ధం ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ సంఘర్షణ కేవలం రెండు దేశాల మధ్య మాత్రమే కాకుండా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, భద్రత, వాణిజ్యంపై గణనీయమైన దుష్పరిణామాలను కలిగి ఉంది. ఈ యుద్ధం కేవలం తాజా ఘర్షణల పర్యవసానం కాదు, ఇది అనేక దశాబ్దాలుగా పాతుకుపోయిన రాజకీయ, మతపరమైన, వ్యూహాత్మక విభేదాల ఫలితం. ఈ రెండు దేశాలు భౌగోళికంగా పక్కపక్కన లేనప్పటికీ, వాటి మధ్య వైరం పశ్చిమ ఆసియా భౌగోళిక రాజకీయాలకు కీలకమైనది. ఇరాన్– ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధం భారత ఆర్థిక వ్యవస్థపై అనేక విధాలుగా ప్రభావం చూపుతున్నది. ముఖ్యంగా, భారత్ ఇంధన అవసరాల కోసం దిగుమతులపై ఎక్కువగా ఆధారపడి ఉన్నందున ఈ యుద్ధం కీలక పరిణామాలకు దారితీస్తుంది. భారత్ తన చమురు అవసరాలలో దాదాపు 85% దిగుమతులపై ఆధారపడి ఉంది. హోర్ముజ్ జలసంధిలో రవాణాకు అంతరాయం ఏర్పడితే ప్రపంచవ్యాప్తంగా ముఖ్యంగా భారతదేశంలో ముడి చమురు ధరలు భారీగా పెరుగుతాయి. చమురు ధరలు పెరిగితే, పెట్రోల్, డీజిల్, ఎల్‌పిజి, ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్(ఎటిఎఫ్) వంటి ఇంధన ధరలు కూడా పెరుగుతాయి. ఇది ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది. దిగుమతి బిల్లు పెరిగి, రూపాయి విలువ బలహీనపడే అవకాశం ఉంది. ఇంధన ధరలు పెరగడం వల్ల రవాణా ఖర్చులు పెరుగుతాయి. ఇది నిత్యావసర వస్తువులతో సహా అన్ని వస్తువుల ధరల పెరుగుదలకు దారితీస్తుంది. దిగుమతి చేసుకునే వస్తువుల ధరలు కూడా పెరుగుతాయి. ఇది సాధారణ ప్రజల కొనుగోలు శక్తిని తగ్గిస్తుంది. ఇజ్రాయెల్‌కు ఆసియాలో భారతదేశం రెండో అతిపెద్ద వాణిజ్య భాగస్వామి.

బాస్మతి బియ్యం, వస్త్రాలు, రత్నాలు, ఆభరణాలు వంటి వస్తువులను భారత్ ఇజ్రాయెల్‌కు ఎగుమతి చేస్తుంది. యుద్ధం వాణిజ్యాన్ని ప్రభావితం చేస్తుంది. మధ్యప్రాచ్య దేశాలకు భారతదేశం చేసే ఎగుమతుల కోసం బీమా ఖర్చులు పెరిగే అవకాశం ఉంది. ఇది భారతీయ ఎగుమతిదారులను ప్రభావితం చేస్తుంది. ఎర్ర సముద్రం గుండా వాణిజ్య మార్గాల్లో అంతరాయం ఏర్పడితే, షిప్పింగ్ ఖర్చులు, డెలివరీ సమయాలు పెరుగుతాయి. ఇది అంతర్జాతీయ సరఫరా గొలుసులను దెబ్బతీస్తుంది. మధ్యప్రాచ్యంలో భౌగోళిక రాజకీయ అనిశ్చితి పెరిగే కొద్దీ, ప్రపంచ స్టాక్ మార్కెట్లలో ఒడిదొడుకులు పెరుగుతాయి. భారతీయ స్టాక్ మార్కెట్లు కూడా దీనికి మినహాయింపు కాదు.పెట్టుబడిదారులు అనిశ్చితి సమయంలో బంగారం వంటి 'సురక్షిత ఆశ్రయం' (%ఘటవ ష్ఞుజవఅ%) ఆస్తులలో పెట్టుబడులు పెడతారు. ఇది స్టాక్ మార్కెట్ల నుండి నిధులను మళ్లిస్తుంది. అనిశ్చితి పరిస్థితులలో విదేశీ పెట్టుబడిదారులు భారత్ నుండి తమ పెట్టుబడులను ఉపసంహరించుకోవచ్చు. మధ్యప్రాచ్యంలో ఉన్న భారతీయ కార్మికుల భద్రత, వారి స్వదేశానికి తిరిగి వచ్చే అవకాశం కూడా ఒక ఆందోళన కలిగించే అంశం. భారత్‌కు ఇజ్రాయెల్, ఇరాన్ రెండింటితోనూ మంచి సంబంధాలు ఉన్నాయి. ఇజ్రాయెల్‌తో రక్షణ, సాంకేతిక, వ్యవసాయ రంగాలలో సహకారం ఉంది. ఇరాన్ నుండి గతంలో పెద్ద ఎత్తున చమురును దిగుమతి చేసుకునేది, ఆంక్షలు ఉన్నప్పటికీ వారితో సంబంధాలను కొనసాగిస్తోంది. ఈ పరిస్థితులలో ఏ వైపు మొగ్గు చూపినా దౌత్యపరమైన సవాళ్లు ఎదురవుతాయి. ఇరాన్– ఇజ్రాయెల్ యుద్ధం పశ్చిమ ఆసియాకు తీవ్ర అస్థిరత, ఆర్థిక సంక్షోభం, మానవతా సవాళ్లను తెచ్చిపెడుతుంది. ఈ సంక్షోభాన్ని పరిష్కరించడంలో, నియంత్రించడంలో అమెరికా పాత్ర కీలకమైనది. అయితే అది ఇజ్రాయెల్ భద్రతకు తన నిబద్ధతను, ప్రాంతీయ స్థిరత్వాన్ని కొనసాగించాల్సిన అవసరం మధ్య సమతుల్యతను సాధించాల్సి ఉంటుంది. అదే సమయంలో ఈ యుద్ధం భారతదేశానికి ఆర్థికంగా గణనీయమైన సవాళ్లను ఎదుర్కొనేలా చేస్తుంది. ఇంధనభద్రత, ద్రవ్యోల్బణ నియంత్రణ, వాణిజ్య మార్గాల భద్రత వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించాల్సి ఉంటుంది.

# అగ్నికి ఆహుతి అయిన ట్యాంకర్



తిరుపతి జిల్లా గూడూరు రూరల్ ప్రాంతం లో గూడూరు వెంకటగిరి రోడ్డు రహదారి పై తుంగపాలెం చెమిర్తి రోడ్డు వద్ద ఓ ట్యాంకర్ అగ్నికి ఆహుతైనది. .ఈ ప్రమాదం లో ట్యాంకర్ ఇంజిన్ బాగం పూర్తిగా కాలిపోయింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# లోకేశ్ నెంబర్ 2



విజయవాడ, జూన్ 23, కూటమి ప్రభుత్వంలో నారా లోకేశ్ నిదానంగా కీలకంగా మారుతున్నారు. లోకేశ్ ను కేవలం మంత్రిపదవిలో చూడటానికి వీలులేదు. క్రమేపీ లోకేశ్ తండ్రి ముఖ్యమంత్రి చంద్రబాబుని దాటేసేందుకు ప్రయత్నాలు ఎప్పుడో ప్రారంభించినా ఇప్పుడిప్పుడే సఫలమవుతున్నట్లు కనిపిస్తున్నాయి. లోకేశ్ 2014 ఎన్నికలకు ముందు వరకూ బ్యాక్ ఎండ్ లో పార్టీలో పనిచేసినా ఎవరికీ పెద్దగా ఆయనపై ఒక అభిప్రాయం లేదు. కానీ 2014 ఎన్నికల్లో మంత్రి అయిన నాటి నుంచి పార్టీపై పట్టు సంపాదించుకున్నారు. నేతలను పక్కన పెట్టారు. కేవలం కార్యకర్తలనే దగ్గరకు తీసుకునే నేతగా నారా లోకేశ్ పేరు సంపాదించుకున్నారు. నారా లోకేశ్ కార్యకర్తల సంక్షేమాన్నిపట్టించుకోవడంలో చంద్రబాబు కంటే ముందున్నారన్న మాట ప్రతినోటా పార్టీలో వినపడుతుంది.. అర్హత ఉన్నోళ్లు టెన్షన్ పడక్కర్లేదు. కార్యకర్తల సంక్షేమం కోసం నారా లోకేశ్ తీసుకు వచ్చిన బీమా పథకాలు కానీ,కార్యకర్తలకు అన్యాయం జరిగితే వెంటనే స్పందించే తీరు కానీ, కార్యకర్తల వెన్నంటే ఉంటాననే బలమైన సంకేతాలు పంపడం వల్ల కానీ ఇప్పుడు పసుపు పార్టీ కార్యకర్తల నరనరాల్లో నారా లోకేశ్ నామస్మరణ మాత్రమే వినపడుతుంది. చెప్పాలంటే క్యాడర్ విషయానికి వచ్చేసరికి చంద్రబాబు లోకేశ్ కంటే కొంత వెనకబడి ఉన్నారనే అనుకోవాలి. లోకేశ్ మాట పార్టీలో చెల్లుబాటు అవుతుందన్న అభిప్రాయం మరింత బలపడటంతో ఇప్పుడు లీడర్లు కూడా లోకేశ్ చుట్టూ ప్రదిక్షిణలు చేస్తున్నారు. ఇది పార్టీ పరంగా మాత్రమే. ఇక చంద్రబాబు కున్న రాజకీయ అనుభవం రాకపోయినా ఆయన వెంట నడుస్తూ వ్యూహాలను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు.ప్రభుత్వంలో నెంబర్ 2 ఎవరంటే ఎవరైనా ఠక్కున నారా లోకేశ్ పేరు మాత్రమే చెబుతారు. పవన్ కల్యాణ్ నెంబర్ 3 అనాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. నారాలోకేశ్ పవన్ కల్యాణ్ కు సంబంధించిన శాఖల్లో వేలు పెట్టరు.కానీ, మిగిలిన అన్ని శాఖల విషయంలో మాత్రం లోకేశ్ ముద్ర ఉండేలా చూసుకుంటున్నారు. పాలనలో తన పట్టు నిరూపించుకోవడం కోసం లోకేశ్ టీం మన మిత్ర యాప్ ను తేవడమే కాకుండా ప్రజలకు ప్రభుత్వాన్నిచేరువ చేసేందుకు ప్రయత్నిస్తుంది. దాదాపు 150 రకాల సేవలు మన మిత్ర ద్వారా కేవలం వాట్సప్ ద్వారా పరిష్కరించడంలో లోకేశ్ టీం సక్సెస్ అయింది. ఇక తల్లికి వందనం నిధులు విడుదల చేయించి తన శాఖలోనూ తనకు తిరుగులేదని లోకేశ్ నిరూపించుకున్నారు. ఢిల్లీ లో పర్యటిస్తూ... చంద్రబాబు కూడా నారా లోకేశ్ కు మరింతగా పొలిటికల్ గ్రిప్ సంపాదించుకునేందుకు తరచూ ఢిల్లీ పర్యటనలకు పంపుతున్నారు.గతంలో చంద్రబాబు రాష్ట్రానికి సంబంధించిన సమస్యలపై తరచూ ఢిల్లీ వెళ్లేవారు. కానీ ఈ మధ్య కాలంలో నారా లోకేశ్ తరచూ ఢిల్లీ వెళుతుండటం కూడా తన తర్వాత లోకేశ్ అని ఢిల్లీ పెద్దలకు కూడా చెప్పే ప్రయత్నం చేస్తున్నట్లే కనిపిస్తుంది. ఢిల్లీకి వెళ్లిన నారా లోకేశ్ రెండు రోజుల పర్యటించి వివిధ కేంద్ర మంత్రులను కలసి రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులపై చర్చించారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కూడా కలిసి వచ్చారు. దీనికితోడు కాగ్నిజెంట్ ప్రతినిధులతో సమావేశమై విశాఖలో ఐటీ క్యాంపస్ ఏర్పాటుకు ఒప్పించగలిగారు. ప్రధాని నరేంద్ర మోదీ సయితం ప్రస్తుతం చంద్రబాబు, పవన్ పేర్లతో పాటు లోకేశ్ పేరు కూడా చెప్పడం, విమానాశ్రయంలో లోకేశ్ ను దగ్గరకు తీసుకోవడం చూస్తుంటే లోకేశ్ కు అధికార ముద్ర కూడా పడిందన్న కామెంట్స్ సోషల్ మీడియాలో జోరుగా వినిపిస్తున్నాయి

# ఇంధనశాఖలో దళారీల రాజ్యం

విజయవాడ, జూన్ 23, ఏపీ ఇంధన శాఖలో తాత్కాలిక ఉద్యోగుల పెత్తనం సాగుతోంది. లక్షల కోట్ల ఖరీదైన ప్రాజెక్టుల బాధ్యతల్ని అనుభవం లేని వారికి, కన్సల్టెంట్లకు అప్పచెప్పడం వెనుక ఆంతర్యం ఏమిటనే చర్చ జరుగుతోంది. ఓ ఉన్నతాధికారి కనుసన్నల్లో జరుగుతున్న నియామకాలు, విధుల కేటాయింపులో మతలబు ఏమిటనే చర్చ ప్రభుత్వ వర్గాల్లో జరుగుతోంది.ఇంధన రంగంలో పురోగతి సాధించేందుకు ప్రైవేట్ భాగస్వామ్యంతో లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులు వివిధ దశల్లో సాగుతున్నాయి.ఏపీ జెన్కో పరిధిలోని సాంప్రదాయేతర ఇంధన వనరుల శాఖ ద్వారా ప్రైవేట్ పెట్టుబడులతో ఈ ప్రాజెక్టుల్ని చేపడుతున్నారు. ప్రస్తుతం ఇంధన శాఖలో కీలక నిర్ణయాలన్నీ ఓ అధికారి కనుసన్నల్లోనే జరుగుతున్నాయి. వీటిపై ఐఏఎస్‌ల పర్యవేక్షణ లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. కొన్నేళ్లుగా ఏపీలో సోలార్, గ్రీన్ ఎనర్జీ, పంప్డ్ స్టోరేజీ వంటి పద్ధతుల్లో విద్యుతుత్పత్తి కోసం భారీ పెట్టుబడులతో ప్రాజెక్టుల్ని చేపట్టారు. భవిష్యత్‌లో ఏర్పడే విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి సాధించడంతో పాటు గ్రిడ్ అవసరాలను తీర్చేలా భారీ ఎత్తున ప్రాజెక్టుల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంటోంది. దాదాపు రూ.3లక్షల కోట్ల ఖరీదు చేసే ప్రాజెక్టుల్ని ఏపీ ఇంధన శాఖ ఆధ్వర్యంలో వివిధ దశల్లో ఉన్నాయి.ప్రస్తుతం ఏపీలో నిర్మిస్తున్న నూతన ఇంధన వనరుల ప్రాజెక్టుల్లో విండ్ పవర్, సోలార్ పవర్, స్మాల్ హైడ్రో, బయో మాస్ బేస్డ్ ప్రాజెక్టులు, బయో ఎనర్జీ కో జనరేషన్, మునిసిపల్ సాలిడ్ వేస్ట్,ఇండస్ట్రియల్ వేస్ట్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. 2024-25 నాటికి ఈ ప్రాజెక్టుల ద్వారా 9982.489 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరిగేది. 2025-26లో ఇప్పటి వరకు మరో 36మెగావాట్ల ప్రాజెక్టులు అందుబాటులోకి వచ్చాయి. ప్రస్తుతం 10వేల మెగావాట్ల విద్యుత్‌ను ఈ శాఖ చేరుకుంది.మరోవైపు రాష్ట్రంలో దాదాపు రూ.3లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టుల్ని నెడ్‌కాప్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టింది. వీటి నిర్వహణ, ప్రాజెక్టుల పర్యవేక్షణ, విద్యుత్ కొనుగోళ్లు వంటి అంశాలపై ఐఏ??ఎస్ అధికారుల పర్యవేక్షణ తప్పించడం ఎందుకనే చర్చ జరుగుతోంది.ఆంధ్ర ప్రదేశ్ ఇంధన రంగంలో పురోగతిని సాధించేందుకు కొత్త తరహా ప్రాజెక్టులకు కొన్నేళ్లుగా ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రైవేట్ భాగస్వామ్యంలో వీటిని ఏర్పాటు చేస్తున్నారు. తద్వారా రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. సాధారణంగా ప్రభుత్వ భాగస్వామ్యంలో ఏర్పాటు చేసే సంస్థలను ఐఏ?ఎస్ అధికారులనూ, ఆయా శాఖల్లో నిష్ణాతులైన వారికి బాధ్యతలు అప్పగిస్తుంటారు.ప్రస్తుతం ఎన్ ఆర్ ఈడీ క్యాప్ వీసీ, ఎండీగా ఉన్న కమలాకర్ బాబు గతంలో సోలార్ పవర్ కార్పొరేషన్ కు ఎండీగా ఉండేవారు. అప్పట్లోఎన్ ఆర్ ఈడీ క్యాప్ ఎండీగా ఐఏఎస్ అధికారి చక్రధర బాబు ఉండేవారు. నెడ్‌కాప్ ఎండీకి మరో అధికారికి పొసగక పోవడంతో ఆయనను కేవలం జెన్కోకు మాత్రమే పరిమితం చేశారనే ప్రచారం ఇంధన శాఖలో ఉంది.ఆ తర్వాత అనూహ్యంగా నెడ్‌కాప్ విసీఎండీ బాధ్యతలు కమలాకర్ బాబుకు అప్పగించారు. ఆయనకు ఇంధన శాఖతో ఎలాంటి సంబంధం, అనుభవం లేకున్నా కీలక బాధ్యతలు అప్పగించేశారు. ఐఏఎస్ అధికారులు నిర్వహించాల్సిన కీలక బాధ్యతల్ని వైద్య శాఖలో రిటైర్ అయిన ఒక గ్రూపు 4 అధికారికి అప్పగించడం వెనుక ఏమి జరిగిందనేది అంతుచిక్కని వ్యవహారంగా మారిందిఏపీలో కీలకమైన నూతన ఇంధన వనరుల శాఖకు విద్యుత్ రంగంలో అనుభవం, అర్హతలు ఉన్న అధికారుల్ని నియమించక పోవడం వెనుక గుట్టు ఏమిటనే చర్చ ఆ శాఖలో జరుగుతోంది. వైద్య శాఖకు చెందిన రిటైర్డ్ అధికారిని ఎన్ ఆర్ ఈడీ క్యాప్ వీసీగా నియమిస్తూ సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఉన్న విజయానంద్, ప్రస్తుతం ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కూడా కొనసాగుతున్నారు. ఇంధన శాఖలో సుదీర్ఘ కాలం పనిచేసిన అనుభవం ఉండటంతో ఇంధన శాఖ బాధ్యతలు కూడా సీఎస్ చేతిలోనే ఉన్నాయి.మరోవైపు నూతన, పునరుద్ధరణీయ ఇంధన శాఖకు తగినంత మంది శాశ్వత ఉద్యోగులు లేక పోవడంతో ఇతర శాఖల ఉద్యోగులతో కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. లక్షల కోట్ల రుపాయల ప్రాజెక్టులు సాగుతున్న ఈ శాఖలో దానికి సంబంధం లేని వ్యక్తిని వీసీ-ఎండీగా నియమించడంపై అభ్యంతరాలు వ్యక్తమైన సమయంలో పదవీ విరమణ చేసిన మరో అధికారిని జిఎంగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.ఇంధన రంగానికి సంబంధం లేని వ్యక్తిని నెడ్‌కాప్ వీసీ- ఎండీగా నియమించడం, జిఎం స్థాయిలో మరో అధికారిని నియమించడం వెనుక ఇంధన శాఖ పెద్దల వ్యూహం ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది.ఉద్యోగుల నియామక ఉత్తర్వుల్లో ఆ శాఖకు చెందిన ఫైల్స్ మొత్తం ఎవరి ద్వారా ఎక్కడికి వెళ్లాలో కూడా ఉత్తర్వుల్లో నిర్దేశించడంలోనే అసలు మతలబు ఉన్నట్టు చెబుతున్నారు.ప్రస్తుతం లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులు నిర్వహిస్తున్న నూతన, పునరుద్ధరణీయ ఇంధన వనరుల శాఖ బాధ్యతల్ని ఐఏఎస్‌లకు కాకుండా బయటి వ్యక్తులకు అప్పగించడంపై సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.ఏపీ విద్యుత్ శాఖ మంత్రిగా గొట్టిపాటి రవికుమార్ ఉన్నా ఆయనకు సంబంధం లేకుండానే ఆ శాఖకు సంబంధించిన కీలక నిర్ణయాలన్నీ అమలు జరుగుతున్నాయనే ప్రచారం ఉంది. ప్రభుత్వంలో అన్ని శాఖలకు సంబంధించిన కీలక నిర్ణయాలపై రిమోట్ మరో చోట ఉండటంతో విద్యుత్ శాఖ మంత్రి కూడా ముఖ్యమైన నియామకాలను, నిర్ణయాలను పట్టించుకోవడం మానేసినట్టు తెలుస్తోంది. కొన్నేళ్లుగా ఇంధన శాఖను శాసిస్తోన్న వ్యక్తి కనుసన్నల్లోనే అన్ని నియామకాలు జరుగుతుండటంపై మంత్రి కూడా కినుక వహించినట్టు ప్రచారం జరుగుతోంది. రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులను అర్హత లేని వ్యక్తులకు కట్టబెట్టడం వెనుక ఇతర ఉద్దేశాలు ఉన్నాయని ఇంధన శాఖలో ప్రచారం జరుగుతోంది.పెట్టుబడులు, ప్రాజెక్టులు, విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు వెలుగు చూడకుండా అస్మదీయులకు కీలక బాధ్యతలు అప్పగించారని ఈ పరిణామాలతో విసుగు చెందిన మంత్రి కూడా వాటికి దూరంగా ఉంటున్నట్టు అధికార వర్గాల్లో ప్రచారం జరుగుతోంది

# యాదవులకు మంత్రి పదవి ఇవ్వాలి

హైదరాబాద్ రాష్ట్రంలో 16% జనాభా ఉన్న యాదవ, కురుమలకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ యాదవ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గాంధీ భవన్లో గొర్లతో నిరసన దీక్ష చేపట్టారు. రూ.5000 కోట్లతో యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, గోర్లు?మేకల సహకార సమాఖ్యకు చైర్మన్ నియామకం, గొర్లకు ఇన్సూరెన్స్, రెండో విడత గొర్ల పంపిణీ చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.

# శాఖల మధ్య సమన్వయ లోపం.. రేషన్ కార్డుదారులకు శాపం.

విజయవాడ, జూన్ 23, ఏపీ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియను ప్రారంభించినా సాంకేతిక కారణాలతో అర్హులైన వారి దరఖాస్తుల్ని సచివాలయాల్లో తిరస్కరిస్తున్నారు. వాట్సాప్‌లో పౌర సేవల్ని అందించే రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖల సర్వర్లను సచివాలయాలతో అనుసంధానించకపోవడంతో దరఖాస్తుదారులకు చుక్కలు కనిపిస్తున్నాయి.రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్ వారికి గ్రామ వార్డు సచివాలయ శాఖ సర్వర్లు చుక్కలు చూపిస్తున్నాయి.పదేళ్ల క్రితం అమ్మేసిన ఫోర్ వీలర్ ఇప్పటికీ వారి పేరుతోనే ఉన్నట్టు చూపించడం, ఎవరిదో తెలియని కరెంటు కనెక్షన్ ఆధార్ కు లింకు అయ్యి ఉందని చెప్పడం, ఎప్పుడో చేసిన వ్యాపారాలకు జీఎస్టీ రిజిస్ట్రేషన్, ఐటీఆర్ ఫైలింగ్ వంటి అంశాలతో రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వాళ్ళకు చుక్కలు కనిపిస్తున్నాయి.రేషన్ కార్డు దరఖాస్తుల్లో సాంకేతిక అభ్యంతరాలను సరిచేసుకున్నా గ్రామ వార్డు సచివాలయ శాఖ సర్వర్లలో పాత డేటా చూపించడంతో అర్హత ఉన్నా అనర్హులుగా మిగులుతున్నారు.ఏపీలో ప్రభుత్వం ఇటీవల కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులను ఆహ్వానించింది. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ఈ కార్డుల కోసం అప్లై చేసుకునేందుకు గ్రామ వార్డు సచివాలయాలకు క్యూ కడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధార్ ప్రామాణికంగా రేషన్ కార్డుకు దరఖాస్తులు స్వీకరిస్తోంది.రేషన్ కార్డు పొందాలి అంటే ఒక సంవత్సరం యావరేజ్ విద్యుత్ వినియోగం నెలకు 300 యూనిట్లకు మించకూడదు. పది ఎకరాల లోపు మెట్టభూమి, మూడు ఎకరాల లోపు సాగుకు అనువైన మాగాణి భూమి ఉండొచ్చు. కుటుంబంలోని ఏ ఒక్కరికి ఫోర్ వీలర్ ఉండకూడదు.ఆదాయ పన్ను చెల్లింపుదారులై ఉండకూడదు. పట్టణ ప్రాంతంలో నివసించే ఇల్లు వెయ్యి చదరపు అడుగుల కంటే తక్కువ ఉండాలి.

ఆరు పాయింట్ల ప్రాతిపదికన ఒక వ్యక్తి రేషన్ కార్డు కోసం ఆన్లైన్ లో ఆధార్ ద్వారా అప్లై చేసుకున్న వెంటనే సంబంధిత శాఖల సర్వర్ల ద్వారా వారు అర్హులో కాదో తెలుసుకుంటారు. దరఖాస్తుదారుడి ఆధార్ నంబర్ కొట్టగానే ఆ వ్యక్తి, కుటుంబం సగటున నెలకు 300 కంటే తక్కువ యూనిట్ విద్యుత్తును వినియోగిస్తున్నాడా లేదా అన్నది తెలుసుకుంటారు.

మున్సిపల్ పన్ను ఆధారంగా వారు నివసిస్తున్న ఇల్లు ఎన్ని చదరపు అడుగుల్లో ఉందనేది స్పష్టంగా తెలుస్తుంది.అయితే ఇక్కడే అసలు చిక్కులు వచ్చి పడుతున్నాయి. చాలామంది ఆధార్ కు వారికి తెలియకుండానే విద్యుత్ పంపిణీ సంస్థలు లింక్ చేసేశాయి. కొన్ని చోట్ల ఆన్లైన్‌లో వేరే వారి విద్యుత్ కనెక్షన్లను లింక్ చేయడంతో నెలసరి విద్యుత్ వినియోగం 300 యూనిట్లకు మించిపోతుంది. ఆన్లైన్ పోర్టల్ లో రేషన్ కార్డు దరఖాస్తుదారుడి వివరాలు ఎక్కించిన వెంటనే వారు అర్హులు కాదు అని సర్వర్ చెప్పేస్తుంది. విద్యుత్ వినియోగం 300 యూనిట్లు దాటదని చెబుతున్నా దానికి ఆధార్ డీ లింక్ చేయాల్సిందేనని సచివాలయ సిబ్బంది చెబుతున్నారు.విద్యుత్ కనెక్షన్లను ఆధార్ కార్డుతో లింక్ చేసే క్రమంలో సంబంధం లేని ఆధార్ నంబర్లతో కనెక్షన్లను అనుసంధానించారు. దీంతో అనేకమందికి తమ పేరిట వేరే వారి విద్యుత్ కనెక్షన్లు లింక్ అయి ఉన్నారు అన్న విషయం కూడా తెలియటం లేదు.ఇటీవల నా భర్త చనిపోయారు. నా పేరిట రేషన్ కార్డ్ దరఖాస్తు చేసుకునేందుకు వెళ్లాను. అక్కడ నా ఆధార్ ఎంటర్ చేసి విద్యుత్ వినియోగం ఎక్కువ ఉంది మీరు అర్హులు కాదని చెప్పారు. మాది 300 చదరపు అడుగుల చిన్న ఇల్లు అంత వినియోగం ఉండదు అని చెప్పాను. వారు ఆన్లైన్లో చెక్ చేసి నా భర్త ఆధార్ నెంబర్ కు మా ఇంటి విద్యుత్ కనెక్షన్ తోపాటు మరొక ఇంటి విద్యుత్ కనెక్షన్ కూడా లింక్ అయి ఉందని చెప్పారు.ఆ కనెక్షన్ ఎక్కడిదో అని కనుక్కుంటే మా ఇంటికి సుమారు కిలోమీటర్ దూరంలో ఉండే వేరే వారి ఇంటి కనెక్షన్ అని తెలిసింది.వెంటనే విద్యుత్ శాఖ కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదు చేయడంతో నాలుగు రోజులు తర్వాత సమస్య పరిష్కారం అయిందని మాకు చెప్పారు. కానీ ఇప్పటికీ పది రోజులు గడుస్తున్నా గ్రామ వార్డు సచివాలయ సర్వర్లలో మాత్రం మా పేరిట వేరే వారి విద్యుత్ కనెక్షన్ లింక్ అయి ఉన్నట్టు చూపిస్తున్నారు.సచివాలయానికి వెళ్ళిన వాళ్ళు ఏం సమాధానం చెప్పడం లేదు," అని విజయవాడ లోని గుణదల ప్రాంతానికి చెందిన లంక విజయ హిందుస్థాన్ టైమ్స్ కు చెప్పారు.రేషన్ కార్డు దరఖాస్తుదారుల్లో అనేక మంది రవాణా శాఖ ( ఆర్టీఏ ) సర్వర్ జాబితాలో ఉండటంతో ఇబ్బందులు పడుతున్నారు. వారి పేరిట తమది కానీ ఫోర్ వీలర్ లింక్ అయి ఉండడంతో లబోదిబోమంటున్నారు.

"గతంలో ఆర్థిక ఇబ్బందులు లేని సమయంలో 2012లో నేను ఓ మారుతి కారు కొనుక్కున్నాను. దాన్ని 2018 లోనే వేరే వారికి అమ్మేశాను. రిజిస్ట్రేషన్ నేమ్ చేంజ్ పక్కాగా చేసి కార్ అమ్మాను. ఇటీవల రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవడానికి వెళ్ళినప్పుడు వారు ఆధార్ చెక్ చేసి నా పేరు మీద కారు ఉంది నేను అర్హుడ్ని కాదు అని చెప్పారు. వెంటనే ఆర్టీఏ శాఖకు వెళ్లి కనుక్కున్నాను. అక్కడ రికార్డులో నా పేరు మీద కార్ లేనట్లు కనబడుతుంది. ఈ సమస్యను వార్డు సచివాలయంలో వివరించగా సర్వర్లలో డేటా అప్డేట్ చేయడం అన్నది తమ చేతిలో లేని పని అని తామేం చేయలేమని సమాధానం ఇచ్చారు" అని విజయవాడ రాజరాజేశ్వరి పేట కు చెందిన సోమశేఖర్ తెలిపారు.

సచివాలయాల్లో పరిష్కారం దక్కదు.ఇదే తరహా సమస్యలు జీఎస్టీ చెల్లింపులు, ఆదాయ పన్ను రిటర్నులు దాఖలు చేసిన వారికి కూడా ఎదురవుతున్నాయి. గతంలో వ్యాపారాలు చేసి నష్టపోయిన వారు, ప్రైవేట్ ఉద్యోగాల్లో ఐటీ రిటర్నులు వేసిన వారికి కూడా రేషన్ కార్డులు రావడం లేదు. ఇప్పుడు వ్యాపారాలు చేయడం లేదు, ఐటీ చెల్లింపులు లేవని చెబుతున్నా అనర్హులుగానే మిగిలిపోతున్నారు.రేషన్ కార్డుల జారీలో ఇటువంటి సమస్యలు ఎందుకు వస్తున్నాయి అనే విషయం పై హిందుస్థాన్ టైమ్స్ క్షేత్రస్థాయిలో ఆరా తీయగా సంబంధిత శాఖలు తమ సర్వర్లలో తప్పులను సరి చేసినా గ్రామ వార్డు సచివాలయ శాఖ సర్వర్లు రియల్ టైంలో అప్డేట్ కావడం లేదు.దీంతో అర్హత ఉన్నాప్రభుత్వ పథకాలు దక్కకుండా అనర్హులుగా మిగిలిపోతున్నారు.వార్డు సచివాలయంలో దరఖాస్తులను నమోదు చేసే మెకానిజం మాత్రమే ఉంది తప్ప, తప్పుడు వివరాలు ఉంటే వాటిని సరి చేసే ఆప్షన్ లేదు.ఇలాంటి

సమస్యలపై ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియక ప్రజలు అయోమయానికి గురవుతున్నారు.గ్రామ వార్డు సచివాలయ శాఖ తక్షణం దీనిపై స్పందించి సర్వర్లలో తప్పులు వల్ల రేషన్ కార్డుకు అర్హత కోల్పోతున్న వారికివివరాలు మాన్యువల్‌గా అయినా చెక్ చేసి వారికి రేషన్ కార్డ్ ఇవ్వాలని రేషన్ కార్డు కోసం అప్లై చేసుకున్న వారు కోరుతున్నారు.

# జగన్ ధైర్యం వెనుక అదేనా....

గుంటూరు, జూన్ 23, వైసీపీ అధినేత వైఎస్ జగన్ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఆలోచనలో పడిందా? ఆయనపై చర్యలు తీసుకోకపోవడానికి కారణాలు ఏమై ఉంటాయన్నది ఇప్పుడు కూటమి పార్టీలో పెద్దయెత్తున చర్చజరుగుతుంది.కొన్నేళ్లుగా జగన్ పై ఉన్న కేసులన్నీ పెండింగ్ లోనే ఉన్నాయని, కనీసం పట్టించుకున్న పాపాన పోవడం లేదని కూటమి పార్టీలో ఎక్కువ మంది నేతలు అభిప్రాయపడుతున్నారు. మోదీ తనకు అనుకూలంగా ఉంటారన్న ధైర్యంతోనే జగన్ ఉన్నారని టీడీపీ నేతలు కూడా భావిస్తున్నారు. అందుకు ఆంధ్రప్రదేశ్ లో లిక్కర్ స్కామ్ పై ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు నిందితులను విచారించి చాలా రోజులయినప్పటికీ ఇప్పటికీ ముందడగు పోవడంపై పలు అనుమానాలు తలెత్తుతున్నాయి. జగన్ ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లోనూ పురోగతి లేదు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉన్న సీబీఐ అధికారులు కూడా దీనిపై పెద్దగా స్పందించడం లేదు. ఇక 2019లో జరిగిన వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులోనూ పురోగతి లేదు. అసలు నిందితులని అనుమానిస్తున్న వారిని పట్టించుకోవడం లేదు. ఈ ఇప్పటికే ఈ కేసు సీబీఐ విచారణ ప్రారంభించి ఇన్నేళ్లవుతున్నా అంగుళం కదలకపోవడానికి కారణాలపై ముఖ్యంగా టీడీపీ నేతల్లోనే చర్చ మొదలయింది. జగన్ బెంగళూరులో ఉంటున్నప్పటికీ, ఢిల్లీ గడప తొక్కపోయినప్పటికీ అక్కడి వారితో సంబంధాలు బాగానే నెరుపుతున్నారన్న అనుమానాన్ని టీడీపీ సీనియర్ నేత ఒకరు వ్యక్తం చేశారు కేంద్ర ప్రభుత్వంలో ఉన్న బీజేపీ కూడా వైసీపీ ఎంపీల జోలికి పోవడం లేదు. ఇద్దరిని మాత్రమే రాజీనామా చేయించగలిగింది. కనీసం జగన్ పై వత్తిడి చేసే ప్రయత్నం చేయలేదు. నాడు టీడీపీలో ఉన్న రాజ్యసభ సభ్యులందరూ నలుగురు వెళ్లి బీజేపీలో కలిశారని, నేడు ఏడాది అవుతున్నా కేవలం ఇద్దరు మాత్రమే రాజీనామా చేశారని, వారిలో ఒకరు తిరిగి బీజేపీలో చేరగా, మరొకరి స్థానంలో బీజేపీ అభ్యర్థినే పోటీకి నిలబెట్టి గెలిపించుకున్నారంటున్నారు. జగన్ పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యుల్లో ఆర్థికంగా బలవంతులున్నప్పటికీ వారి జోలికి వెళ్లకపోవడంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. రాజ్యసభలో జగన్ ను జీరో చేయాలంటే కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీయే సహకరించడం లేదన్న భావన తెలుగు తమ్ముళ్లలో వ్యక్తమవుతుంది. . అందుకే జగన్ ధైర్యంగా రాష్ట్రంలో తిరిగగలుగుతున్నారని, ఢిల్లీలో ఉన్న పెద్దలకు జగన్ పట్ల ఉన్న సాఫ్ట్ కార్నర్ ఇలాంటి పరిస్థితిని తెచ్చిపెట్టిందన్న అభిప్రాయం పసుపు పార్టీలో పుష్కలంగా కనిపిస్తుంది. తమ చేతికి మట్టి అంటకుండా కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థల చేత అరెస్ట్ లు చేయించాలని భావించిన తెలుగుదేశం పార్టీ నేతల ఆశలు నిజం కాకపోవడంతో రాను రాను ఇక జగన్ కు క్రేజ్ పెరిగే అవకాశముండటంతో అప్పుడు బీజేపీ ప్రభుత్వం కూడా సహకరించే అవకాశం ఉండకపోవచ్చన్న అంచనాలు వినిపిస్తున్నాయి. కేంద్ర దర్యాప్తు సంస్థలైన ఈడీ, సీబీఐ విచారణలు వంటివి తాబేటి నడకలా సాగుతుండటంతో ఈ అనుమనాలు సహజంగానే కలుగుతున్నాయి. మరి నిజమేంటో కానీ.. జగన్ ఏ ధైర్యంతో ఉన్నారన్నది ఆయనకే తెలియాలి.

# ఫోన్ ట్యాంపరింగ్ నిందితులపై చర్యలు తీసుకోవాలి

మేడ్చల్ ఫోన్ టాపరింగ్ కు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం ఫోన్ టాపింగ్ కేసు విచారణపై సోమవారం జూబ్లీహిల్స్ ఏసిపి కార్యాలయానికి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి నాయకులు కార్యకర్తలతో కలిసి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎలక్షన్లో కామారెడ్డిలో రేవంత్ రెడ్డి పోటీ చేసిన స్థానంలో ఏనుముల కొండల్ రెడ్డి నేను హరివర్ధన్ రెడ్డిని ఇన్చార్జిగా ఉన్న సమయంలో మా ఫోన్ టాపింగ్ చేసి రేవంత్ రెడ్డి ని కామారెడ్డిలో ఓడించారని తెలిపారు. రేవంత్ రెడ్డి తమ్ముడు కొండల్ రెడ్డి, తన ఫోన్ ట్యాప్ చేసి కామారెడ్డిలో రేవంత్ రెడ్డిని ఓడించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి.సుమారు 600 మందికి పైగా సినిమా వాళ్ళు, లీడర్లువి పైగా ఫోన్లు టాంపరింగ్ చేశారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నాగారం ప్రభుత్వ పాఠశాలలో నోటు బుక్స్ పంపిణీ

మేడ్చల్ నాగారం మున్సిపల్ ప్రభుత్వ పాఠశాలలో శ్రీ భవాని రామలింగేశ్వర ట్రస్ట్ ద్వారా ఆలయ ధర్మకర్త ప్రతాప్ రెడ్డి విద్యార్థి విద్యార్థులకు నోటుబుక్కులు పంపిణీ చేసారు. మూడు సంవత్సరాలుగా 2000 విద్యార్థులకు నోటుబుక్కులు పంపిణీ చేస్తున్నామని ప్రభుత్వ పాఠశాలలో బుక్స్ పంచడంలో చాలా సంతోషంగా ఉందని, భవిష్యత్తులో విద్యార్థులు కూడా సేవా కార్యక్రమం చేపట్టాలని ప్రతాపరెడ్డి అన్నారు. ప్రభుత్వం ఇచ్చే నోటుబుక్కులు సరిపోవట్లేదని అదనంగా విద్యార్థులు బయట కొనుక్కునే పరిస్థితి ఉందని తెలిసి బుక్స్ పంపిణీ చేస్తున్నామని భవిష్యత్తులో కూడా శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ట్రస్టు ద్వారా ఈ సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తానని ఆయన తెలిపారు.

# పవన్ గ్రాఫ్ పెరిగిందా...తగ్గిందా

ఏలూరు, జూన్ 23, సినిమాల్లో పవన్ కల్యాణ్ కు తిరుగులేదు. చేసింది తక్కువ సినిమాలయినా చిరంజీవికి మించిన క్రేజ్ వచ్చింది. నిజానికి మెగా స్టార్ చిరంజీవి తమ్ముడిగానే టాలీవుడ్ లోకి కాలుమోపినా తర్వాత పవన్ కల్యాణ్ తనకంటూ లక్షల సంఖ్యలో అభిమానులను సంపాదించుకున్నారు. టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిఇన్ని దశాబ్దాలు గడిచినా ఇమేజ్ ఇసుమంత కూడా చెక్కు చెదరలేదు. పవన్ కల్యాణ్ మూవీ వస్తుందంటే ఫ్యాన్స్ కు పండగే. నిజానికి అభిమానులు దేవుడిగా పవన్ కల్యాణ్ ను కీర్తిస్తుంటారు. చేతులెత్తి మొక్కుతుంటారు. కాళ్ల మీద పడితే చాలు జన్మధన్యమయిపోతుందనుకునే వారు లక్షల్లోనే ఉంటారు. అందుకే రాజకీయాల్లోకి వచ్చినా పవన్ కల్యాణ్ చరిష్మా సినిమాల్లో చెక్కు చెదరలేదు కానీ రాజీకీయాల్లో మాత్రం అది రివర్స్ లో ఉంది. అధికారంలోకి రాకముందు పవన్ కల్యాణ్ కు పొలిటికల్ కూడా అనేక మంది అభిమానులుండే వారు. జనం కోసం పనిచేసే నేతగా ఆయన మాటల్లోనూ, చేతల్లోనూ కనిపించడంతో ఆయనను ఒక్కసారి ముఖ్యమంత్రి చేసుకుంటే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని కూడా భావించారు. 2019 ఎన్నికల్లో ఓటమి పాలయినప్పటికీ రాజకీయాలను వదలిపెట్టకుండా, ఒక్కసీటు రాకపోయినా, తాను కూడా పోటీ చేసిన రెండు స్థానాల్లో ఓటమి పాలయినా రెండో రోజునే తేరుకుని బయటకు వచ్చిన పవన్ కల్యాణ్ వైఖరిని చూసి పక్కన ఉన్న వారే ఆశ్చర్యపోయారు. సాధారణంగా అలాంటి వైఖరి ఎంత సీనియర్ రాజకీయ నేతల్లోనూ కనిపించదుజఅందుకే సినిమాల్లోగానే రాజకీయాల్లోనూ పవన్ కల్యాణ్ కు ప్రాణమిచ్చే అభిమానులు తయారయ్యారు. సామాజికవర్గం పరంగా కావచ్చు. వివిధ పార్టీలకు చెందిన న్యూట్రల్ ఓటర్లు కావచ్చు. పవన్ కు పొలిటికల్ ఫ్యాన్స్ గా మారిపోయారు. అయితే 2024 ఎన్నికల తర్వాత పవన్ కల్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పుడు కూడా పెద్దగా ఆయన ఇమేజ్ ఇంచు కూడా చెక్కు చెదరలేదు. కానీ ఏడాది కాలం తర్వాత మాత్రం ఆయన ఇమేజ్ కు బీటలు వారుతున్నట్లే కనిపిస్తుంది. ఎందుకంటే ప్రజాసమస్యలపై పట్టించుకోకపోవడం, రాష్ట్రంలో జరుగుతున్న హత్యలు, అత్యాచారాలపై స్పందించకపోవడంతో పాటు ప్రతిపక్ష నేతపై ఎప్పటిలాగానే విరుచుకుపడుతుండటం చాలా మందికి నచ్చడం లేదు. . పవన్ కల్యాణ్ వ్యవహారశైలి పొలిటికల్ గా భిన్నంగా మారడం చూసి ఆయనకు ఓటేసిన వారే ఆశ్చర్యపోతున్నారు. ప్రశ్నిస్తానని వచ్చిన పవన్ కల్యాణ్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడకా ప్రజలా సమస్యలపై ప్రశ్నించకుండా, ఇంకా ప్రతిపక్ష నేతను, అదీ పదకొండు సీట్లకే పరిమితమైన జగన్ ను ప్రశ్నిస్తే ఏమొస్తుందన్న భావన అందరిలోనూ కలుగుతుంది. పవన్ కల్యాణ్ అధికారం రుచులు చూసిన తర్వాత తన వైఖరిని తానే మార్చుకున్నట్లుందన్న కామెంట్స్ సోషల్ మీడియా వేదికగా ఎక్కువగా కనిపిస్తున్నాయి. ప్రభుత్వంలో ఉంటూ ప్రశ్నించడం కష్టమేకావచ్చు. కానీ అన్ని విషయాల్లోనూ తలూపితే ప్రభుత్వం తీసుకునే కొన్ని ప్రజా వ్యతిరేక నిర్ణయాలకు కూడా పవన్ కల్యాణ్ రానున్నఎన్నికల్లో మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ఆయన అభిమానులు ఆందోళన చెందుతున్నారు. ఏ విషయమైనా సూటిగా మాట్లాడి తనపై పడుతున్న అపవాదును తానే చెరిపేసుకోవాలని కోరుకుంటున్నారు.

# అయేషా హత్య కేసు... సీబీఐ రిపోర్ట్

విజయవాడ, జూన్ 23, 2007 డిసెంబర్ 27న ఇబ్రహీంపట్నంలో మహిళల వసతి గృహంలో బీఫార్మసీ చదువుతున్న అయోషా మీరా దారుణ హత్యకు గురైంది. అప్పటినుంచి విచారణ కొనసాగుతుంది కానీ కొలిక్కి మాత్రం రావడం లేదు.కరుడుగట్టిన నేరాలను సైతం త్వరితగతిన ఛేదిస్తున్న రోజులు ఇవి. అటువంటిది 17 సంవత్సరాలుగా అయోషా మీరా అత్యాచారం, హత్య కేసును తేల్చలేని స్థితిలో పోలీస్ యంత్రాంగం ఉంది. ఇంతవరకు నిందితులను పట్టుకోలేకపోయింది. శిక్ష వేయలేకపోయింది. అయితే ఉమ్మడి హైకోర్టు ఆదేశాలతో మరోసారి దర్యాప్తు చేపట్టింది సిబిఐ. దాదాపు ఏడేళ్ల పాటు ఈ దర్యాప్తు కొనసాగింది. తాజాగా విజయవాడలోని సిబిఐ కేసులు విచారించే ప్రత్యేక కోర్టుకు దర్యాప్తు నివేదిక సమర్పించింది. 17 ఏళ్ల కిందట జరిగిన ఈ ఘటనపై సిబిఐ ఏం తెలిసింది అన్నది సర్వత్ర ఆసక్తికరంగా మారింది. 2007 డిసెంబర్ 27న ఇబ్రహీంపట్నంలో మహిళల వసతి గృహంలో బీఫార్మసీ చదువుతున్న అయోషా మీరా దారుణ హత్యకు గురైంది. అప్పటినుంచి విచారణ కొనసాగుతుంది కానీ కొలిక్కి మాత్రం రావడం లేదు.అప్పట్లో అయోషా మీరాను దారుణంగా అత్యాచారం చేసి హత్య చేశారని తేలింది. కేసు దర్యాప్తులో భాగంగా పోలీసులు దాదాపు 150 మంది యువకులను అదుపులోకి తీసుకుని విచారించి వదిలేశారు. అయితే 2008 ఆగస్టులో ఈ ఘటనకు బాధ్యుడిగా చేస్తూ సత్యంబాబును అరెస్టు చేశారు. ఈ కేసులో విజయవాడలోని మహిళా సెషన్స్ కోర్టు ఆయనకు జీవిత ఖైదు విధించింది. దీనిపై పోలీసులు హైకోర్టులో అప్పీల్ చేశారు. 2017 మార్చి 31న హైకోర్టు కొట్టి వేసింది.

పోలీసు దర్యాప్తు సక్రమంగా జరగలేదని అభిప్రాయపడింది. సత్యంబాబును నిర్దోషిగా తీర్పు ఇచ్చింది. దర్యాప్తు అధికారులపై చర్యలు తీసుకోవాలని తీర్పులో పేర్కొంది.అయితే ఈ కేసు జఠిలం కావడంతో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ఈ కేసు విచారణను ప్రత్యేక దర్యాప్తు బృందానికి అప్పగించింది. నాటు విశాఖ రేంజ్ డిఐజి శ్రీకాంత్ ఈ ప్రత్యేక దర్యాప్తు బృందానికి నేతృత్వం వహించారు. కానీ విచారణ సక్రమంగా ముందుకు సాగకపోవడంతో అయోషా తల్లి హైకోర్టును ఆశ్రయించారు. అప్పట్లో హైకోర్టు ఆదేశాల మేరకు సిబిఐకి కేసు విచారణ బాధ్యతలు అప్పగించారు. 2018లో సిబిఐ దర్యాప్తు ప్రారంభం అయింది. ఏడేళ్ల దర్యాప్తులో 260 మంది సాక్షులను విచారించింది.అప్పట్లో కేసు దర్యాప్తు చేసిన 50 మంది పోలీసులు, అయోషా ఉన్న హాస్టల్ లో విద్యార్థులు, 25 మంది సిబ్బందిని సిబిఐ ప్రత్యేకంగా పిలిపించి ప్రశ్నించింది.

ఈ కేసులో నిందితుడిగా పరిగణిస్తున్న సత్యంబాబు స్వగ్రామం అనాసాగరం వెళ్లి కూడా విచారణ చేపట్టింది. అయోషా మీరా మృతదేహాన్ని బయటకు తీసి రి పోస్టుమార్టం కూడా చేశారు.

దిగువ కోర్టులో ఆధారాలను ధ్వంసం చేసిన అభియోగాలు ఎదుర్కొంటున్న సిబ్బందిని విచారించారు. ప్రస్తుతం విచారణ పూర్తి కావడంతో సిబిఐ కోర్టుకు నివేదిక ఇచ్చారు. అందులో ఏం పొందుపరిచారు అన్నది ఇప్పుడు హాట్ టాపిక్ అవుతోంది.

# ప్రాణాలు తీస్తున్న అభిమానం

గుంటూరు, జూన్ 23, జగన్ సత్తెనపల్లి పర్యటనలో అపశృతి జరిగిన సంగతి తెలిసిందే. జగన్ కాన్వాయ్ లోని ఓ వాహనం ఢీకొట్టడంతో చెంగయ్య అనే వృద్ధుడు మృతి చెందాడని అంతా భావించారు. అయితే అటువంటిదేమీ లేదని..

గుర్తుతెలియని వాహనం ఢీకొని చెంగయ్య మృతి చెందాడని గుంటూరు ఎస్పీ ప్రకటించారు. రాజకీయ నేతల పట్ల కొందరు విపరీతంగా అభిమానం పెంచుకుంటారు. వారికోసం పరితపిస్తుంటారు. వారిని చూడగానే పూనకాలు వచ్చినట్లు ప్రవర్తిస్తుంటారు. వారి ప్రాపకం కోసం పిచ్చిగా వ్యవహరిస్తుంటారు. ఈ క్రమంలో ప్రాణాల మీదకు తెచ్చుకుంటారు. అలానే ప్రాణాల మీదకు తెచ్చుకున్నాడు చెంగయ్య అనే వైసీపీ కార్యకర్త. మొన్నటికి మొన్న జగన్ సత్తెనపల్లి పర్యటనలో అపశృతి జరిగిన సంగతి తెలిసిందే. జగన్ కాన్వాయ్ లోని ఓ వాహనం ఢీకొట్టడంతో చెంగయ్య అనే వృద్ధుడు మృతి చెందాడని అంతా భావించారు. అయితే అటువంటిదేమీ లేదనిఎగుర్తుతెలియని వాహనం ఢీకొని చెంగయ్య మృతి చెందాడని గుంటూరు ఎస్పీ ప్రకటించారు. దీంతో వివాదం సద్దుమణిగింది. అయితే తాజాగా ఓ వీడియో బయటకు వచ్చింది. నేరుగా జగన్మోహన్ రెడ్డి ప్రయాణిస్తున్న వాహనం చక్రాల కింద ఓ మనిషి నలిగిపోయినట్లు కనిపించింది. దీంతో అది చెంగయ్య అని తెగ ప్రచారం నడుస్తోంది.ఏడాది కిందట చనిపోయిన ఓ కార్యకర్త విగ్రహ ఆవిష్కరణకు సత్తెనపల్లి వెళ్లారు జగన్మోహన్ రెడ్డి.అయితే జగన్ పర్యటనల్లో శాంతిభద్రతలు విఘాతం కలుగుతున్నాయని భావించి పోలీసులు కొన్ని రకాల ఆంక్షలు విధించారు. పరిమిత వాహనాలతో పాటు 100 మందితో విగ్రహ ఆవిష్కరణ చేసుకోవాలని సూచించారు.అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా జన సమీకరణ చేశాయి. దాదాపు 6 గంటల పాటు ఆలస్యంగా ప్రారంభమైన జగన్ పర్యటన రెండు కిలోమీటర్ల మేర సాగడానికి.. దాదాపు 6 గంటలకు పైగా పట్టింది.అయితే అదే రోజు గుంటూరు జిల్లా పరిధిలో చంగయ్య అనే వృద్ధుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. జగన్ కాన్వాయ్ లోని వాహనం ఢీ కొట్టి ఆయన మృతి చెందాడని రోజంతా ప్రచారం నడిచింది. అయితే ఆరోజుఎసాయంత్రానికి గుంటూరు ఎస్పీ దీనిపై క్లారిటీ ఇచ్చారు. చెంగయ్య గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టి చనిపోయారని ఎఫ్ఐఆర్ లో నమోదు చేశారు. దీంతో ఈ వివాదం అంతటితో సద్దుమణిగింది అని అంతా భావించారు.కానీ సమీప ప్రాంతాల్లో సీసీటీవీ ఫుటేజీ పరిశీలించిన పోలీసులకు ఆసక్తికర అంశాలు వెలుగులోకి వచ్చాయి.ప్రధాన రహదారి క్రాసింగ్ వద్ద జగన్ కాన్వాయ్ వెళ్తోంది. భారీగా జనాలు గుమిగూడారు. ఈ క్రమంలో ఓవృద్ధుడు జగన్ ప్రయాణిస్తున్న వాహనం చక్రాల కింద పడిపోయాడు. పక్కనే ఉన్న వైసీపీ కార్యకర్తలు కేకలు వేసిన ఎవరూ పట్టించుకోలేదు. దీంతో తీవ్ర గాయాల పాలైన వృద్ధుడును పక్కకు లాగి సఫర్యలు చేశారు.ఇంతలో పోలీసులు వచ్చి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి చెందాడు. అయితే ఈ కేసు విచారణలో భాగంగా పోలీసులు సమీప ప్రాంతాల్లో సిసి ఫుటేజీలను పరిశీలించారు. అయితే జగన్ ప్రయాణించే వాహనం కిందపడి నలిగిపోయిన వ్యక్తి చెంగయ్య అని తేలింది.

మరోవైపు ఆ సమయంలో అక్కడ ఉన్న వైసీపీ కార్యకర్తలను పోలీసులు విచారించారు. అసలు ఆ రోజు ఏం జరిగింది అనే దానిపై ఆరా తీశారు. అయితే వృద్ధుడు చంగయ్య జగన్ ప్రయాణించే వాహనం కిందపడి తీవ్ర గాయాల పాలయ్యాడని.. కేకలు వేసినా వాహనం ఆపలేదని సదరు వైసీపీ కార్యకర్తలు పోలీసు విచారణలోతెలిపినట్లు సమాచారం.

మొత్తానికైతే జగన్ వాహనం కిందపడి చెంగయ్య మృతి చెందడం రాజకీయ దుమారానికి దారి తీసే అవకాశం ఉంది. దీనిపై ప్రభుత్వం ఎలా స్పందిస్తుంది.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎలా సమర్థించుకుంటుందో చూడాలి. అయితే అభిమానం అనే మాట మూల్యం చెల్లించుకోవడం అంటే చెంగయ్యను గుర్తు చేసుకోవాల్సి ఉంటుంది.

# ఏకశిలా నగర్ లో హైడ్రా కూల్చివేతలు

పోచారం మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ పరిధి, కొర్రెముల్ల రెవెన్యూ పరిధి ఏకశిలా నగర్ లో హైడ్రా కూల్చివేతలు జరిగాయి.

ఏకశిలా నగర్ లో గల ప్రైవేట్ సర్వే నంబర్లు 739 నుండి 749 లతో ఏర్పడ్డ, వెంచర్ లో ప్లాట్ లకు అడ్డంగా, అన్ అథరైసుడ్ ప్రహరీ గోడ నిర్మించారని గుర్తించిన హైడ్రా అధికారులు, ఉదయం నుండి పోలీసు బందోబస్తు నడుమ కూల్చివేతలు చేపట్టారు. సుమారు 7.16 ఎకరాల కాంపౌండ్ వాల్ అక్రమమని హైడ్రా అధికారులు గుర్తించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ గత ఐదు రోజుల క్రితం ఏకశిలా నగర్ ప్రాంతానికి వచ్చి పరిశీలించారు.

# ఇరాన్ ప్రతీకారం షురూ...

న్యూఢిల్లీ, జూన్ 23, (న్యూస్ పల్స్) ఇరాన్ పలు దేశాలకు షాకిస్తూ హర్మూజ్ జలసంధి మూసివేతకు నిర్ణయం తీసుకుంది. ఇజ్రాయెల్ తో ఉద్రిక్తతల సమయంలో అనవసరంగా అమెరికా జోక్యం చేసుకుంది. ఇరాన్ లోని మూడు అణుస్థావరాలపై అమెరికా బీ2 స్పిరిట్ బాంబులతో దాడులు చేసింది. దాంతో ప్రపంచ మార్కెట్ కు ఎంతో కీలకమైన హర్మూజ్ జలసందని మూసివేతకు ఇరాన్ పార్లమెంటు నిర్ణయం తీసుకుంది. ఇరాన్ పార్లమెంటు జల సంధి మూసివేతకు ఆమోదం తెలిపినట్లు రిపోర్టులు వస్తున్నాయి. ఇజ్రాయెల్ తో తమ ఉద్రిక్తతల సమయంలో అమెరికా జోక్యం చేసుకోవడంతో, ఇతర దేశాల మద్దతు కూడగట్టేందుకు ఇరాన్ పార్లమెంట్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇరాన్ ఈ నిర్ణయాన్ని ఎప్పుడు అమలు చేస్తుందా అని పలు దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.ఈ జలమార్గంలో షిప్పింగ్ లేన్లు చాలా ఇరుకైనవి. ప్రతి దిశలో కేవలం 3 కి.మీ వెడల్పు మాత్రమే ఉంటాయి. అందువల్ల హర్మూజ్ జలసంధిపై తరచుగా మూసివేస్తామనే ప్రకటనలు వస్తుంటాయి. ఇరాన్, అరేబియా సముద్రంలో ముసాండం ద్వీపకల్పం మధ్య ఉన్న అత్యంత ఇరుకైన జల సంధి హర్మూజ్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా అవసరమయ్యే ముడి చమురులో 20 శాతం రవాణా అవుతుంది. ఈ జలసంధి ద్వారా పలు దేశాలకు 2 కోట్ల బ్యారెళ్ల చమురు సరఫరా అవుతుంది.ఖతార్, ఇరాన్, సౌదీ అరేబియా, ఇరాక్, యుఎఇ, కువైట్ నుండి వచ్చే చమురు ఎగుమతుల్లో ఎక్కువ భాగం ఈ ఇరుకైన జలమార్గం ద్వారానే రవాణా అవుతుంది. గతంలో పశ్చిమ దేశాలు ప్రధానంగా అమెరికా, యూరప్ - పర్షియన్ గల్ఫ్ ఇంధన సరఫరాలో అంతరాయం ఏర్పడింది. ఇరాన్ పార్లమెంట్ తాజా నిర్ణయంతో చైనా, భారత్ లాంటి ఆసియా దేశాలు ఈ మూసివేత కారణంగా ఇబ్బందులు ఎదుర్కోనున్నాయి. భారతదేశానికి హర్మూజ్ జలసంధి చాలా ముఖ్యమైనది. మన దేశం దిగుమతి చేసుకుంటున్న మొత్తం దిగుమతి 5.5 మిలియన్ బ్యారెళ్లలో రోజుకు 2 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురు హర్మూజ్ జలసంధి ఇరుకైన జలమార్గం ద్వారానే రవాణా అవుతుంది. ఇదే సమయంలో భారత్ ప్రత్యామ్నాయ మార్గాలపై ఫోకస్ చేయనుందని మార్కెట్ విశ్లేషకులు తెలిపారు. రష్యా చమురు సూయజ్ కాలువ, కేప్ ఆఫ్ గుడ్ హోప్ లేదా పసిఫిక్ మహాసముద్రం ద్వారా ప్రవహించే హోర్ముజ్ జలసంధి ద్వారా వేరు చేయబడి ఉంటాయి. ప్రపంచంలోనే అతిపెద్ద ఇంధన సరఫరా మార్గం మూసివేయడంతో చమురు ధరలపై ప్రభావాన్ని చూపుతాయి. తాజా పరిణామాలు గమనిస్తే చమురు ధరలు బ్యారెల్‌కు వి80కి పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.భారత్ 90 శాతం ముడి చమురును విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటోంది. ప్రపంచ దేశాలకు ఈ జలసంధి ద్వారా 20 శాతం ముడి చమురు సరఫరా కాగా, భారత్ దిగుమతి చేసుకునే వాటాలో నలభై శాతం ఈ మార్గం ద్వారానే వస్తుంది. ప్రపంచ మార్కెట్ లో ఇది ప్రతికూల ప్రభావం చూపనుంది.

టెన్షన్ లేదన్న మంత్రి

భారత్ ఇంధన సరఫరా స్థిరంగా, సరిపడా ఉందని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రి హర్దీప్ సింగ్ పూరి పౌరులకు హామీ ఇచ్చారు. కీలకమైన ప్రపంచ చమురు షిప్పింగ్ మార్గమైన హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేసే చర్యను ప్రకటించిన తర్వాత పూరి ఈ ప్రకటన చేశారు. రెండు వారాలుగా మారుతున్న భౌగోళిక రాజకీయ పరిస్థితిని నిశితంగా భారత్ గమనిస్తోంది. ఇంధన దిగుమతులకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తోంది. చీ లో పెట్టిన ఒక పోస్ట్‌లో పూరి తెలిపారు. కొన్ని సంవత్సరాలుగా సరఫరాలను వైవిధ్యపరిచాం. సరఫరాలలో ఎక్కువ భాగం ఇప్పుడు హోర్ముజ్ జలసంధి ద్వారా రావడం లేదు" అని పూరి చీ లో రాశారు."చమురు మార్కెటింగ్ కంపెనీలకు వారాలకు సరిపడా సరఫరాలు ఉన్నాయి. అనేక మార్గాల నుంచి ఇంధన సరఫరాలు అవుతోంది. మా పౌరులకు ఇంధన కొరత లేకుండా అవసరమైన చర్యలు తీసుకుంటాము" అని ఆయన అన్నారు.ఆదివారం అణు స్థావరాలు - ఫోర్డో, నటాంజ్, ఇస్ఫహాన్‌లపై అమెరికా వైమానిక దాడుల తర్వాత హోర్ముజ్ జలసంధి మూసివేయడానికి ఇరాన్ పార్లమెంట్ ఆమోదించింది. హోర్ముజ్ జలసంధి, మధ్యప్రాచ్యం నుంచి వచ్చే చమురుకు ముఖ్యమైన రవాణా మార్గం. భారతదేశం మొత్తం దిగుమతి చేసుకునే 5.5 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురులో రోజుకు 2 మిలియన్ బ్యారెళ్ల (ఎజూట) ఈ మార్గం ద్వారా రవాణా అవుతుంది. అయితే, భారత్ భిన్నమైన వనరులు కలిగి ఉంది. రష్యన్ చమురు హోర్ముజ్ జలసంధి నుంచి కాకుండా సూయజ్ కాలువ, కేప్ ఆఫ్ గుడ్ హోప్ లేదా పసిఫిక్ మహాసముద్రం ద్వారా వస్తోంది. అమెరికా, పశ్చిమ ఆఫ్రికా, లాటిన్ అమెరికన్ ప్రవాహాలు కూడా బ్యాకప్ ఆప్షన్‌లుగా ఉన్నాయి. చమురు సంస్థలు సరిపడా సరఫరా కలిగి ఉంటూనే ఇంధన సరఫరాను పొందుతున్నాయి. జలసంధి మూసివేయడం వల్ల ప్రపంచంలోని చమురులో 20?25%, ప్రపంచ ఒఔఉ వాణిజ్యంలో 30% ప్రభావం పడుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. దీని వలన చమురు ధరలు బ్యారెల్‌కు వి200?వి300 వరకు పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా ప్రభావితం చేస్తుందని హెచ్చరిస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియన్‌తో 45 నిమిషాల పాటు ఫోన్‌లో మాట్లాడారు. ఇటీవలి ఉద్రిక్తతలపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. చర్చలు, దౌత్యం ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.

# కవితకు మద్దతుగా బీసీ సంఘం



హైదరాబాద్, జూన్ 23, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేస్తున్న బీసీ ఉద్యమానికి ఎంపీ ఆర్ కృష్ణయ్య సంపూర్ణ మద్దతు ప్రకటించారు. తెలంగాణ జాగృతి, యునైటెడ్ ఫూలే ఫ్రంట్ సంయుక్తంగా జూలై 17న తలపెట్టిన రైల్ రోకో కార్యక్రమంతో సహా ప్రతీ కార్యక్రమానికి తాము అండగా ఉంటామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య తెలిపారు. బీసీలంతా ఎమ్మెల్సీ కవిత ఉద్యమంలో భాగస్వాములు కావాలని కృష్ణయ్య పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం కల్పించడానికి అసెంబ్లీ పాస్ చేసిన బిల్లును ఆమోదించడం కోసం కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి పెంచడానికి చేపతుతున్న రైల్ రోకోకు మద్ధతివ్వాలని కవిత కోరారు. ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడుతూ... ఆర్ కృష్ణయ్య అనేక ప్రజాస్వామిక, సామాజిక ఉద్యమాలను నడిపించారని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు కోసం 2 సంవత్సరాలుగా పెద్ద ఎత్తున పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల (కోసం పోరాటం చేసిన దానికి ఫలితంగా 2 బిల్లులను అసెంబ్లీ ఆమోదించిందని ఆమె గుర్తు చేశారు.రాజ్యాంగంలోని 243(డీ) ప్రకారం ఒక జీవో ఇచ్చి 42 శాతం రిజర్వేషన్లు కల్పించే అవకాశం ఉన్నప్పటికీ తెలంగాణ ప్రభుత్వం ఆ పని చేయడం లేదు. పైగా ఆ నెపాన్ని మొత్తం రాష్ట్రపతి, కేంద్ర ప్రభుత్వంపై తోసేసి రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎన్నికల్లోకి వెళ్లే ప్లాన్ చేయడం దారుణం. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పట్ల ప్రేమను మాటల్లో వరకే పరిమితం చేసింది. అవసరమైన చర్యలను చేతల్లో చూపించడం లేదు. తెలంగాణ కేబినెట్ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని లీకులు ఇస్తున్నారు. కనుక ప్రజా వ్యతిరేక విధానాన్ని కలిసికట్టుగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచాలంటే ప్రజా ఉద్యమాలే మార్గంగా కనిపిస్తున్నాయి. అందుకే రైల్ రోకో చేపడుతున్నాం. ఔర్ ఏక్ ధక్కా... బీసీ బిల్లు పక్కా...' అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. బీసీ ఉద్యమ నేత, ఎంపీ ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ.... ఎమ్మెల్సీ కవిత బీసీలకు అండగా నిలచి ఉద్యమం చేస్తున్నారు. కనుక బీసీలంతా కవిత చేపట్టనున్న ఉద్యమంలో పెద్ద ఎత్తున భాగస్వాములై మద్ధతగా నిలవాలి. తరతరలాలుగా అన్యాయం జరుగుతున్న బీసీల కోసం కవిత పోరాటం అభినందనీయం. ఎమ్మెల్సీ కవిత ఉద్యమం ఎవరి కోసం చేస్తున్నారు ? మన కోసం కనుక ఆమె చేస్తున్న ఉద్యమానికి మనమంతా అండగా ఉండాలి. ఈ ఉద్యమాన్ని బీసీలు భుజాన ఎత్తుకోకపోతే రేపు మనకు భవిష్యత్తు లేదు" అన్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లను నిర్ణయించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగం ఇచ్చింది, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల దృష్టిని మళ్లీస్తోందని ఆర్ కృష్ణయ్య ఆరోపించారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న చిత్తశుద్ధి ఉంటే జీవో జారీ చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలు నిర్వహిస్తే బీసీలకు తీరని ద్రోహం చేసినట్లు అన్నారు. ఇలాగ పోరాటం చేయకపోతే భవిష్యత్తులో బీసీల రిజర్వేషన్లు తగ్గిపోయే అవకాశం సైతం ఉందని హెచ్చరించారు. రిజర్వేషన్లు పెంచకపోతే బీసీలు తెలంగాణ ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి, స్థానిక ఎన్నికలు జరపాలని, లేదంటే పెద్ద యుద్ధమే జరుగుతుందని ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు

## వైకాపా, టీడీపీ వర్గాల మధ్య ఘర్షణ

## పలువురికి గాయాలు

నెల్లూరు జిల్లా ముత్తుకూరులో వైసిపి, టిడిపి, వర్గాల మధ్య ఘర్షణ చెలరేగింది. ఇరువర్గాలు రెచ్చిపోయి కత్తులు,కర్రలు తో దాడులు చేసుకున్నాయి. ఘటనలో పలువురికి గాయాలయ్యాయి. వీరిలో తీవ్రంగా గాయపడిన టిడిపి నేత శ్యామ్ ని స్థానికులు ఆసుపత్రికి తరలించారు. శ్యామ్ రెడ్డిపై దాడి కేసులో నిందితులు పోలీసుల అదుపులో వున్నారు. ఈ నేపథ్యంలో గ్రామం లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ముత్తుకూరు పోలీసులు లెనిన్, సందీప్, దిలీప్ లను అరెస్ట్ చేసారు.

### ఆగివున్న లారీని ఢీకొన్న ఆర్టీసీ బస్సు

### పలువురికి గాయాలు

అనకాపల్లి నర్సీపట్నం నుండి వైజాగ్ వెళ్తున్న నాన్ స్టాప్ సూపర్ లగ్జరీ బస్సు ప్రమాదానికి గురయ్యింది. కసింకోట మండలం బయ్యవరం సమీపంలో ఆగి ఉన్న లారీని ఆర్టీసీ బస్సు ఢీకొంది. ఘటనలో పలువురు ప్రయాణికులకు చిన్న చిన్న గాయాలు అయ్యాయి. బస్సు డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. గాయపడ్డ వారిని అనకాపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

## పహల్గామ్ దాడి...
# కీలక సమాచారం సేకరించిన ఎన్ ఐఏ

హైదరాబాద్, జూన్ 23, యావత్ దేశాన్ని ఉలిక్కిపడేలా చేసిన పహల్గామ్ ఉగ్రదాడి కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ కీలక పురోగతి సాధించింది. ఉగ్రవాదులకు ఆశ్రయం ఇచ్చిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుంది. బట్‌కోట్‌కు చెందిన పర్వేజ్ అహ్మద్ జోథర్, పహల్గామ్‌కు చెందిన బషీర్ అహ్మద్ జోథర్‌లను అరెస్టు చేసినట్లు ఎన్ఐఏ ప్రకటించింది. వారిద్దరు ఉగ్రవాదులకు ఆశ్రయంతో పాటు ఆహారం అందించారని, ప్రయాణానికి కూడా సహాయం చేసినట్లు గుర్తించారు.యావత్ దేశాన్ని ఉలిక్కిపడేలా చేసిన పహల్గామ్ ఉగ్రదాడి కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ కీలక పురోగతి సాధించింది. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఏప్రిల్ 22న జరిగిన దాడికి పాల్పడిన ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించారనే ఆరోపణలపై జాతీయ దర్యాప్తు సంస్థ ఇద్దరు స్థానికులను అరెస్టు చేసింది. బట్‌కోట్‌కు చెందిన పర్వేజ్ అహ్మద్ జోథర్, పహల్గామ్‌కు చెందిన బషీర్ అహ్మద్ జోథర్‌లను అరెస్టు చేసినట్లు ఎన్ఐఏ ప్రకటించింది. వారిద్దరు ఉగ్రవాదులకు ఆశ్రయంతో పాటు ఆహారం అందించారని, ప్రయాణానికి కూడా సహాయం చేసినట్లు గుర్తించారు.పహల్గామ్ దాడిలో ఇరవై ఆరు మంది మరణించగా, మరో 16 మంది గాయపడ్డారు. మే 7న, భారతదేశం ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించింది, పాకిస్తాన్ తోపాటు పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలను ధ్వంసం చేసింది. ఆ తర్వాత రెండు దేశాల మధ్య మూడు రోజుల సైనిక ఘర్షణ జరిగింది. ఈ నేపథ్యంలోనే పహల్గామ్ దాడికి పాల్పడ్డ టెర్రరిస్టులకు షెల్టర్ ఇచ్చినట్లు నిందితులు అంగీకరించారు. అటాక్ చేసిన ముగ్గురు టెర్రరిస్టుల పేర్లను కూడా అధికారులకు తెలిపారు. ఇద్దరు కలిసి ముగ్గురు టెర్రరిస్టులకు ఆశ్రయం ఇవ్వటమే కాకుండా దాడికి రోడ్ మ్యాప్ వేసి ఇచ్చినట్లు ఎన్ఐఏ నిర్ధారించింది. దాడి చేసిన వారికి లష్కరే తోయిబాతో సంబంధాలు ఉన్నట్లు ఎన్ఐఏ నిర్ధారించింది. 1967 నాటి చట్టవిరుద్ధ కార్యకలాపాల (నివారణ) చట్టంలోని సెక్షన్ 19 కింద వీరిద్దరినీ అరెస్టు చేసిన ఔఎం కేసును మరింత దర్యాప్తు చేస్తోంది. ఈ కేసులో మరిన్ని దర్యాప్తులు కొనసాగుతున్నాయని ఎన్ఐఏ ప్రతినిధి తెలిపారు.దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించిన ఈ దారుణ మారణకాండలో పాల్గొన్న ఉగ్రవాదుల జాడ కనిపెట్టేందుకు నిఘా వర్గాలు ప్రయత్నిస్తూనే ఉన్నాయి.

ఇప్పటికే పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత దేశంలో అనేక చోట్ల పాకిస్థాన్‌కు ఏజెంట్లుగా పనిచేసిన చాలా మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. మన భారతదేశంలో ఉంటూ పాక్ కోసం పనిచేసిన ప్రముఖ యూట్యూబర్లను కూడా అదుపులోకి తీసుకున్నారు. ఇప్పుడు దాడికి కారకులైన ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించి అమానుష చర్యలకు సహకరించిన ఈ ఇద్దరిని విచారిస్తే.. మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని ఎన్ఐఏ అంచనా వేస్తుంది.

# అక్కడ వానలే..వానలు

నిజామాబాద్, జూన్ 23, మిన్ను కురిస్తేనే మన్ను పండుతుంది. మొన్న పండితేనే నోట్లోకి ఐదు వేళ్ళూ వెళతాయి. లేకుంటే అంతే సంగతులు.. మనదేశమే కాదు.. ప్రపంచం మొత్తం మీదే పరిస్థితి. వర్షం కురిస్తేనే పంటలు పండుతాయి. పంటలు పండితేనే భూమ్మీద మనిషి మనుగడ కొనసాగుతుంది. వర్షాలు కురువని నాడు.. ఆ పంటలు పండని నాడు.. మనిషి మనుగడ ముగిసిపోతుంది.ఈ ఏడాది వర్షాలు బాగా కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. మే చివరి వారం లోనే నైరుతి రుతుపవనాలు ప్రవేశిస్తాయని.. బంగాళాఖాతంలో అల్పపీడనాలు, వాయుగుండాలు ఏర్పడతాయని.. తద్వారా వర్షాలు విస్తారంగా కురుస్తాయని వాతావరణ శాఖ నిపుణులు వెల్లడించారు. మే చివరి వారంలో నైరుతి రుతుపవనాలు దేశంలోకి ప్రవేశించాయి. అడపాదడప వర్షాలు కూడా కురిసాయి. దీంతో రైతులు దుక్కులు దున్నారు. విత్తనాలు కూడా విత్తారు. సాగు పనులు చేపట్టేందుకు ముమ్మరంగా ప్రయత్నాలు చేశారు. ఈ క్రమంలోనే మందు మురిపించిన వర్షాలు ఆ తర్వాత ముఖం చాటేసాయి. ఫలితంగా నిండు వాన కాలంలో రెండో ఎండాకాలం మాదిరిగా సూర్యుడి రెచ్చిపోతున్నాడు. బీభత్సంగా ఎండకాస్తూ జనాలకు చుక్కలు చూపిస్తున్నాడు. దీంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఎండకు తీవ్ర ఉక్కపోత కూడా కారణం కావడంతో పగటిపూట కాదు రాత్రిపూట కూడా ప్రజలు నరకం చూస్తున్నారు. కంటినిండా కునుకు కూడా కరువు కావడంతో ఇబ్బంది పడుతున్నారు.ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో పరిస్థితి దారుణంగా ఉంది. వర్షాలు లేకపోవడంతో విత్తిన విత్తనాలు మొలకెత్తలేదు. మొలకెత్తిన మొలకలు మాడిపోతున్నాయి. వాటిని కాపాడుకునేందుకు రైతులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఉన్న వనరులతో నీటి తడులు ఇస్తున్నారు. ఇక కొన్ని ప్రాంతాల్లో అయితే రైతులు వాన దేవుడికి పూజలు చేస్తున్నారు. కప్పతల్లి ఆట ఆడుతూ వరుణుడు కరుణించాలని కోరుతున్నారు. వరద పాశం నాకుతూ వర్షాలు కురవాలని దేవుడికి మొక్కుతున్నారు.. తెలంగాణలోని ఓ ప్రాంతంలో రైతులు కప్పతల్లి ఆట ఆడారు. రోకలిని ఇద్దరు వ్యక్తులు మోస్తూ.. మధ్యలో ఒక వస్త్రంలో కప్పను కట్టారు. ఆ కప్ప మీద నీళు చల్లుతూ ఊరంతా ప్రదర్శన చేశారు. డప్పులు కొట్టుకుంటూ వర్షాలు కురవాలని పూజలు చేశారు. అయితే వాతావరణ శాఖ అంచనా ప్రకారం జూలై మొదటి వారం దాకా వర్షాలు కురిసే అవకాశం లేదని తెలుస్తోంది. ఋతుపవనాల విస్తరణలో మందగమనం వల్లే ఇలాంటి పరిస్థితి చోటుచేసుకుందని వాతావరణ శాఖ నిపుణులు చెబుతున్నారు. బంగాళాఖాతంలో అల్పపీడనం లేదా వాయుగుండం లేదా ఉపరితల ద్రోణి ఏర్పడితేనే పరిస్థితి మెరుగవుతుందని వారు అంటున్నారు. అయితే కప్పతల్లి ఆట ఆడటం వల్ల వర్షాలు కురుస్తాయని గ్రామస్తులు నమ్ముతారు. వరద పాశం నాకినా కూడా వర్షాలు కురుస్తాయని భావిస్తుంటారు. వర్షాకాలంలో వర్షాలు కురియకపోతే రైతులు ఇలాంటి పనులు చేస్తుంటారు.. అయితే ఇవి చేస్తే వర్షాలు పడతాయని రైతులు భావిస్తుంటే.. వీటికి వర్షాలకు ఏంటి సంబంధం అని కొంతమంది ప్రశ్నిస్తుంటారు. అయినప్పటికీ వారి నమ్మకం ఆధారంగానే రైతులు ముందుకు సాగుతుంటారు.

# కేశవ్ రావు గాయబ్...?



హైదరాబాద్, జూన్ 23, మాజీ రాజ్యసభ సభ్యుడు కె. కేశవరావు కాంగ్రెస్ లో ఉన్నారా? లేరా? కేవలం కుమార్తె పదవి కోసమే ఆయన పార్టీ మారినట్లు కనపడుతుంది. ఉన్న రాజ్యసభ పదవి పోయింది. ఏదో కేబినెట్ హోదా పదవి ఇచ్చారు కానీ కేకే కు బీఆర్ఎస్ లో ఉన్నంత ప్రాధాన్యత లేదని స్పష్టంగా అర్థమయింది. కేవలం తన కుమార్తె మేయర్ పదవిని నిలబెట్టుకోవడం కోసమే కేకే పార్టీ మారినట్లు అర్థమవుతుంది. ఆయనకు ఈ వయసులో కావాల్సింది తనకు పదవులు కాదు. తన వారసులు రాజకీయంగా నిలదొక్కుకోవడమే. అందుకే రాజ్యసభ చాలా రోజులు పదవీ కాలం ఉన్నప్పటికీ రాజీనామా చేశారు. తర్వాత ఇప్పుడు కేకే కామ్ గానే ఉన్నారు. కుమార్తె మేయర్ పదవి మాత్రం క్షేమంగా ఉండటం ఒకరకంగా ఊరటఅయినప్పటికీ ఆయన చేసిన పని సరైనదేనా? అన్నది చర్చనీయాంశమైంది. జర్నలిస్టుగా ఉన్న కే కేశవరావు తర్వాత రాజకీయాల్లోకి వచ్చారు. ఆయన రాజకీయ ప్రస్థానం కాంగ్రెస్ లోనే ఎక్కువ కాలం గడిచింది. అనేక పదవులు కూడా పొందారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ, తర్వాత కొత్త రాష్ట్రం ఏర్పాటయిన తర్వాత కూడా సామాజికవర్గం కోణంలో ఆయనకు రాజకీయంగా నాడు కాంగ్రెస్, ఆ తర్వాత బీఆర్ఎస్ లో మంచి ప్రిఫెరెన్స్ ఇచ్చారు. అయితే రాష్ట్ర విభజన తర్వాత కేకే బీఆర్ఎస్ లో చేరి కేసీఆర్ కు దగ్గరయ్యారు. . కేసీఆర్ కూడా కేకేకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. పార్టీలో ఉన్నతమైన స్థానాన్ని కల్పించారు. పార్టీలో కీలక పదవి అప్పగించడమే కాకుండా ముఖ్యమైన విషయాలను కేకేకు కేసీఆర్ అప్పగించేవారు. దీంతో పాటు పదేళ్ల పాటు బీఆర్ఎస్ లో ఉన్న కె. కేశవరావు రెండు సార్లు రాజ్యసభ స్థానాన్ని దక్కించుకున్నారు. కేసీఆర్ కు అత్యంత సన్నిహితుడిగా మెలిగారు. మ్యానిఫేస్టో కమిటీ నుంచి పార్టీలో ప్రధాన బాధ్యతలను కూడా కేశవరావుకు కేసీఆర్ అప్పగించారు. పార్టీలో సెక్రటరీ జనరల్ ను చేశారు. రాజ్యసభలో బీఆర్ఎస్ పక్ష నేతగా కూడా వ్యవహరించారు. అలా అన్ని రకాలుగా కేసీఆర్ కేకేను అందలం ఎక్కించారు. అంతేకాదు జీహెచ్ఎంసీ ఎన్నికలు జరిగితే ఆయన కుమార్తె విజయలక్ష్మికి మేయర్ గా నియమించారు. అలాంటి కేశవరావు బీఆర్ఎస్ అధికారం కోల్పోయిన వెంటనే జెండా మార్చేశారు. కారణం ఏదీ చెప్పకపోయినా, చెప్పలేనంత కారణాలు లేకపోయినా తప్పనిసరి పరిస్థితుల్లోనే కే కేశవరావు పార్టీ మారినట్లు నాడు స్పష్టంగా అర్థమయింది. ఎందుకంటే రాజ్యసభ పదవికి రాజీనామా చేసి పార్టీ మారాల్సిన అవసరం లేదు. కానీ కుమార్తె మేయర్ పదవి కోసమేనని అందరికీ అర్థమయింది. రాజ్యసభ పదవిని త్యాగం చేసినందుకు గాను కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా కె.కేశవరావను ప్రభుత్వం నియమించింది. కేకేకు కేబినెట్ హోదాను కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే రాజీనామా చేసిన రెండు రోజుల్లోనే కె.కేశవరావును నామినేటెడ్ పోస్టులో ప్రభుత్వం నియమించింది. కానీ కేకే పార్టీలో చేరిన నాటి నుంచి పెద్దగా యాక్టివ్ గా పార్టీలో కనిపించడం లేదు. అస్సలు కాంగ్రెస్ లో కేకే ఉన్నారా? అన్న అనుమానం కూడా కలుగుతుంది. గతంలో కాంగ్రెస్ లో ఉన్నప్పుడు తరచూ మీడియా ముందు కనిపించే కే కేశవరావు అసలు కెమెరాలవైపు కూడా చూడటం లేదు. ఆయన అనుకున్న లక్ష్యం కుమార్తె పదవిని కాపాడుకోవడమే. అది మాత్రం నెరవేరింది. కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం ఆయనను గుర్తించడం లేదన్నది వాస్తవం. ఇటీవల కేసీఆర్ ను పొగుడుతూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఎటు వైపు తీసుకెళతాయన్న చర్చ జరుగుతుంది

# కొంప ముంచుతున్న గ్రూప్ రాజకీయాలు

వరంగల్, జూన్ 23, కడియం శ్రీహరి అనుచరుల ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతున్నదని.. వారు ఏకంగా ప్రభుత్వ భూములను ఆక్రమించి విక్రయిస్తున్నారని ఆరోపించారు.

రాజయ్య ఆరోపణల తర్వాత గులాబీ పార్టీకి అనుకూలంగా పనిచేసే సోషల్ మీడియా హ్యాండిల్స్ లో జనగామ జిల్లాలోని స్టేషన్ ఘన్ పూర్ శాసనసభ్యుడు కడియం శ్రీహరి అనుచరులు ప్రభుత్వ భూమి కబ్జాకు పాల్పడ్డారని.. ఘన్ పూర్ ప్రాంతంలోని శివుని పెల్లి పరిధిలో సర్వే నెంబర్ లోని 46 లో ఉన్న 34 ఎకరాల భూమిని కడియం శ్రీహరి అనుచరులు కబ్జా చేశారని ఇటీవల మాజీ ఎమ్మెల్యే రాజయ్య ఆరోపించారు. అంతేకాదు అధికారులకు సమాచారం కూడా అందించారురాజయ్య ఈ భూ వ్యవహారంపై విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. కడియం శ్రీహరి అనుచరుల ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతున్నదని.. వారు ఏకంగా ప్రభుత్వ భూములను ఆక్రమించి విక్రయిస్తున్నారని ఆరోపించారు. రాజయ్య ఆరోపణల తర్వాత గులాబీ పార్టీకి అనుకూలంగా పనిచేసే సోషల్ మీడియా హ్యాండిల్స్ లో కడియం శ్రీహరి అనుచరుల భూ బాగోతంపై ఆధారాలతో సహా ప్రచారం చేశారు. అయితే ఈ వ్యవహారంపై ప్రభుత్వం తీవ్రంగా దృష్టి సారించింది.. వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ కావడంతో.. ఆదివారం రెవెన్యూ ఇన్స్పెక్టర్ సతీష్, సర్వేయర్ నరేష్ క్షేత్రస్థాయికి వెళ్లారు. సర్వే నెంబర్ 46 లో కబ్జాకు గురైన భూమిని స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా కడియం శ్రీహరి అనుచరులుగా చెబుతున్న వ్యక్తులు ఏర్పాటుచేసిన రాతి స్తంభాలను తొలగించారు..

ఆ తర్వాత హద్దులను రెవెన్యూ ఇన్స్పెక్టర్ సతీష్, సర్వేయర్ నరేష్ పరిశీలించారు. ఈ సమయంలో కొంతమంది స్థిరాస్తి వ్యాపారులు అక్కడికి చేరుకున్నారు. అధికారులను నిలువరించే ప్రయత్నం చేశారు. అయితే వారు ఏమాత్రం తగ్గకుండా ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నట్టు తెలుస్తోంది..ఇటీవల కాలంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో గ్రూప్ రాజకీయాలు పెరిగిపోయాయి. ముఖ్యంగా దేవాదాయ శాఖ మంత్రి సురేఖ భర్త, మాజీ ఎమ్మెల్యే కొండా మురళి కొంతమంది ఎమ్మెల్యేలపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అందులో కడియం శ్రీహరి కూడా ఉన్నారు. కడియం శ్రీవారి పై మురళి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అక్రమాలకు పాల్పడుతున్నాడని, అన్యాయాలు చేస్తున్నాడని ఆయనపై విమర్శలు చేశారు. ఈ విమర్శలు చేసిన రెండు రోజుల్లోనే కడియం శ్రీహరి అనుచరుల భూ వ్యవహారం వెలుగులోకి రావడం విశేషం. అంతేకాదు ఈ భూమిని స్వాధీనం చేసుకోవాలని రెవెన్యూ అధికారులపై ప్రభుత్వం నుంచి ఒత్తిడి రావడం విశేషం.

అయితే వీటి వెనుక బలమైన శక్తి ఉందని.. అందువల్లే కడియం శ్రీహరి అనుచరుల వ్యవహారాలు వెలుగులోకి వచ్చాయని స్థానికులు చర్చించుకుంటున్నారు. అయితే ఈ సంఘటన తర్వాత కడియం శ్రీహరి ఎలా స్పందిస్తారు? ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు? అనే ప్రశ్నలకు సమాధానం లభించాల్సి ఉంది. ఒకవేళ అది ప్రభుత్వ భూమి అయితే.. ఆ స్థాయిలో కబ్జా చేస్తుంటే అధికారులు ఇన్ని రోజులపాటు ఏం చేస్తున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. మీడియాలో వెలుగులోకి వచ్చిన తర్వాత ఇప్పుడు ఆగమేఘాల మీద చర్యలు తీసుకోవడం ఏంటని స్థానికులు మండిపడుతున్నారు.

# డబ్బులతో ఛైర్మన్ పరార్...

అదిలాబాద్, జూన్ 23, అది తెలంగాణ రాష్ట్రంలోని మంచిర్యాల.. ఆ ప్రాంతంలో మహేందర్ రెడ్డి అనే వ్యక్తి ప్రతిభ జూనియర్ కాలేజీ ని నిర్వహిస్తున్నాడు. మొదట్లో ఈ కాలేజీలో చదివిన విద్యార్థులకు మంచిర్యాంకులు రావడంతో.. గుర్తింపు సంపాదించుకుంది. అప్పటిదాకా మంచివాడిగా.. కాలేజీ ఛైర్మన్ గా కనిపించిన మహేందర్ రెడ్డి.. ఒక్కసారిగా తన అసలు రూపాన్ని చూపించడం మొదలుపెట్టాడు. కాలేజీ పేరు చెప్పి తెలిసిన వాళ్ళ దగ్గర అప్పులు చేయడం మొదలుపెట్టాడు. ఆ తర్వాత వాటిని ఇవ్వకుండా అలానే కాలయాపన చేశాడు. వచ్చిన డబ్బులను ఇతర మార్గాల్లో పెట్టుబడిగా పెట్టాడు. అవి కాస్త వచ్చే మార్గం లేకపోవడం.. అప్పులు తెచ్చిన దగ్గర ఒత్తిడి పెరిగిపోవడంతో మహేందర్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నాడు. రాత్రికి రాత్రే జెండా ఎత్తేశాడు.అప్పులు ఇచ్చిన వారికి డబ్బులు చెల్లించకుండా.. తన కాలేజీని మధ్యవర్తుల సహాయంతో అమ్మాలని మహేందర్ రెడ్డి నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది. విద్యార్థులకు కూడా సర్టిఫికెట్లను మధ్యవర్తుల ద్వారానే అందించాలని భావించినట్టు సమాచారం. అందువల్లే అతడు కొంతమంది మధ్యవర్తులను నియమించుకొని ఈ తతంగాన్ని చేపట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడు. అయితే ఈ విషయాన్ని తెలుసుకున్న అప్పులు ఇచ్చినవారు ఆందోళనకు దిగారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా మహేందర్ రెడ్డి నిర్వాకం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పైగా విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వడానికి డబ్బులు అడుగుతున్నట్టు సమాచారం. అయితే ఈ విషయం కాస్త పోలీసుల దాకా వెళ్ళింది. పోలీసులు మధ్యవర్తులను అదుపులోకి తీసుకున్నారు. మహేందర్ రెడ్డి ఆచూకీ ఎక్కడ ఉందో తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు.విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి.. వారిని సన్మార్గంలో పెట్టాల్సిన ఛైర్మన్ ఇలా దారి తప్పడం పట్ల విద్యార్థి సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యను వ్యాపారంగా మార్చేసి.. అడ్డగోలుగా అప్పులు తెచ్చి.. చివరికి విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్న మహేందర్ రెడ్డి పై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.. మహేందర్ రెడ్డి తొలి రోజుల్లో కాలేజీ నిర్వహణ సక్రమంగానే చేపట్టారని.. ఆ తర్వాతే డబ్బు మీద మోజుతో అడ్డగోలు వ్యవహారాలకు పాల్పడ్డారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అప్పులు తెచ్చి.. వాటిని ఇతర మార్గాల్లో పెట్టుబడులుగా పెట్టారని.. అవి తిరిగి వచ్చే అవకాశం లేకపోవడంతో కాలేజీని మొత్తం ఎత్తివేసారని.. రాత్రికి రాత్రే బోర్డు తిప్పేసారని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా పోలీసులు మహేందర్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని.. విద్యార్థులకు న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు. కాలేజీ భవనం విక్రయించి అప్పులు ఇచ్చిన వారికి తిరిగి డబ్బులు చెల్లించే విధంగా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు

# రైతు భరోసా రాజకీయం

హైదరాబాద్, జూన్ 23, తెలంగాణలో రైతు భరోసా (పూర్వం రైతు బంధు) పథకం చుట్టూ రాజకీయ వివాదం రగులుతోంది. ఇటీవలే రైతు భరోసా డబ్బులను రేవంత్ సర్కార్ విడుదల చేసింది. అయితే నాలుగు ఎకరాలలోపు రైతుల ఖాతాల్లో జమయ్యాయి. కానీ మిగతా రైతులకు ఇస్తారా లేదా అన్నది స్పష్టత లేదు. గతంలో కూడా ఐదెకరాలకే రైతు భరోసా ఇచ్చింది. దీంతో ప్రతిపక్ష బీఆర్ఎస్ ప్రభుత్వం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తోంది.రైతు భరోసా కొందరికే ఇవ్వడంపై బీఆర్ఎస్ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి.. అందరికీ ఇస్తామని ప్రకటించి.. ఇప్పుడు కొందరికే చెల్లించడం ఏంటని ప్రశ్నిస్తోంది. తాజాగా మాజీ మంత్రి హరీశ్‌రావు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని, రైతు భరోసా నిధుల విడుదలలో జాప్యం జరిగితే రెండు లక్షల మంది రైతులతో ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్)పై ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో కీలక చర్చనీయాంశంగా మారాయిరైతు భరోసా పథకం తెలంగాణ రైతులకు పంట పెట్టుబడి సాయంగా కీలక పాత్ర పోషిస్తుంది. ఈ పథకం కింద ఎకరాకు రూ.6 వేల చొప్పున సంవత్సరానికి రూ.12 వేలు అందజేస్తామని రేవంత్ సర్కార్ ప్రకటించింది. అయితే, ఓఆర్ఆర్ లోపల ఉన్న రైతులకు ఈ సాయం అందకపోవడంపై హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నిధులు అందకపోతే రైతుల జీవనోపాధి ప్రశ్నార్థకమవుతుందని, ప్రభుత్వం ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తోందని ఆయన ఆరోపించారు.హరీశ్‌రావు చేసిన “రెండు లక్షల రైతులతో ఓఆర్ఆర్‌పై కూర్చుంటాం” అనే వ్యాఖ్య రాజకీయంగా గమనార్హం. ఇది ఒకవైపు రైతుల సమస్యలపై ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయడానికి, మరోవైపు రాష్ట్రంలో బీఆర్ఎస్ రాజకీయ ఉనికిని చాటుకోవడానికి ఉద్దేశించిన వ్యూహంగా కనిపిస్తుంది. ఓఆర్ఆర్ హైదరాబాద్ ఆర్థిక కేంద్రంగా ఉండటంతో, అక్కడ ఆందోళన రాష్ట్రవ్యాప్త దృష్టిని ఆకర్షిస్తుంది. ఈ హెచ్చరిక రైతుల మద్దతును సమీకరించే ప్రయత్నంగా భావించవచ్చు.రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం రూ.1.01 లక్షల కోట్లు ఖర్చు చేసినట్లు పేర్కొంది. రైతు భరోసా నిధులను 41.25 లక్షల మంది రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు ప్రకటించింది. అయితే, ఓఆర్ఆర్ లోపల ఉన్న రైతులకు నిధులు అందకపోవడంపై ప్రభుత్వం నుంచి స్పష్టమైన సమాధానం రాలేదు. ఈ నేపథ్యంలో, హరీశ్‌రావు విమర్శలు ప్రభుత్వాన్ని రక్షణాత్మక స్థితిలో నిలిపాయి.ఓఆర్ఆర్ లోపల ఉన్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు కేవలం రైతు భరోసా నిధులకు పరిమితం కాదు. ఈ ప్రాంతంలో భూములు రియల్ ఎస్టేట్, పారిశ్రామిక అభివృద్ధికి ఉపయోగపడుతుండటంతో, రైతుల భూములు కోల్పోయే ప్రమాదం ఉంది. రైతు భరోసా నిధులు అందకపోవడం వారి ఆర్థిక స్థిరత్వాన్ని మరింత దెబ్బతీస్తుంది. ఈ సమస్యలను పరిష్కరించకపోతే, హరీశ్‌రావు హెచ్చరించినట్లు భారీ ఆందోళనలు తప్పవు.ఈ వివాదం రైతుల సమస్యలను రాజకీయ కేంద్ర బిందువుగా మార్చింది. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య రాజకీయ యుద్ధం రైతుల మద్దతు కోసం జరుగుతున్న పోటీని సూచిస్తుంది.

హరీశ్‌రావు ఆందోళన హెచ్చరిక రైతులలో ఆగ్రహాన్ని రగిలించే అవకాశం ఉంది. అదే సమయంలో ప్రభుత్వం తన విధానాలను సమర్థించుకోవలసిన ఒత్తిడి ఎదుర్కొంటుంది. ఈ పరిస్థితి రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపును తీసుకురావచ్చు.

## మత్తుకు దూరంగా ఉండండి జీవితాలను పాడు చేసుకోవద్దు
### ప్రజలను చైతన్య పరుస్తూ ర్యాలీ నిర్వహించిన ఏసీపీ స్రవంతి రాయ్, సీఐ లక్ష్మీనారాయణ



విజయవాడ మధ్య నియోజకవర్గం, జూన్ 23. మత్తు పదార్థాలు సేవిస్తే వారి జీవితాలు విషాదాంతం అవుతాయని ఏసీపీ స్రవంతి రాయ్ పేర్కొన్నారు.విజయవాడ సత్యనారాయణ పురం పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం ఉదయం మాదకద్రవ్యాల వినియోగించడంపై వచ్చే దుష్ప్రభావాలు పై ప్రజలు చైతన్యవంతులు కావాలని ఏ సి పి స్రవంతి రాయ్, సీఐ లక్ష్మీనారాయణ పేర్కొంటూ అవగాహన ర్యాలీ నిర్వహించారు.మత్తు పదార్థాలు సేవిస్తే వారి జీవితాలు పూర్తిగా నాశనం అవుతాయని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రజలకు వివరిస్తూ నిర్వహించిన ఈ ర్యాలీలో నవజీవన్ బాలికలు, బాలురు పలు స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు, సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్ పోలీస్ అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్ కి ఘన స్వాగతం

బాపట్ల జిల్లాలో మంత్రి లోకేష్ కు పార్టీ శ్రేణులు అడుగడుగునా స్వాగతం పలికాయి. జె.పంగులూరు, ఆరికట్లవారిపాలెం, గంగవరం గ్రామాల్లో మంత్రి లోకేష్ కు జననీరాజనం పట్టారు. పుష్పగుచ్ఛాలు, పూలమాలలతో మంత్రి లోకేష్ కు పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికాయి. ప్లకార్డులు, ఫ్లెక్సీలతో పాటు బాణసంచా కాల్చుతూ సంబరాలు చేసారు. మహిళలు కుడా మంత్రి నారా లోకేష్ రాకను పురస్కరించుకుని దారిపొడవునా ఘనస్వాగతం పలికారు. మంత్రి ప్రతిఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు..

# భూ సమస్యలపై 8 లక్షలకుపైగా దరఖాస్తులు

హైదరాబాద్, జూన్ 23, రాష్ట్రంలో తలపెట్టిన రెవెన్యూ సదస్సులు ముగిశాయి. భూ సమస్యలపై 8 లక్షలకుపైగా దరఖాస్తులు అందాయి. 3 దశల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో భారీగా అప్లికేషన్లు వచ్చాయి. సమస్యల పరిష్కారానికి ఆగస్టు 15వ తేదీని డెడ్ లైన్ గా నిర్ణయించారు.రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు భారీగా వెల్లువెత్తాయి. కొత్త రెవెన్యూ చట్టం భూభారతి అమల్లోకి వచ్చాక తెలంగాణ సర్కార్? చేపట్టిన మూడు విడతల సదస్సుల్లో 8 లక్షలకుపైగా దరఖాస్తులు అందాయి. ఏప్రిల్ 17 నుంచి 30 వరకు నాలుగు మండలాల్లో ముందుగా రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఆ తర్వాత రెండో దశ కింద మరో 28 మండలాల్లో దరఖాస్తులను స్వీకరించారు. మూడో విడతగా మిగిలిన మండలాల్లో నిర్వహించారు.

రాష్ట్రంలో రెవెన్యూ సదస్సులు - ముఖ్య వివరాలు..

ఏప్రిల్ 14వ తేదీన భూ భారతి చట్టాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఆరోజు నుంచే రెవెన్యూ వ్యవస్థలో కీలక మార్పులకు శ్రీకారం చుట్టారు.

ఈ చట్టాన్ని దశల వారీగా అమలులోకి తీసుకువచ్చారు. మొదటి దశలో ఏప్రిల్ 17 నుంచి 30వ తేదీ వరకు 4మండలాల్లో నిర్వహించిన 72 రెవెన్యూ సదస్సుల్లో 12వేల దరఖాస్తులు అందాయి.

ఆ తర్వాత రెండవ దశలో మే 5వ తేదీ నుంచి 28 మండలాల్లో నిర్వహించిన 414 సదస్సుల్లో 46 వేల దరఖాస్తులు అందాయి. సాదాబైనామాల అంశం మినహా సుమారు 60 శాతంపైగా సమస్యలకు పరిష్కారం చూపారు.

జూన్ 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు 561 మండలాల్లో 10,239 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ సదస్సుల్లో భూ సమస్యలకు సంబంధించి 8 లక్షలకుపైగా దరఖాస్తులు వచ్చాయి.

మొత్తంగా మూడు విడతల్లో 593 మండలాల్లో 10,725 రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఇందులో 8.58 లక్షల దరఖాస్తులు వచ్చాయని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరించారు.

అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 67 వేలు, భద్రాద్రి కొత్తగూడెం 61వేలు, వరంగల్ 54 వేలు, జయశంకర్ భూపాలపల్లి 48వేలు, నల్గొండ 42 వేల దరఖాస్తులు అందాయి.

రెవెన్యూ సదస్సులకు ముందురోజే ఆయా గ్రామాల్లో రైతులకు ఉచితంగా దరఖాస్తులను పంపిణీ చేశారు. స్వీకరించిన వాటికి రశీదులను అందజేశారు.

వచ్చిన దరఖాస్తుల్లో ఇప్పటివరకు 3.27 లక్షల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. మిగిలిన వాటిని కూడా త్వరితగతిన నమోదు చేయాలని మంత్రి పొంగులేటి అధికారులను ఆదేశించారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక - ప్రధాన పార్టీల కసరత్తు...!

హైదరాబాద్, జూన్ 23, రాష్ట్రంలో మరోసారి ఉపఎన్నిక రాబోతుంది. ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మృతి చెందటంతో?.జూబ్లీహిల్స్ స్థానానికి బైపోల్ రానుంది. అయితే ఈ స్థానాన్ని తిరిగి నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ చూస్తుండగా? మరోవైపు కాంగ్రెస్, బీజేపీలు కూడా పాగా వేసే దిశగా కసరత్తు చేసే పనిలో పడుతున్నాయి.రాష్ట్రంలో మరోసారి ఉపఎన్నిక రాబోతుంది.

ఇప్పటికే రాజకీయాలు రసవత్తరంగా సాగుతుండగా.. ఈ బైపోల్ తో మరో లెవల్ కి వెళ్లే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. కాంగ్రెస్ సర్కార్ పై తీవ్రస్థాయిలో వ్యతిరేకత ఉందని బీఆర్ఎస్ చెబుతుంటే? అలాంటి పరిస్థితే లేదంటోంది కాంగ్రెస్. ఇదే టైమ్ లో కాంగ్రెస్, బీఆర్ఎస్ లను టార్గెట్ చేస్తూ బీజేపీ నేతలు వాయిస్ పెంచుతున్నారు. ఇలాంటి పరిస్థితుల మధ్య గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎవరు పైచేయి సాధిస్తారనేది ఆసక్తికరంగా మారింది.2023 అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో బీఆర్ఎస్ సత్తా చాటిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి మాగంటి గోపినాథ్ విజయం సాధించారు. అయితే అనారోగ్యంతో ఆయన ఇటీవలే మృతి చెందారు. దీంతో ఈస్థానానికి ఉపఎన్నిక రావటం ఖాయమైపోయింది. రాబోయే రోజుల్లో ఎన్నికలు జరిపేందుకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంటుంది.జూబ్లీహిల్స్ స్థానానికి ఉపఎన్నిక రానున్న నేపథ్యంలో? ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలు పోరుకు సిద్ధమయ్యే పనిలో పడుతున్నాయి. ముఖ్యంగా ఈ సిట్టింగ్ సీటును కాపాడుకోవటం బీఆర్ఎస్ పార్టీకి అతిపెద్ద సవాల్ గా మారనుంది. ఇందుకోసం ఆ పార్టీ అధినాయకత్వం? అప్పుడే కసరత్తు మొదలుపెట్టినట్లు తెలుస్తోంది. మాగంటి గోపినాథ్ భార్యకు టికెట్ ఇవ్వటమా..? లేక మరో నాయకుడిని తెరపైకి తీసుకురావటమా అనే విషయంపై మల్లగుల్లాలు పడుతోంది. పీజేఆర్ కుమారుడైన విష్ణువర్ధన్ రెడ్డితో పాటు రావుల శ్రీధర్ రెడ్డి పేర్లు కూడా తెరపైకి వస్తున్నాయి. అన్ని కోణాల్లో పరిశీలించి? అభ్యర్థి విషయంలో నిర్ణయం తీసుకోవాలని ఆ పార్టీ అధినాయకత్వం భావిస్తోంది.

ఇక అధికార కాంగ్రెస్ పార్టీలోని పలువురు నేతలు అప్పుడే ఉపఎన్నికపై రియాక్ట్ అవుతున్నారు. మొన్నటి ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన? అజహరుద్దీన్ మరోసారి బరిలో నిలిచే అవకాశం ఉంది. ఇదే విషయంపై తాజాగా మాట్లాడిన ఆయన? రానున్న ఉప ఎన్నికలో పార్టీ తప్పకుండా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భాగంగా కాంగ్రెస్ పార్టీ టికెట్ తనకే వస్తుందని.. తప్పకుండా విజయం సాధిస్తానని స్పష్టం చేశారు.ఇక ఇదే టికెట్ పై మరో నేత ఫిరోజ్ ఖాన్ కూడా ఆశలు పెంచుకుంటున్నారు. అజహరుద్దీన్ కు టికెట్ రాకపోతే?. తన పేరును పరిశీలించాలని కోరుతున్నారు. ఈసారి జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని చెబుతున్నారు. వీరిద్దరే కాకుండా మరికొంత మంది నేతలు కూడా ప్రయత్నాలు చేసే చేస్తున్నట్లు తెలుస్తోంది.ఇక బీజేపీకి కూడా ఈ ఉపఎన్నిక ఛాలెంజ్ అనే చెప్పొచ్చు. గ్రేటర్ పరిధిలో ఆ పార్టీకి కార్పొరేటర్లు అధిక సంఖ్యలో ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో? జూబ్లీహిల్స్ లో జెండా ఎగరవేయాలని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన లంకెల దీపక్రెడ్డి మరోసారి అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. వీరేకాకుండా కీర్తిరెడ్డి, డాక్టర్ పద్మ వీరపనేని పేర్లు తెరపైకి వస్తున్నాయి. ఇక బండారు దత్తాత్రేయ కుమార్తె బండారు విజయలక్ష్మి కూడా పోటీపై ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది.మూడు ప్రధాన పార్టీల పరిస్థితి ఇలా ఉంటే మరోవైపు ఎంఐఎం పోటీపై ఆసక్తి నెలకొంది. ఈ నియోజకవర్గంలో మైనార్టీల ఓట్లు ఎక్కువగానే ఉంటాయి. దీంతో సొంతంగా అభ్యర్థిని నిలుపుతుందా?? లేక అధికార కాంగ్రెస్ తో పొత్తుకు సిద్ధమంటుందా అనే చర్చ కూడా వినిపిస్తోంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం ఇక్కడ పోటీ చేయలేదు. మరీ ఈసారి ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది కూడా ఆసక్తికరంగా మారింది..!జూబ్లీహిల్స్నియోజకవర్గంలో మొత్తం 3,87,206 మంది ఓటర్లు ఉన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ నియోజకవర్గంలో పోలింగ్ శాతం 47.49 నమోదైంది. ఈ నియోజకవర్గం నుంచి మాగంటి గోపీనాథ్ వరుసగా 3 పర్యాయాలు విజయం సాధించారు. 2023 ఎన్నికల్లో మాగంటి 80,549 ఓట్లు సాధించగా? సమీప కాంగ్రెస్ అభ్యర్థి అజాహరుద్దీన్కు 64,212 ఓట్లు దక్కాయి.

# యానిమల్ కారిడార్ అమలు..

ఖమ్మం, జూన్ 23, తెలంగాణలోని మణుగూరు-కొత్తగూడెం రైల్వే మార్గాన్ని వన్యప్రాణి కారిడార్‌గా గుర్తించేందుకు అటవీ శాఖ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇటీవల రైలు ప్రమాదంలో అడవిదున్న మృతి చెందిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. 48 కిలోమీటర్ల మేర విస్తరించిన ఈ మార్గంలో 52 రకాల జంతువులు సంచరిస్తున్నట్లు గుర్తించారు. కారిడార్ ఏర్పాటుతో వన్యప్రాణులకు రక్షణ కల్పించనున్నారు. రైల్వే ట్రాక్‌కు ఇరువైపులా ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, జంతువుల సంచారాన్ని వ ర్య వే క్షిం చ ను న్నా రు. తె లం గా ణ లో ని మణుగూరు-కొత్తగూడెం (భద్రాచలం రోడ్) మధ్య ఉన్న రైల్వే మార్గాన్ని వన్యప్రాణి కారిడార్‌గా గుర్తించే ప్రయత్నాలు చివరి దశకు చేరుకున్నాయి. ఈ కీలక నిర్ణయం అడవుల గుండా వెళ్లే రైలు మార్గాల వల్ల వన్యప్రాణులకు తలెత్తుతున్న ప్రమాదాలను నివారించడంలో.. జీవవైవిధ్యాన్ని పరిరక్షించడంలో గణనీయమైన ముందడుగు. ఇటీవల మణుగూరు రైల్వే స్టేషన్ సమీపంలో ఒక అడవిదున్న రైలు ప్రమాదంలో దురదృష్టవశాత్తు మృతి చెందడంతో.. అటవీ శాఖ అధికారులు ఈ విషయంలో మరింత అప్రమత్తమయ్యారు. ఇలాంటి విషాద సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూడాలని వారు పట్టుదలగా ఉన్నారు.మణుగూరు, కొత్తగూడెం, భద్రాచలం, పాల్వంచ, కిన్నెరసాని డివిజన్ల పరిధిలో లక్షల హెక్టార్లలో విస్తరించి ఉన్న దట్టమైన అటవీ ప్రాంతం గుండా 48 కిలోమీటర్ల పొడవైన ఈ రైల్వే లైన్ వెళ్తుంది. ఈ మార్గంలో ప్రయాణికుల రైళ్లతో పాటు, సింగరేణి నుంచి బొగ్గు రవాణా చేసే గూడ్సు రైళ్లు అధిక సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటాయి. రైల్వే లైన్లు అటవీ ఆవాసాలను ఛిన్నాభిన్నం చేసి, వన్యప్రాణుల స్వేచ్ఛా సంచారాన్ని అడ్డుకోవడమే కాకుండా, వాటికి ప్రత్యక్ష మరణాలకు కారణమవుతాయి. అందువల్ల, అడవుల గుండా వెళ్లే రైల్వే మార్గాలకు వన్యప్రాణి కారిడార్లు అత్యవసరం. ఇవి జంతువులు సురక్షితంగా ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి వెళ్లేందుకు వీలు కల్పిస్తాయి.. తద్వారా వాటి ఆవాసాల విభజనను నిరోధించి, జన్యు వైవిధ్యాన్ని కాపాడతాయి.వన్యప్రాణుల సంచారంపై అవగాహన పెంచుకోవడానికి అటవీ శాఖ అధికారులు రైలు మార్గంలో ఒక సమగ్ర సర్వేను నిర్వహించారు. ఈ నివేదికను వైల్డ్‌లైఫ్ కన్సర్వేషన్ డిపార్ట్‌మెంట్‌కు సమర్పించారు. అక్కడి నుంచి ఇది రైల్వే శాఖ ఉన్నతాధికారులకు వెళ్లనుంది. సర్వే వివరాలు ఆసక్తికరంగా ఉన్నాయి. నెల రోజుల పరిశీలనలోనే సుమారు 52 రకాల జంతువులు, వివిధ పక్షులు ఈ ప్రాంతంలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అంతేకాకుండా, 110 సీసీ కెమెరాలను ముఖ్యమైన ప్రాంతాల్లో ఏర్పాటు చేసి, దాదాపు 200 సార్లు జంతువులు, పక్షులు సంచరించిన దృశ్యాలను నమోదు చేశారు. ఈ దృశ్యాలను వన్యప్రాణుల డిపార్ట్‌మెంట్‌కు అందజేశారు. ఈ అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల సంరక్షణ, వాటి నీటి అవసరాల కోసం ఇటీవల అనేక చర్యలు చేపట్టారు. అడవి జంతువుల అభివృద్ధి కోసం గడ్డి మైదానాలను ఏర్పాటు చేశారు. సుమారు వెయ్యి వరకు చెక్‌డ్యాంలు, సోలార్ బోర్లు, నీటి తొట్లను అమర్చారు. దీనివల్ల మూగజీవుల సంచారం మరింత పెరిగింది. అయితే అదే సమయంలో రైలు ప్రమాదాల ముప్పు కూడా ఎక్కువైంది.రైల్వే శాఖ ఏదైనా మార్గాన్ని యానిమల్ కారిడార్‌గా ప్రకటిస్తే.. ఆ మార్గంలో వన్యప్రాణులు రైల్వే ట్రాక్‌లోకి ప్రవేశించకుండా నిరోధించడానికి పటిష్టమైన చర్యలు తీసుకుంటారు. ఇందులో భాగంగా.. రైల్వే ట్రాక్‌కు ఇరువైపులా ఫెన్సింగ్ (కంచె) ఏర్పాటు చేస్తారు. ఇది జంతువులు పట్టాలపైకి రాకుండా అడ్డుకుంటుంది. అయినప్పటికీ సమస్య తీవ్రత తగ్గకుంటే.. లేదా కొన్ని ప్రాంతాల్లో ప్రత్యేక పరిస్థితులు ఉంటే, సెక్యూరిటీ సిబ్బందిని నియమించి వన్యప్రాణుల సంచారాన్ని పర్యవేక్షిస్తారు. లోకోపైలెట్లకు ముందుగానే సమాచారం అందిస్తారు. అవసరమైతే.. రైళ్ల వేగాన్ని తగ్గించడం, లేదా అండర్‌పాస్‌లు, ఓవర్‌పాస్‌లు వంటి నిర్మాణాలు చేపట్టడం ద్వారా జంతువులు సురక్షితంగా దాటేందుకు వీలు కల్పిస్తారు.

ఇటీవల అడవి దున్న రైల్వే ప్రమాదంలో మృతి చెందడంతో సర్వే నిర్వహించామని ఎఫ్డీఓ(ఈఆూ) మక్సూద్ తెలిపారు. అందుకే ఈ ప్రాంతాన్ని యానిమల్ కారిడార్‌గా గుర్తించేందుకు రిపోర్ట్ పంపినట్లు పేర్కొన్నారు. ఈ ప్రయత్నం మణుగూరు-కొత్తగూడెం రైల్వే మార్గంలో వన్యప్రాణుల భద్రతను గణనీయంగా పెంచుతుంది. ఇది మానవ-వన్యప్రాణి సంఘర్షణను తగ్గించడంలో, తెలంగాణలోని అటవీ సంపదను, జీవవైవిధ్యాన్ని కాపాడటంలో ఒక ఆదర్శప్రాయమైన అడుగు అవుతుంది. ఇలాంటి కారిడార్లు భవిష్యత్తులో దేశంలోని ఇతర అటవీ మార్గాలకు కూడా ఒక నమూనాగా నిలుస్తాయి.

# కోట్లు ఖర్చు చేస్తున్నా.... ఫలితం శూన్యం

ప్రభుత్వ బడి పటిష్ఠత అంటే పిల్లలకు విద్యనందించడమే కాదు వారిని పేదరికం నుంచి దూరం చేయడం' అని అమర్త్యసేన్ ఉవాచ.ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తున్నట్లు ప్రభుత్వాలు ప్రకటిస్తున్నాయి. ఇందుకోసం దేశవ్యాప్తంగా వేలకోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి అందుకు విరుద్ధంగా ఉంది. గత ఐదేళ్ల కాలంలో 20 రాష్ట్రాలలో ప్రభుత్వ పాఠశాలల్లో చేరే వారి సంఖ్య కోటి 30 లక్షలు తగ్గితే? ప్రైవేటు పాఠశాలల్లో చేరే వారి సంఖ్య ఓటీ 70 లక్షలకు పెరిగింది. అంటే ప్రభుత్వ విద్య ఎంతటి ప్రమాదంలో ఉందో తెలుసుకోవచ్చు. అయితే ఉచిత బస్సు ప్రయాణానికి మొగ్గు చూపుతున్న ప్రజలు.. ఉచిత పథకాలకు జై కొడుతున్న ప్రజలు.. ఉచిత విద్యకు మాత్రం ఆసక్తి చూపడం లేదు. ఇది అత్యంత ప్రమాదకరం. ప్రభుత్వ విద్యావ్యవస్థను ప్రమాదంలో పెట్టినట్టే.సాధారణంగా ప్రభుత్వ పాఠశాలల్ల ఉచితంగానే విద్య అందిస్తారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉంటారు. శిక్షణ తీసుకొని, మంచి నైపుణ్యం గల వారే ఉపాధ్యాయులుగా ఎంపిక అవుతారు. మధ్యాహ్నం భోజన పథకం, స్కాలర్ షిప్స్, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కులు? ఇలా ఒక్కటేమిటి అన్ని అందిస్తారు. కానీ ఎందుకో మాత్రం ప్రభుత్వ పాఠశాలల వైపు విద్యార్థులు మొగ్గు చూపడం లేదు. కనీసం అటువైపుగా చూసేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపడం లేదు. దీనిపై రకరకాల విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ముఖ్యంగా తల్లిదండ్రులు కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థల వైపు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. అక్కడ అయితే మంచి చదువు అందుతుందని వారి ఆశ. వారి భవిష్యత్తుకు గట్టి పునాదులు పడతాయి అన్నది ఒక అభిలాష.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యకు పెద్దపీట వేస్తుంటాయి. లక్షల కోట్లు ఖర్చు పెడుతుంటాయి. దేశవ్యాప్తంగా సర్వ శిక్ష అభియాన్ కోసం లక్షల కోట్లు ఖర్చు పెడుతోంది కేంద్రం. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్లో అయితే విద్యార్థుల చదువుకు ప్రోత్సహించేందుకు గత ఆరేళ్లుగా ప్రభుత్వమే నేరుగా నిధులు అందిస్తోంది. తల్లుల ఖాతాల్లో నిధులు జమ చేస్తుంది. అయితే ఇది ఒక్క ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు పరిమితం చేస్తే బాగుండేది. ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సైతం ఈ తరహా సాయం అందిస్తుండడం విశేషం. ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు మెరుగుపడుతున్నాయి. విద్యా బోధన అందుతోంది. అయినా సరే తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల కంటే ప్రైవేటు వైపు ఆసక్తి చూపిస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. ఇలా ప్రైవేటు పాఠశాలల వైపు వెళ్లడంతో చాలా గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలను ఎత్తివేయాల్సిన దౌర్భాగ్య పరిస్థితి నెలకొంది. ఇకనైనా ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. మరో వైపు పాఠశాలలు తెరిచి పది రోజులైంది. ఇప్పటి వరకు ఉపాధ్యాయులకు బోధన అప్పగించకుండా ఇతర కార్యక్రమాలను పాఠశాల విద్యాశాఖ కేటాయిస్తోంది. దీంతో బోధన కార్యక్రమంతో పాటు పాఠశాలల్లోని అడ్మిషన్లపై కూడా ఉపాధ్యాయులు దృష్టి సారించలేకపోతున్నారు. వేసవి సెలవులు అనంతరం ఈ నెల 12 నుంచి పాఠశాలలు పున:ప్రారంభమైన విషయం తెలిసిందే. తరగతి గదుల్లో ఉపాధ్యాయులను బోధన పనులకు పరిమితం చేయకుండా ఇతరవి అప్పగిస్తోంది. పాఠశాలలు తెరిచే నాటికి పూర్తి కావాల్సిన ఉపాధ్యాయుల బదిలీలను ఈ నెల 16వ తేదీ వరకు చేసింది. 17 నుంచి 19వ తేదీ వరకు ఎస్ఆర్, ఎల్పిసిల కోసం ఉపాధ్యాయులు ఎంఆర్‌సిలకు తిరగడం సరిపోయింది. ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం కోసం ఉపాధ్యాయులను ఉపయోగించింది. పాఠశాలల్లోని విద్యార్థులు, ఉపాధ్యాయులతో రిజిస్ట్రేషన్ చేయించి నిర్దేశించుకున్న 2 కోట్ల లక్ష్యాన్ని చేరుకుంది. ఈ రిజిస్ట్రేషన్ కార్యక్రమమంతా ఉపాధ్యాయులే చేశారు. ఈ నెల 20న యోగా ట్రయల్, 21న యోగా నిర్వహించడంతో తరగతి గదుల్లో బోధించలేని పరిస్థితి నెలకొంది. ఈ నెల 23 నుంచి 28 వరకు ఆరు రోజులపాటు ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులను పాఠశాల విద్యాశాఖ నిర్వహించనుంది. ఆ తర్వాత లీడర్ షిప్‌తోపాటు మరికొన్ని శిక్షణ కార్యక్రమాలను నిర్వహించనుంది. అనంతరం జులై 5న మెగా పేరెంట్ సమావేశాల కోసం ఉపాధ్యాయులను సన్నద్ధత చేయనుంది.

వేసవి సెలవుల్లోనే పూర్తి చేయాల్సిన బదిలీలు, శిక్షణ తరగతులను బడులు జరిగే సమయంలో నిర్వహిస్తూ జూన్ నెలలో ప్రభుత్వ పాఠశాలల్లో బోధనకు విద్యాశాఖ ఆటంకం కలిగిస్తోంది. ఇప్పటికే సుమారు 12 వేల ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉన్నాయి.

ఈ పాఠశాలల్లోని ఉపాధ్యాయులు శిక్షణ కార్యక్రమాలకు హాజరైతే ఇక్కడ బోధన జరిగే అవకాశం ఉండదని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేటు విద్యాసంస్థల ఫీజు నియంత్రణ చట్టాన్ని రూపొందించాలనే సిఫార్సు కూడా ఉంది. గత బడ్జెట్ సమావేశాలలో ఈ చట్టం ప్రవేశపెడుతున్నట్లు కూడా ప్రచారం జరిగింది. ఏమైందో ఏమో కానీ ఈ బిల్లు చర్చకు రాలేదు.

ప్రైవేటు విద్యా సంస్థలు పెట్టి రాజకీయాలలోకి వచ్చిన ప్రజాప్రతినిధులు, ప్రజాప్రతినిధులుగా ఎన్నికై ప్రైవేటు విద్యాసంస్థలను ఏర్పాటు చేసుకుంటున్న ఘనులు ఉన్న రాష్ట్రం మనది. అందుకే ఈ ఫీజులను నియంత్రించే సాహసం చేయరనే అభిప్రాయం కూడా ఉంది. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు సంఘాలుగా ఏర్పడి ప్రభుత్వాలను శాసించే స్థాయికి వెళ్ళాయి!ప్రభుత్వ విద్యను పటిష్ఠం చేయడమే ఈ సమస్యలన్నీటికి పరిష్కారం. పరిస్థితి ఇలాగే కొనసాగితే కొంత కాలానికి ప్రభుత్వ బడులు చరిత్ర పుటల్లోనే మిగిలిపోయే ప్రమాదం ఉంది. విద్యా హక్కు చట్టం స్ఫూర్తితో ప్రభుత్వ విద్య పటిష్ఠం చేసేందుకు, ఫీజుల నియంత్రణ చట్టం అమలుకు ఉద్యమించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.


# భారత్ అసలు సిసలైన హీరో శ్యామాప్రసాద్ ముఖర్జీ
# కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

**తన జీవితాన్ని సిద్దాంతానికే అంకితం చేసిన మహనీయుడు**

**ఒకే దేశం-ఒకే జెండా-ఒకే రాజ్యాంగం కోసం తుదిదాక పోరాడిన నేత.**

**370 ఆర్టికల్ రద్దు, మేక్ ఇన్ ఇండియా కోసం పరితపించిన నేత శ్యామా ప్రసాద్ ముఖర్జీ**

**ముఖర్జీ ఆశయాలను నెరవేర్చిన నేత నరేంద్ర మోదీ.**



భారతదేశ అసలు సిసలైన హీరో శ్యామాప్రసాద్ ముఖర్జీ అని కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. ఒకే దేశం ఒకే జెండా ఒకే రాజ్యాంగం ఉండాలని పరితపించడమే కాకుండా 370 ఆర్థికల్ రద్దు కోసం బలిదానమయ్యారని తెలిపారు. తన జీవిత సర్వస్వం సిద్ధాంతానికే అంకితం చేయడమే కాకుండా ఆ సిద్ధాంతం కోసం అధికార పదవులను కూడా త్రుణప్రాయంగా త్యజించిన మహనీయుడు శ్యామాప్రసాద్ ముఖర్జీ అని స్మరించుకున్నారు. శ్యామాప్రసాద్ ముఖర్జీ వర్ధంతి ఈ సందర్భంగా బండి సంజయ్ కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి శ్యామాప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంతకుముందు తన మాత్రుమూర్తితో కలిసి మొక్కను నాటారు. అనంతరం శ్యామాప్రసాద్ ముఖర్జీ దేశం కోసం చేసిన త్యాగాలను స్మరించుకుని మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటన సారాంశం:

దేశం కోసం యుద్దం చేయడానికి సిద్దంగా ఉండాలని జన సంఘ్ కార్యకర్తలను పిలుపునివ్వడమే కాకుండా కార్యకర్తలకు తుపాకీలిచ్చి పాకిస్తాన్ పై యుద్ధం చేయడానికి పంపిన వీరుడు. పార్టీ, వ్యక్తులు, రాజకీయాల కంటే దేశమే ఫస్ట్ అని చాటి చెప్పిన గొప్ప నేత శ్యామాప్రసాద్ ముఖర్జీ. దేశం కోసం ఆత్మ బలిదానం చేసుకున్న ఏకైక జాతీయ పార్టీ అధ్యక్షులు, పార్లమెంట్ లో ఏకైక ప్రతిపక్ష నేత కూడా ఆయనే. ఒక్క మాటలో చెప్పాలంటే. తన జీవితాన్ని సిద్ధాంతానికి అంకితం చేయడమే కాకుండా అదే సిద్దాంతం కోసం పదవులను సైతం త్రుణప్రాయంగా వదిలేసిన మహనీయుడు శ్యామాప్రసాద్ ముఖర్జీ స్వతంత్ర ఫలాలు అట్టడుగు స్థాయి వరకు తీసుకెళ్లాలని పార్లమెంట్ లో పోరాడితే... డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సైతం శ్యామాప్రసాద్ కు మద్దతు తెలిపారంటే ఆయన గొప్పతనం, కమిట్ మెంట్ ను అర్ధం చేసుకోవచ్చు. ఆనాడు పార్లమెంట్ లో నెహ్రూ మాట్లాడుతూ నీ పార్టీ ఎంత? నువ్వెంత? నీ పార్టీని మొత్తాన్ని అణిచివేస్తా నని చెబితే, అందుకు ప్రతిగా నా పార్టీని అణిచివేయడం సంగతి తరువాత చూద్దాం. అణిచివేస్తాననే మీ ఆలోచననే అణిచివేస్తా, నంటూ ధీటుగా బదులిచ్చిన నాయకుడు శ్యామాప్రసాద్ ముఖర్జీ. భారతదేశ రక్షణ కోసం అణ్వస్త్రాలు ఉండాలని ఆకాంక్షించిన దూరద్రుష్టి కలిగిన నాయకుడు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం స్వదేశీయులు కాశ్మీర్ వెళ్లాలంటే పర్మిట్ కార్డు తప్పనిసరి అని విధానం తీసుకొస్తే నా దేశం వెళ్లడానికి పర్మిట్ కార్డు ఎందుకని ప్రశ్నిస్తూ,ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిషాన్ నహీ నహీ ఛలేగా నహీ ఛలేగా, అంటూ 370 ఆర్టికల్ రద్దు కోసం పోరాడిన మహనీయుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ. ఆనాడు పర్మిట్ అవసరం లేదని పేర్కొంటూ కశ్మీర్ బయలుదేరిన శ్యామా ప్రసాద్ ముఖర్జీని నాటి ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసి కనీస సౌకర్యాలు లేని జైల్లో నిర్బంధానికి గురి చేసింది. ఆనాడు అటువైపుగా వెళుతున్న నాటి ప్రధాని జవహార్ లాల్ నెహ్రూ ముఖర్జీని పరామర్శించాలని సోయి లేకుండా వెళ్లిపోయారు. ఆ నిర్బంధంలోనే అనుమానాస్పద స్థితిలో ముఖర్జీ మరణిస్తే కనీసం విచారణ జరపని అమానవీయ ప్రభుత్వం కాంగ్రెస్ ది. ఆయన చనిపోయాక కాశ్మీర్ కు వెళ్లడానికి వీసా తప్పనిసరి అనే విధానాన్ని నెహ్రూ ప్రభుత్వం రద్దు చేసింది. ఇది బీజేపీ సాధించిన తొలి విజయం.

370 ఆర్టికల్ ను రద్దు చేసి శ్యామా ప్రసాద్ ముఖర్జీ కలలు కన్న ఒకే దేశం ఒకే జెండా ఒకే రాజ్యాంగాన్ని అమలులోకి తీసుకొచ్చిన మహానేత ప్రధానమంత్రి నరేంద్రమోదీ. భారతదేశం ఆర్థిక స్వావలంబన సాధించాలని నిరంతరం శ్యామాప్రసాద్ ముఖర్జీ తపిస్తే.. మేక్ ఇన్ ఇండియాతో ఆయన కలలను సాకారం చేసి సిద్ధాంతాల అమలుకు పరిపూర్ణంగా కట్టుబడి పనిచేస్తున్న గొప్ప నాయకుడు మోదీ. మోదీ నాయకత్వంలో భారత్ ఆర్థిక ప్రగతిలో అగ్రదేశాలతో పోటీ పడుతోంది. దేశ ప్రజలంతా మోదీ సర్కార్ కు అండగా నిలిచి భారత్ ను విశ్వగురు స్థానంలో నిలపాలనే లక్ష్యంలో భాగస్వాములు కావాలని కోరుతున్నా. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి క్రిష్ణారెడ్డి, కరీంనగర్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, మాజీ కార్పరేటర్లు బండ రమణారెడ్డి, కొలగాని శ్రీనివాస్ సహా పలువురు నాయకులు హాజరయ్యారు.

## డ్రగ్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా అవగాహనా కల్పించిన ఎస్సై పి. అభిలాష్



కోహెడ మత్తు పదార్థాల అలవాటుతో భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు.తెలంగాణ రాష్ట్రాన్ని మత్తు పదార్థాల రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు యాంటీ నార్కోటిక్ బ్యూరో వింగ్ వారి ఆదేశాల మేరకు, యాంటీ డ్రగ్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని స్కూల్ లో ఏర్పాటు చేసిన డ్రగ్స్ మరియు మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం కు కోహెడ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి. అభిలాష్. హాజరై విద్యార్థులతో మాట్లాడి మత్తు పదార్థాల వినియోగం వలన కలుగు నష్టాల పై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ. రాష్ట్రవ్యాప్తంగా యాంటీ డ్రగ్ అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కొంతమంది వ్యక్తులు యువతను లక్ష్యంగా చేసుకొని గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను అమ్ముతూ బానిసలుగా మారుస్తు యువత భవిష్యత్తు నాశనం చేస్తున్నారన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలంటూ సూచించారు. చిన్న వయసులోనే అవగాహన కల్పించడం ద్వారా విద్యార్థులు మత్తు పదార్థాలు, గంజాయి వంటి వాటికి దూరంగా ఉంటారన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మిన, సరఫరా చేసిన, సేవించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్కూల్ టీచర్స్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కలిసికట్టుగా ముందుకు వెళతాం కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి



బద్వేలు కడప నగరం నందు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేర కడప జిల్లా టిడిపి అధ్యక్షులు పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డి ప్రభుత్వ విప్ కడప శాసనసభ్యులు రెడ్డప్ప గారి మాధవి ఆదేశాల మేరకు అందూరి రాంప్రసాద్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, వల్లి,సిలాస్ సారథ్యంలో
కూటమి ప్రభుత్వ సుపరిపాలన తొలి అడుగు ఇంటింటా విజయ యాత్ర
అన్న నినాదంతో చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రజలందరికీ వివరించే దిశగా ఏర్పాటు చేసిన విజయ యాత్రలో భాగంగా కడప నగర టిడిపి కార్పొరేటర్లు,తెలుగుదేశం పార్టీ ప్రతినిధులు, జనసేన నాయకులు, డివిజన్ ఇన్చార్జిలు, బూతు ఇన్చార్జులు,
టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ కలిసి సుపరి పాలన తొలి అడుగు ఇంటింటా విజయ యాత్ర
కేక్ కట్ చేసి సంబరాలు చేసుకొనడమైనది
ఈ విజయ యాత్రలో భాగంగా సూపర్ సిక్స్ మేనిఫెస్టో లో అమలు పరచిన కార్యక్రమాలు
ఎన్టీఆర్ పెన్షన్ భరోసా
అన్న క్యాంటీన్లు
ఉచిత ఇసుక
ఉచిత దీపం సిలిండర్ అన్నదాత పిఎం కిసాన్
తల్లికి వందనం
మత్స్యకారులకు 20వేల రూపాయలు నగదు పారితోషకం
విద్యార్థులకు మేలు రకమైనటువంటి సన్న బియ్యంతో డొక్కా సీతమ్మ గారివి మధ్యాహ్నం భోజన పథకం
రేషన్ కార్డు లేని వారికి కొత్త రేషన్ కార్డు మంజూరు
పెన్షన్ తీసుకుంటూ చనిపోయిన కుటుంబాలకు ఆసరాగా నిలుస్తూ స్పౌజ్ పెన్షన్ ద్వారా తక్షణమే పెన్షన్ మంజూరు చేసే విధానం,
నిరుద్యోగ యువతీ యువకులకు డీఎస్సీ ద్వారా ఉద్యోగ కల్పన
ఉపాధి పరిశ్రమలను ప్రవేశ పెడుతూ జాబ్ మేళాలు
ఇలా అనేక రకమైనటువంటి సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు చేరవేసే క్రమంలోరాష్ట్ర ప్రజలు పొందుకున్నటువంటి సంక్షేమ పథకాలను వారిగా రాష్ట్ర ప్రజలందరికీ తెలియపరుస్తూ ప్రతి డివిజన్ లో విజయాత్ర జరిపేలా సెలవిచ్చినటువంటి కార్యక్రమాన్ని విజయవంతం చేయు లాగున తెలుగుదేశం పార్టీ శ్రేణులు అందరూ కలసికట్టుగా ముందుకు సాగాలని కోరడమైనది

## ఆర్మీ ఏరియాలో నలుగురి చోరబాటు ఉగ్రకోణం లేదని పోలీసుల వెల్లడి

సికింద్రాబాద్. తిరుమలగిరి పి ఎస్ పరిధిలో ఆర్మీ ఎం.సి. ఈ.ఎం. ఈ లో నలుగురు ఆగంతకులు చొరబడ్డ కేసులో ఉగ్రవాద కోణం లేదని ఉత్తర మండల డీసీపీ రష్మీ పెరుమాళ్ స్పష్టం చేశారు. ఆర్మీ క్యాంటీన్ లో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి రాకేష్, అలీ,నగ్మా భాను ల నుండి డబ్బులు తీసుకుని మోసం చేయాలని కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఆశిష్ పన్నాగం పన్నినట్లు ఆమె తెలిపారు. బీహార్ కు చెందిన ఆశిష్ కుమార్ మధ్యప్రదేశ్ మహారాష్ట్రలకు చెందిన రాకేష్, ఆలియా,నగ్మాభాను లు హైదరాబాదులో టిప్ కాన్ అనే కంపెనీలో సెక్యూరిటీ సిబ్బంది గా విధులు నిర్వహించేవారు. ఆశిష్ కుమార్ సూపర్వైజర్ గా అతని కింద వీరు ముగ్గురు సెక్యూరిటీ గార్డులుగా పనిచేసేవారని అన్నారు. ఆర్మీ క్యాంటీన్లో ఉద్యోగాలు ఉన్నాయంటూ వారిని నమ్మించి ఆర్మీ ఎంసీఈఏంఈ వద్దకు వీళ్లను తీసుకువెళ్లినట్లు డిసిపి పేర్కొన్నారు. ఆన్లైన్ ద్వారా కొనుగోలు చేసిన ఎయిర్ ఫోర్స్ అధికారి దుస్తులు ధరించి నకిలీ ఐడి కార్డును సృష్టించుకుని ఆర్మీ నిషేధిత ప్రాంతంలోకి ప్రవేశించినట్లు తెలిపారు. అక్కడే ఫోటోలు, వీడియోలు తీస్తున్న క్రమంలో ఆర్మీ అధికారులు వారిని ప్రశ్నించి అదుపులోకి తీసుకొని తిరుమలగిరి పోలీసులకు అప్పగించినట్లు పేర్కొన్నారు. తిరుమలగిరి పోలీసులతో పాటు కేంద్ర దర్యాప్తు సంస్థలు అన్ని కోణాలలో దర్యాప్తు చేసిన అనంతరం ఈ కేసులో ఉగ్ర కుట్రలేదని నిర్ధారించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడుగా ఉన్న ఆశిష్ కుమార్ ను రిమాండ్ నిమిత్తం చంచల్ గూడ జైలుకు పంపినట్లు, మిగిలిన ముగ్గురికి నోటీసులో అందించి పంపినట్లు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి మరింత లోతుగా విచారణ సాగుతున్నట్టు తెలిపారు. అయితే గతంలో బీహార్ కలకత్తాలలో కూడా ఆశిష్ కుమార్ ఉద్యోగాల పేరుతో ప్రజలను మోసం చేసినట్లు విచారణలో వెల్లడైందని డిసిపి తెలిపారు.

## శ్రీవారిని దర్శించుకున్న మంత్రి కొల్లు రవీంద్ర

తిరుమల శ్రీవారిని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర దర్శించుకున్నారు. దర్శనం అనంతరం వారికి ఆలయంలోని రంగనాయక మండపంలో వేద ఆశీర్వచనం అందించగా అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు . ఆలయం వెలుపల మంత్రి మాట్లాడుతూ స్వామి వారి ఆశీర్వాదంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పరిపాలన ఏడాది కాలం పూర్తి అయ్యింది. ఈ సంవత్సరం కాలంలో ప్రజలు ఆశించిన విధంగా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో రాష్ట్రం ముందుకెళ్తుంది. పేదరికం లేని సమాజ నిర్మాణం కోసం ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాల్లో పీ4, స్వర్ణాంధ్ర కార్యక్రమం జరిగింది. యోగా కార్యక్రమానికి ప్రధాని రావడం.. 3లక్షల 10 వేల మంది ఇందులో పాల్గొని ప్రపంచ రికార్డు సృష్టించారు. స్వామి వారి ఆశీర్వాదం తో అనుకున్న కార్యక్రమాలు జరగాలని కోరుకున్నాను.

### చంద్రగిరి మార్గంలో నలుగురు స్మగ్లర్లు అరెస్టు

చంద్రగిరి-శ్రీవారిమెట్టు మార్గంలో నలుగురు ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్ట్ చేయడంతో పాటు, వారి నుంచి 15 ఎర్రచందనం దుంగలు, రవాణా చేస్తున్న కారును టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ హెడ్ శ్రీ ఎల్. సుబ్బారాయుడు గారి ప్రత్యేక కార్యాచరణలో భాగంగా, టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీ జె. బాలిరెడ్డి మార్గనిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్ కు చెందిన ఆర్ఎస్ఐ సి. వినోద్ కుమార్ టీమ్ ఆదివారం రాత్రి భాకరాపేట రేంజిలోని నాగపట్ల అటవీ పరిధిలోని శ్రీవారిమెట్టు నుంచి చంద్రగిరి వెళ్లే మార్గంలో వాహనాల తనిఖీ చేపట్టారు. సోమవారం తెల్లవారుజామున వేగంగా వచ్చిన ఒక కారు పోలీసులను చూసి ఆగిపోయింది. ఇంకా అందులోని వ్యక్తులు కారు దిగి పారిపోవడానికి ప్రయత్నించారు. వెంటనే టాస్క్ ఫోర్స్ పోలీసులు స్పందించి, వారిని చుట్టుముట్టారు. కారులో చూడగా 15 ఎర్రచందనం దుంగలు కనిపించాయి. పట్టుబడిన వారిని తమిళనాడు వాసులుగా గుర్తించారు. వారిని దుంగలతో సహా తిరుపతిలోని టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించారు. సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

వికారాబాద్ ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరంలో వివిధ ప్రాంతాలకు చెందిన వారి నుండి ప్రజావాణి లో 146 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు అందరు సమయ పాలన పాటించాలని, జిల్లా కార్యాలయము, మండల కేంద్రాలలో బయోమెట్రిక్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటునట్లు తెలిపారు. ప్రజావాణి లో వచ్చిన ప్రతి దరఖాస్తును పూర్తి స్థాయి లో పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజావాణిలో 146 దరఖాస్తులు రాగా అందులో హౌసింగ్ శాఖ ,ఇందిరమ్మ ఇండ్లు ,పెన్షన్లు కలెక్టరేట్ సెక్షన్లు , రెవిన్యూ , ఇతర శాఖలకు సంబంధించిన ప్రజా ఫిర్యాదులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు.అర్జీదారుల దరఖాస్తులలో పేర్కొన్న సమస్యల పై క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుదీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, ఆర్ డి ఓ వసుచంద్ర , వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధులు విడుదల మండల కేంద్రాలలోకాంగ్రెస్ సంబరాలు

హైదరాబాద్గాంధీ భవన్ లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క భేటి అయ్యారు.మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించాలని మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో రైతులతో కలిసి సంబరాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఇచ్చిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ..

## సింగయ్య మృతి లో జగన్ తక్షణం అరెస్ట్ చేయాలి టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి హరి ప్రసాద్



బద్వేలు ఏ రాష్ట్రంలోనైనా ఏ జిల్లాలోనైనా చట్టం ముందు అందరూ సమానమే సినిమా నటులైన మాజీ ముఖ్యమంత్రి అయిన ఒకటే. మాజీ సీఎం జగన్ కారు ఢీకొనడంతో సింగయ్య అనే వ్యక్తి మృతి చెందాడని ఆ మేర పోలీసులు కేసు నమోదు చేయడంతో సరిపెట్టుకోకుండా తక్షణం జగన్ అరెస్ట్ చేయాలి టిడిపి రాష్ట్ర కార్యదర్శి హరి ప్రసాద్ డిమాండ్ చేశారు. ఆయన సోమవారం హరి టవర్స్ నందు విలేకరులతో మాట్లాడారు సినిమా రిలీజ్ సందర్భంగా పేక్షకుల మధ్య జరిగిన తోపులాటలో ఓ మహిళ మృతి చెందడంతో హైదరాబాద్లో హైదరాబాద్ పోలీసులు ఆ చిత్రం హీరో అల్లు అర్జున్ అర్జున్ ను అరెస్ట్ చేసి జైలు కు పంపిన సంగతి ప్రజలు పోలీసులు గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. మన రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ ఈనెల 18న బలప్రదర్శన కోసం జన సమీకరణ చేసి తన కారు తో సింగయ్య అనే వ్యక్తి మృతి కి కారకులయ్యారు అన్నారు. రాష్ట్ర పోలీసులు నింపాదిగా ఐదు రోజుల తర్వాత కేసు నమోదు చేశారన్నారు అయితే మృతి చెందిన సింగయ్య దళితులు కావడంతో ఎస్సీ ఎస్టీ కూడా సెక్షన్లు కూడా నమోదు చేయాలని కోరారు. కేసు నమోదు తో చేతులు దులుపుపోకుండా వెంటనే జగన్ను అరెస్టు చేసి జైలు పంపాలని డిమాండ్ చేశారు.కారు కింద కుక్కో కోడో పడినమనం తొంగి చూస్తామని అలాంటిది జగన్ తన కారు కింద ఓ వ్యక్తిపడిన వెళ్లిపోయాడు అంటే ఆయన రాక్షస వ్యక్తిత్వం బయటపడిందన్నారు. టిడిపి నాయకులు కార్యకర్తలను వైసీపీ కార్యకర్తలు రప్పా రప్పా నరుకుతామని ప్లే కార్డ్స్ ప్రదర్శిస్తే జగన్ సమర్థించడం క్షమించడానికి నేరం అన్నారు ఇలాంటి వ్యక్తి సమాజంలో ఉండే అర్హత లేదని జీవితాంతం జైల్లో ఉంచాల్సిన అవసరం ఉందన్నారు ఈ విషయమై ప్రజాసంఘాలు కూడా స్పందించాలని కోరారు రాష్ట్ర పోలీసులు మీనమేషాలు లెక్కించకుండా జగన్ ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కఠినంగా వ్యవహరించి సమాజంలో ఇలాంటి వ్యక్తుల ద్వారా శాంతి భద్రతలకు ఆటంకం కలగకుండా చూడాలని కోరారు. ఈ సమావేశంలో టిడిపి నేతలు గోపిశెట్టి నాగరాజు గంధం ప్రసాద్ వెంకట సాయి లకిడి విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నీళ్ల కోసం ఖాళీ బిందెలతో భారీగా నిరసన

### 15 వార్డు కాలనీవాసులు రోడ్డు మీద నిరసన గ్రామ సర్పంచ్ రెండు రోజుల్లో పరిష్కరిస్తాం



కౌతాళం గత 12. 14 రోజుల నుంచి నీళ్ళు లేక విలవిల లాడిపోతున్నామని ఎన్నోసార్లు సచివాలయం కెళ్ళి ఫిర్యాదు చేశామని అయినా అప్పటికి మాత్రమే చేస్తాం చూస్తాం అన్నారు తప్ప గత 14 రోజుల నుంచి నీళ్లు అందించలేకపోయారని అందుకే బిస్మిల్లా సర్కిల్లో ఖాళీ బిందెలతో కుర్చీలు కూర్చుని నిరసన తెలుపుతున్నామని 15 వార్డు కాలనీవాసులు వారి ఆవేదన తెలిపారు. వారు మాట్లాడుతూ 10 12 రోజుల నుంచి నీళ్లు లేక వచ్చిన కొన్ని నీళ్లకే పరిమితం అవుతుందని ఆ నీళ్లు తాగలేక కడుక్కోలేకపోతున్నామని నీళ్లు ఫిల్టర్ లేక వస్తున్నాయని అందులో పురుగులు , బురద నీళ్లు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీలో ఎన్నోసార్లు విన్నవించుకున్నామని అయినా ఎవరూ పట్టించుకోవడం లేదని కాలనీ మహిళలు తమ గోడును వెళ్ళబుచ్చారు. భారీగా కాలనీ వాసులు తరలివచ్చి నిరసన తెలపడంతో బిస్మిల్లా సర్కిల్లో భారీగా వాహనాలు ఎక్కడికి అక్కడే నిలిచిపోయాయి . గ్రామ సర్పంచ్ మీ కాలనీలో నీళ్లు వదులుతాం ఎక్కడ నీళ్లు రాకపోతాయో రెండు రోజుల్లో కొత్త పైపులు వేసి పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో 15వ వార్డు కాలనీవాసులు నిరసన విరమించుకున్నారు. ఇప్పటికైనా నాలుగు ఐదు రోజులు కాలనీవాసులకు అందించాలని వారు గ్రామ సర్పంచులు విన్నవించుకున్నారు. రెండు రోజుల్లో పరిష్కారం కాకపోతే మళ్లీ బిస్మిల్లా సర్కిల్లో నిరసన వ్యక్తం చేస్తామని కాలనీవాసులు పేర్కొన్నారు.

## మల్కాజిగిరి లో వాడి వేడిగా విగ్రహాల రాజకీయం

మల్కాజిగిరిలో రాజకీయ పార్టీల మధ్య విగ్రహాల రాజకీయం తారా స్థాయికి చేరి రాజకీయ నాయకులు ఒకరిపై మరొకరు వ్యక్తిగత విమర్శలకు దిగారు.
ఈ నెల 16వ తేదీనాడు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సఫిల్గుడా ట్యాంక్ బండ్ పై విగ్రహాలు ఏర్పాటు చేయాలని జిహెచ్ఎంసి కమిషనర్ కి వినతి పత్రం అందజేయడంతో మల్కాజిగిరి లో రాజకీయ పార్టీల మధ్య విమర్శల పర్వం మొదలయింది. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన వినతి పత్రాన్ని సఫైల్ గుడా లేక్ పార్క్ వాకర్స్ అసోసియేషన్ , యోగ అసోసియేషన్ మారియో లాఫింగ్ క్లబ్ సభ్యులు సఫిల్గుడా లేక్ పార్క్ పై విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రతిపాదనను వ్యతిరేకించారు. సఫిల్గుడా లేక్ పార్ పై విగ్రహాలు ఏర్పాటు చేయకుండా స్థానిక బిజెపి కార్పొరేటర్ శ్రవణ్ అడ్డుపడుతున్నారని కొందరు టిఆర్ఎస్ నాయకులు సామాజిక మాధ్యమాలలో వీడియో పెట్టారు.
దీనిపై స్పందించిన మల్కాజిగిరి 140డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ తాను ఎప్పుడూ విగ్రహ ఏర్పాటును వ్యతిరేకించలేదని, ఇది కేవలం తాను చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల్ని ఓర్వలేక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చిల్లర రాజకీయం చేస్తున్నారని, మహనీయులకు కూడా ఎమ్మెల్యే కులాన్ని అంటగడుతూ మల్కాజిగిరి ప్రజల మధ్య చిచ్చు పెడుతూ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని వ్యాఖ్యానించారు.
ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పై మల్కాజిగిరి కార్పొరేటర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ టిఆర్ఎస్ శ్రేణులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యేని విమర్శించే స్థాయి కార్పొరేటర్ శ్రవణ్ కి లేదని విగ్రహాల ఏర్పాటు విషయంలో కొందరు కుల సంఘాలు ఎమ్మెల్యేకి వినతిపత్రం ఇవ్వడం కారణంగానే ఎమ్మెల్యే దాన్ని అధికారులను కోరారని వివరణ ఇచ్చారు.
మల్కాజిగిరి సఫిల్గుడా లేక్ పార్క్ పై విగ్రహాలు ఏర్పాటు చేసే ఆలోచనలు వెనక్కి తీసుకోవాలని లేక్ పార్క్ అన్ని కులాలకు అన్ని మతాలకు సంబంధించిన , దీన్ని రాజకీయం చేయొద్దని సఫిల్గుడా లేక పై విగ్రహాలు ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని దీనిపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు కూడా చేసామని వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 23 :** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేసి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివా(స్రావు, హరికృష్ణలతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.

బెల్లంపల్లి మండలం చాకేపల్లి గ్రామానికి చెందిన గోమాస బింగమ్మ,గోమాస భాగ్యలక్ష్మి,గోమాస ధనలక్ష్మి, దుర్గం సౌందర్య తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తులు అందజేశారు. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ప్రతినిధులు తమ దరఖాస్తులో ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో ఎలాంటి షరతులు లేకుండా లబ్దిదారులకు నిధులు మంజూరు చేయాలని, బడ్జెట్లో ఈ పథకం కొరకు నిధులు పెంచాలని, రాజకీయ ప్రమేయం లేకుండా అర్హులందరికీ పథకం వర్తింపచేయాలని కోరారు.లక్షెట్టిపేట మండలం పాత కొమ్ముగూడెం గ్రామానికి చెందిన శంకరి సత్యం తనకు ఇంటి స్థలం ఉందని,ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింపచేసి ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.జైపూర్ మండలం కిష్టాపూర్ గ్రామం ఎస్.సి. కాలనీవాసులు తమ ప్రాంతంలో ఒక అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండల కేంద్రానికి చెందిన చిత్తారి కిరణ్ కుమార్ హాజీపూర్ మండలం గుడిపేటలో గల కేంద్రీయ విద్యాలయం విద్యార్థుల సౌకర్యార్థం క్యాతనపల్లి వరకు నడుస్తున్న ఆర్.టి.సి. బస్సును మందమర్రి వరకు నడిపించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండల కేంద్రానికి చెందిన గంగవరపు శ్రీహరి తాను కోటపల్లి మండలంలోని లింగన్నపేట, రాజారాం గ్రామాలలో మహిళ భవనములను నిర్మించాలని, సంబంధిత బిల్లులు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.మందమర్రి మండల కేంద్రానికి చెందిన అంకం సాగర్ సివిల్ కాంట్రాక్టర్ అయిన తాను హాజీపూర్ మండలం రాపల్లి గ్రామంలో స్లాబ్ కల్వర్టు పని పూర్తి చేశానని, బిల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.నస్పూర్ మండల కేంద్రానికి చెందిన పిట్ట సుశీల ఒంటరి మహిళ అయిన తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణం కమ్మరివాడకు చెందిన సుబ్రహ్మణ్యం తాను 3 సంవత్సరాలుగా పక్షవాతంతో బాధపడుతున్నాను అని, తనకు దివ్యాంగ పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు.జైపూర్ మండలం టేకుమట్ల గ్రామానికి చెందిన దేవి లక్ష్మి నిరుపేద అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రజావాణి కార్యక్రమంలో 49 దరఖాస్తులు అందాలని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాజీపేట గ్రామంలో దగ్ధమైన ఇల్లును పరిశీలించిన ప్రభుత్వ విప్.

### అధైర్య పడవద్దు- అండగా ఉంటా.

### ప్రభుత్వం తరపున ఆదుకుంటామని హామీ.

### ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ప్రభుత్వ విప్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** సోమవారం రోజున వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట గ్రామంలో ఉదయం అగ్ని ప్రమాదం జరిగి మాజీ సర్పంచ్ గొర్రె రాజవ్వ - మైసయ్య ఇల్లు దగ్ధం కాక విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దగ్ధమైన ఇల్లును పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. సెస్ అధికారులతో, జిల్లా కలెక్టర్ తో మాట్లాడి తక్షణ సహాయం కింద పరిహారం అందజేయవలసిందిగా సూచించారు. నిత్యవసర వస్తువులు బాధిత కుటుంబానికి అందజేశారు. వెంటనే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారు. ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టకరమని ప్రభుత్వం తరఫున అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు.



## బ్రహ్మంగారి భోధనలను యువత స్పూర్తిగా తీసుకోవాలి ఎమ్మెల్సీ మధుసూదనచారి



బ్రహ్మంగారి భోధనలను యువత స్పూర్తిగా తీసుకొని సన్మార్గంలో పయనించాలని మాజీ స్పీకర్ ఎమ్మెల్సీ మధుసూదనచారి పిలుపునిచ్చారు ట్యాంకబండ్ పై గల శ్రీ పొత్తులూరి వీరభ్మేంద్ర స్వామి విగ్రహం వద్ద విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ మధుసూదనచారి మరియు ఏసీపీ కమ్మరిపల్లి కిరణ్ కుమార్ పాల్గొన్నారు ముందుగా వీరబ్రమేంద్ర స్వామి విగ్రహనికిపూలు సమర్పించారు ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ వీరబ్మేంద్ర స్వామి భవిష్యత్ ను ముందే అంచనా వేసి రాసిన కాలాజ్ఞనం ఎంతో ప్రసిద్ధి చెందిందని విశ్వకర్మఅన్నారు అదునాతన గ్రంధం లో పేర్కొన్నారు అనేక సంఘటనలు నిజమైయ్యాయనిగుర్తుచేశారు విశ్వకర్మ సంఘం లో యువత ఐక్యతను చాటెందుకు యువత యాత్రను చేపట్టినట్లు నిర్వాకులు తెలిపారు ట్యాంకబండ్ నుండి శ్రీశైలం వరుకు వివిధ వాహనాలలో ర్యాలీ గా భయాలు దేరినట్టు చెప్పేరు ఈకార్యక్రమంలో నిర్వాహక్కుల సంఘం నాయకులు. విశ్వనాధుల పుష్పగిరి. ఖతరోజు కిరాణకుమార్ ట్రాన్సకొ (ఎడీఈ) కమ్మరి పల్లి కిరణ్ కుమార్ (ఏసీపీ) మరోజు సుదర్శనచారీ. కుందారపు గణేష్ చారి తదితరులు పాల్గొన్నారు

## క్రీడలతో చదువులో ఏకాగ్రత పెంపొందుతుంది

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ జూన్ 23 :** క్రీడలతో విద్యార్థులలో చదువుపై ఏకాగ్రత పెంపొందుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.ఒలంపిక్ డే రన్-2025 కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని ఐ.బి.చౌరస్తా నుండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానం వరకు నిర్వహించిన రన్లో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి హన్మంతు రెడ్డి, ఎ.సి.పి.ప్రకాష్,షెడ్యూల్డ్ కులముల సహకార సంస్థ ఈ.డి.దుర్గాప్రసాద్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలని, క్రీడలతో చదువుపై ఏకాగ్రత పెంపొందుతుందని తెలిపారు.ప్రతి రోజు కొంత సమయం వ్యాయామం, క్రీడలకు కేటాయించుకోవాలని, తద్వారా శారీరకంగా, మానసికంగా ధృఢంగా ఉంటారని తెలిపారు. క్రీడలతో నాయకత్వ లక్షణాలు అలవడుతాయని, స్నేహభావం పెరుగుతుందని, గెలుపు-ఓటములను సమానంగా తీసుకొనే నిబద్ధత కలుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సి.ఐ.ప్రమోద్ రావు సంబంధిత అధికారులు, విద్యార్థినీ,విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసాలో 1 లక్షా 46 వేల 808 రైతుల ఖాతాలలో నగదు జమ

### జిల్లా వ్యవసాయ అధికారి కల్పన



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 23 :** రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన రైతుభరోసా పథకంలో భాగంగా 1లక్షా 46 వేల 808 రైతుల ఖాతాలలో 176 కోట్ల 95 లక్షల 36 వేల 781 రూపాయలు జమ చేయడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 18 మండలాలలోని 419 గ్రామాలలో 1 లక్షా 71 వేల 307 మంది రైతులకు రైతు భరోసా అందించవలసి ఉండగా1 లక్షా 51 వేల 13 మంది రైతులకు సంబంధించిన 197 కోట్ల 74 లక్షల10 వేల 196 రూపాయలు ప్రభుత్వ ఖజానాకు పంపించడం జరిగిందని,1లక్షా 46 వేల 808 రైతుల ఖాతాలలో 176 కోట్ల 95 లక్షల 36 వేల 781 రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు.

## ఘనంగా శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి




**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్ 23:** డా, శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగానాచారం డివిజన్ బీజేపీ అధ్యక్షులు కొమ్మగల్ల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో బలిదాన్ దివస్ నిర్వహించారు. శ్యామాప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ నడిపించిన బాటలో బీజేపీ పయనిస్తుందన్నారు. శ్యాంప్రసాద్ ముఖర్జీ బీజేపీని స్థాపించడంతో నేడు దేశంలో సురక్షిత పాలనను బీజేపీ ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమం లో ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి రవినాయక్, జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి గోపాల్ గౌడ్, జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు రాగిరి మోహన్ రెడ్డి, జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు రవికాంత్,డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు మల్కా ప్రకాష్, పాదం వెంకటేష్, చంద్రమౌళి,ఆనంద్, గుప్తా, ప్రతాప్ రెడ్డి, సాయి గౌడ్, రాజి రెడ్డి, వెంకట్ నాయక్, శ్రీధర్ రెడ్డి, గోపి, నవీన్ రెడ్డి, మంజుల వాణి, లావణ్య, వరలక్ష్మి, కల్పనా, ప్రవీణ్, వెంకటేశ్వలు తదితరులు పాల్గొన్నారు

## అర్హులైన జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ల ను వెంటనే ఇచ్చి వేయాలి.. మెట్టుకాడి శ్రీనివాస్

### జాతీయ అధ్యక్షులు బిసి మహాసభ.

### సంఘీభావం తెలిపిన ప్రజాసంఘాలు




టి డబ్ల్యూ జె ఎఫ్ మహబూబ్నగర్ విభాగం జర్నలిస్టులు ఈరోజు మహబూబ్నగర్ ధర్నాచౌక్ లో తమ న్యాయపరమైన డిమాండ్ల సాధన కొరకు నిరాహార దీక్ష కు పూనుకున్నారు. జర్నలిస్టులకు బీమా వసతి కల్పించాలని అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూమ్ లు కేటాయించాలని, మౌలాలిగుట్ట దగ్గర Go2 పద్ధతిలో కట్టిన డబుల్ బెడ్ రూములలో గృహములు మంజూరై పట్టా సర్టిఫికెట్లు ఇచ్చిన జర్నలిస్టులకు వెంటనే కనీస సదుపాయాలు కల్పించి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను హ్యాండ్ ఓవర్ చేయాలని ఒకరోజు ధర్నా చేపట్టడం జరిగింది. ఈ ధర్నాకు సంఘీభావం తెలుపుతూ బీసీ మహాసభ జాతీయ అధ్యక్షులు శ్రీనివాసు మాట్లాడుతూ తెలంగాణలో డబుల్ బెడ్ రూమ్ మంజూరు కావాలంటే దారిద్ర రేఖకు దిగువన ఉన్న ఇల్లు లేని ప్రతి ఒక్కరు గృహం మంజూరుకు అర్హులేనని చాలీచాలని జీతాల తో ఇబ్బందులు పడుతూ అద్దె ఇళ్లలో అద్దె చెల్లించలేక అవస్థలు పడుతున్న జర్నలిస్టులందరికీ డబుల్ బెడ్ రూమ్ లు ఇచ్చి ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలియజేశారు. జర్నలిస్టులకు పట్టాలిచ్చి ఇల్లు కేటాయించడం కాకుండా వారికి నోటీసులు ఇవ్వడం విడ్డూరంగా ఉందని ప్రభుత్వం యొక్క దమన నీతికి ఇది నిదర్శనమని విమర్శించారు. సమాజంలో సమస్యలను అక్రమాలను వెలుగులోకి తెచ్చే జర్నలిస్టులు ప్రభుత్వానికి సమాజానికి సారథిగా సారథిగా ఉంటారు అలాంటి జర్నలిస్టులే నేడు తమ సమస్యల పరిష్కారం కోసం రోడ్ ఎక్కడం అంటే ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అన్నే. రాజకీయాలకతీతంగా ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చి సమాజంలో నాలుగవ స్తంభమైన జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ కేటాయించి బీమా వసతి కల్పించి కనీసం మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమాల్లో ప్రజా సంఘాల జేఏసీ నాయకులు సారంగి లక్ష్మీకాంత్ కూడా పాల్గొని సంఘీభావం తెలిపారు

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



**కూకట్పల్లి (ప్రజబలం) జూన్ 23** :కూకట్పల్లి నియోజకవర్గం లోని ఓల్డ్ బోయిన్పల్లి చెందిన 1)నసీం ఫర్ దోస్త్, హైదర్ షరీఫ్ కి 60,000 చెక్కు, 2) మూసాపేట్ కి చెందిన సిహెచ్ ఉమా మహేష్, సిహెచ్. త్రిమూర్తి కి 50,000 రూపాయల చెక్కు 3) ఓల్డ్ బోయిన్పల్లి కి చెందిన అయేషా నయీమ్, ఖజానాయుముద్దీన్ కి 60,000వేల చెక్కు,4) ఫతేనగర్ డివిజన్లోని ఈ. ఇంద్రాణి కి 60,000 వేల రూపాయల చెక్కు,5) బాలానగర్ డివిజన్లోని పర్విన్ జహాన్,కాజా నసీర్ అహ్మద్ కి 30,000 వేల రూపాయల చెక్కులు మంజూరైనవి.కూకట్పల్లి టిపిసిసి ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి ధరకాస్తూ చేసుకోగ 2,60,000 రూపాయలు మంజురు అయినవి. అట్టి చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మయ్య, కుక్కల రమేష్, ఆయాజ్, అస్లాం , హమీద్ , రాజ్ పటేల్ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# హిందూ జేఏసీ ఆధ్వర్యంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ కు వినతి.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వేములవాడలో అభివృద్ధి పేరుతో హిందూ దేవి - దేవత విగ్రహాలను తొలగించడం మరియు భక్తుల మనోభావాలను దెబ్బతినే విధంగా చర్యలు తీసుకోకూడదని, ఆలయంలో కాంట్రాక్ట్ పనులు హిందువులకే ఇవ్వాలని, అన్యమతస్తులకు సంబంధించిన కట్టడాలను తొలగించి వేరొక చోట నిర్మించాలని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో హిందూ జేఏసీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, మదన్ గుప్తా, గడప కిషోర్ రావు, నామాల శేఖర్, పల్లెల శేఖర్, జితేందర్ రెడ్డి, హిందూ సంస్థల నాయకులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి.

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాబలం) జూన్ 23 :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి లతో కలిసి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. స్వీకరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని, వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని, ప్రజావాణి పోర్టల్ లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని తెలిపారు.



ప్రజావాణి కార్యక్రమంలో 56 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 23, గృహ నిర్మాణ శాఖకు 15, ఉపాధి కల్పనకు 01, పెన్షన్ 02, ఇతర శాఖలకు సంబంధించినవి 15 దరఖాస్తులను స్వీకరించగా వాటిని పరిశీలించిన అనంతరం సమావేశ మందిరంలోనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, తహసీల్దార్లు, ఎం పి డి ఓ లు, ఎంపిఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల సౌకర్యార్థం వేములవాడ రాజన్న ఆలయంలో లైవ్ టీవీలు ఏర్పాటు.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో గుడిలోని క్యూలైన్స్, లడ్డు కౌంటర్ తదితర ప్రాంతాల్లో భక్తుల సౌకర్యార్థం లైవ్ టీవీలు ఏర్పాటు చేయడం జరిగింది. అనునిత్యం రాజన్న ఆలయ ఈవో రాధాబాయి క్షేత్రస్థాయిలో ఆలయాన్ని పర్యవేక్షిస్తున్నారు. ఆలయంలో నిత్యం జరిగే పూజ కార్యక్రమాల వివరాలతో కూడిన సమాచారం, భక్తుల రద్దీ, ప్రత్యక్ష ప్రసారం అవుతుందని, భక్తులందరూ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయానికి సంబంధించిన వెబ్సైట్ తో పాటు ఎస్ ఆర్ ఆర్ ఎస్ డి యూట్యూబ్ ఛానల్ సైతం ఫాలో కావాలని ఆలయ అధికారులు కోరుతున్నారు.

# హనుమాజీపేట లో భారీ అగ్ని ప్రమాదం.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** సోమవారం రోజున ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట గ్రామానికి చెందిన గొర్రె రాజవ్వ - మైసయ్య ఇల్లు దగ్ధమైంది.

ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంతో ఒక్కసారిగా చెలరేగిన మంటలు హనుమాజీపేట గ్రామస్తులను వనికించాయి.

స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి వేములవాడలోని ఫైర్ సిబ్బంది సకాలంలో చేరుకొని మంటలను అదుపు చేసినారు.

అగ్ని ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్నారు.

# జోగిపేట లో ముస్తాబైన ఇందిరమ్మ మోడల్ హౌస్

## అందోల్ అసెంబ్లీలో జోరుగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

## జోగిపేట పట్టణంలో ముస్తాబైన మోడల్ ఇల్లు

## ఆరోగ్య మంత్రి ఆదేశాలతో పనులు వేగవంతం



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి? ( జూన్ 23 ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా, అర్హులైన నిరుపేదలకు సొంతింటి కల సహకారం చేయాలని సదుద్దేశంతో, కాంగ్రెస్ ప్రభుత్వం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకానికి శ్రీకారం చుట్టింది, ఇందులో భాగంగానే ప్రతి నియోజకవర్గానికి మొదటి విడతగా, ప్రభుత్వం, 3,500, ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయగా , ఆందోల్ మండలానికి 376, ఇందిరమ్మ ఇండ్లు, మంజూరయ్యాయి, ఇందులో 296,ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి, కలెక్టర్ నుంచి ప్రోసిడింగ్ వచ్చాయి, ఆయా గ్రామాలలో 110,ఇండ్ల నిర్మాణానికి ముగ్గు( మార్కింగ్) చేసి పనులు ప్రారంభించారు, 60, గజాలలోపే ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసేలా అధికారులు, లబ్ధిదారులతో ముగ్గు పోసి నిర్మాణం చేపడుతున్నారు, 55,నుంచి 60,గజాలు, మించకుండా, మార్కింగ్ చేస్తున్నారు, ఇండ్ల నిర్మాణానికి పోసిన ముగ్గును, ఫోటో తీసి, మొబైల్ యాప్ లో జియో ట్యాగింగ్ చేస్తున్నారు, బిస్వెంట్ నిర్మాణం అనంతరం మళ్లీ మొబైల్ యాప్ లో, బిస్వెంట్ ఫోటోతో జియో ట్యాగింగ్ చేసి, మొదటి బిల్లు కోసం ఆన్లైన్లో ఎంట్రీ చేసి, లబ్ధిదారుని ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్, వివరాలు నమోదు చేస్తున్నారు, వారం రోజుల్లో ఇందిరమ్మ ఇండ్ల బిల్లులను ప్రభుత్వం చెల్లిస్తుంది, అందోల్ జోగిపేట మున్సిపాలిటీకి ప్రభుత్వం మొదటి విడతగా, 20,వార్డుల గాను 205, ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసింది, ఇందులో ఇప్పటికే 177, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి, ప్రోసీడింగ్ కాపీలను, లబ్ధిదారులకు అందించారు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం, మున్సిపాల్టిలో 70, ఇండ్ల నిర్మాణానికి ముగ్గు, ( మార్కింగ్) చేసి పనులు ప్రారంభించారు, ఆయా అవార్డుల పరిధిలో, నాలుగు నుంచి ఐదు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు సాగుతున్నాయి, ఇందిరమ్మ ఇండ్లు ఎలా చేపట్టాలని లబ్ధిదారులకు, అవగాహన కోసం జోగిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో, అధికారులు చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల మోడల్ ఇల్లు పూర్తయింది, మంత్రి ఆదేశాలతో జోరుగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాలతో మండల పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల పనులు వేగవంతంగా సాగుతున్నాయి, పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన అందోల్ మండలం నేరడిగుంట, గ్రామంలో 15, ఇండ్లకు పైగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు సాగుతున్నాయి, ఇందులో భీస్మెంటు వరకు పనులు చేపట్టిన నలుగురి లబ్ధిదారులకు మొదటి విడతగా, బిల్లులు చెల్లించామని అధికారులు తెలిపారు, ఆయా గ్రామాల్లో చేపట్టే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను, ఎప్పటికప్పుడు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, మొబైల్ యాప్ లో జియో ట్యాగింగ్ చేస్తున్నారు, ఇందిరమ్మ ఇండ్లు పూర్తిస్థాయిలో నిర్మాణం చేపట్టిన ప్రతి నిర్మాణానికి, జియో ట్యాగింగ్ చేయిస్తే,రూ,5,లక్షల,ఇందిరమ్మ బిల్లులు వస్తాయని,అధికారులు తెలుపుతున్నారు, బిల్లులు రావేమో అని అపోహలు నమ్మవద్దని, అధికారులు లబ్ధిదారులకు సూచిస్తున్నారు....

# మాదకద్రవ్యాల మీద అవగాహన సదస్సు.

## మాదకద్రవ్యాల నివారణలో ప్రతి ఒక్కరు సహకరించాలి - వేములవాడ రూరల్ ఎస్సై అంజయ్య.

**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా- అవగాహన వారోత్సవాలలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఆదేశాల మేరకు వేములవాడ రూరల్ మండలంలోని హనుమాజీపేట గ్రామంలో ఎస్సై అంజయ్య ఆధ్వర్యంలో కార్యక్రమం



నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై అంజయ్య మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలన గురించి ప్రతి ఒక్కరు సహకరించాలని, గంజాయి వంటి మాదకద్రవ్యాలను సాగుచేసినట్లుగాని, రవాణా చేసినట్టుగానీ, సేవిస్తున్నట్లుగాని, విక్రయిస్తున్నట్లు తెలిసిన చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. యువత మత్తుకి బానిసలు కావద్దని మరియు తమ బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు అని యువతను హెచ్చరించారు. గంజాయి కి సంబంధించిన సమాచారాన్ని పోలీస్ వారికి అందిస్తే వారి సమాచారం గోప్యంగా ఉంచుతామని మాదకద్రవ్యాలను నివారణలో ప్రతి ఒక్కరూ పోలీస్ వారికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హనుమాజీపేట గ్రామస్తులతో పాటు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వేములవాడలో ఘనంగా డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ స్ఫూర్తి దివాస్ కార్యక్రమం.







**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** కేంద్ర, రాష్ట్ర, మరియు జిల్లా పార్టీ ఆదేశాల మేరకు సోమవారం రోజున వేములవాడ రూరల్ మండలం పార్టీ కార్యాలయంలో రూరల్ మండలం అధ్యక్షుడు బూరుగుపల్లి పరమేష్ అధ్యక్షతన డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ స్మృతి దివాస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొప్ప దేశభక్తుడు, దూర దృష్టి గల నాయకుడు, విద్యావేత్త, మనందరికీ స్ఫూర్తిదాయుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ అని అన్నారు. దేశంలో రెండు జెండాలు, రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానులు చట్టాన్ని తిరస్కరించి, అఖండ భారత దేశం కోసం 1953 జూన్ 23న తన జీవితాన్ని అర్పించి విడిచిన పుణ్యాత్ముడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ, 21వ తేదీ అక్టోబర్ 1951న భారతీయ జనసంఘు స్థాపించారని, వ్యవస్థాపక అధ్యక్షులు అయ్యారని, ఆయన నాయకత్వంలో భారతీయ జన సంఘు కు మొదటి సార్వత్రిక ఎన్నికల్లో మూడు లోక సభ స్థానాలు గెలుపొందడం జరిగిందన్నారు.

పార్లమెంట్లో సంఖ్యా బలం తక్కువగా ఉన్నప్పటికీ, కాశ్మీర్ అయినా గాని, మరి ఏదైనా అంశం పైన గానీ, చర్చలో శ్యాంప్రసాద్ ప్రసంగాలను తోటి సభ్యులు ఎంతో ఆసక్తిగా వినేవారు అని అన్నారు. రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాత అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగానికి 371 అధికరణ జోడించి జాతీయ సమగ్రతను తీవ్రంగా దెబ్బతీసేందుకు ప్రయత్నించిందని, దీనికి నిరసనగా డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ కేంద్ర పరిశ్రమలు మరియు బాజీ స్టిక్స్ శాఖ మంత్రి పదవికి రాజీనామా చేశారని పేర్కొన్నారు. దేశ ప్రతిష్ట, జాతి సమగ్రత కోసం కాశ్మీర్ కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పిస్తున్నట్లు ఆర్టికల్ 370 ను రాజ్యాంగం నుంచి తొలగించాలని భారీ ఎత్తున ఉద్యమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ఆ సమయంలో జమ్మూ కాశ్మీర్లో పర్యటించేందుకు ఆర్టికల్ 370 ప్రకారం అనుమతి తీసుకోవాలి. నా దేశంలో నేను పర్యటించేందుకు ఎవరి అనుమతి అక్కర్లేదంటూ శ్యాంప్రసాద్ ముఖర్జీ జమ్మూ కాశ్మీర్ బయలుదేరారని పేర్కొన్నారు. అనుమతి లేని కారణంగా జమ్ము కాశ్మీర్ సరిహద్దుల్లో ఆయనను అరెస్ట్ చేసి జైల్లో పెట్టారని పేర్కొన్నారు. దాదాపు నెల రోజుల తర్వాత జమ్మూ కాశ్మీర్ జైల్లో అనుమానాస్పద స్థితిలో ఆయన తుది శ్వాస విడిచారని పేర్కొన్నారు. ఒకే జెండా, ఒకే రాజ్యాంగం, ఒకే ప్రధాని లక్ష్యం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన భారతమాత ముద్దుబిడ్డ డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ స్వప్నం నేడు ప్రధాని మోడీ నేతృత్వంలో ఆర్టికల్ 370 రద్దు చేయడం ద్వారా సహకారమైందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆర్టికల్ 370 మరియు ఆర్టికల్ 35ఏ ని తొలగించి జమ్మూ కాశ్మీర్ ను భారతదేశ ప్రధాన ప్రవంతిలో కలపడం ద్వారా శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఏక్ భారత్ కలలు సహకారం చేశారన్నారు. ఇది కేవలం రాజ్యాంగ చర్య మాత్రమే కాదు, సైద్ధాంతిక నిబద్ధతను నెరవేర్చడం అన్నాడు.

ఆర్టికల్ 370 రద్దు తర్వాత కేంద్ర ప్రభుత్వ పథకాలు జమ్ము కాశ్మీర్లో అమలు అవుతున్నాయి అని పేర్కొన్నారు. అనేక అభివృద్ధి ప్రాజెక్టు ప్రారంభమయ్యాయి అని తెలిపారు. మౌలిక సదుపాయాలు గణనీయంగా పెరిగాయి అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ మంద రాజేందర్, కోకన్వీనర్ తోట శేఖర్, బూత్ అధ్యక్షులు ఆడెపు విజయ్, లక్కం తిరుపతి, సాగర్ల నరేష్, చొప్పరి కరుణాకర్, లింగంపల్లి కిషోర్, రెడ్ల మహేష్, సిలువేని హరీష్, ముష్కం సంజీవ్, గంగుల ప్రసాద్, లక్కాకుల కుమారస్వామి, బిజెపి సీనియర్ నాయకులు గుమ్మడి శ్రీనివాస్, సుంకరి నరేందర్, లింగంపల్లి కుంటయ్య, జింక మధు, పెద్దపల్లి మనోజ్, సండే సారి మల్లికార్జున్, వనపర్తి పరశురాములు, ఉప్పుల గౌతం, ఆవునూరు తిరుపతి, నందగిరి రాహుల్, బాసర వేణి ప్రసాద్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షునిగా కొలిపాక నరసయ్య.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ రాజన్న లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గమును పట్టణంలోని ఇన్ కేబుల్ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వేములవాడ రాజన్న లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షులుగా కొలిపాక నరసయ్య, కార్యదర్శిగా ఈసంపల్లి శ్రీనివాస్, కోశాధికారిగా తోట శేఖర్, ఉపాధ్యక్షులుగా సుమన్, చార్టెడ్ అధ్యక్షులుగా గోస్కుల రవి, నియామకమయ్యా రు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న పీఎం జిఎఫ్ ఎన్సిసి హనుమాన్ల రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పడ్డ నూతన కార్యవర్గం కు బాధ్యతలు అప్పగిస్తూ ముఖ్యఅతిథి హనుమల్ల రాజిరెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ పేరిట సేవా కార్యక్రమాలు చేయాలని, వేములవాడలో లయన్స్ క్లబ్ భవన ఏర్పాటు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కొలిపాక నరసయ్య మాట్లాడుతూ వేములవాడ రాజన్న లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత ప్రజల సౌకర్యాల కోసం మేము చేపట్టే వివిధ కార్యక్రమాలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా, క్యాన్సర్, కంటి ఆపరేషన్లు, కృత్రిమ అవయవాలు మరియు పిల్లల రక్తహీనత, పై చదువులు, పిల్లల మోటివేషన్ తదితర అంశాలు మరియు సభ్యత్వాలను పెంచుతామని, రానున్న రోజుల్లో లయన్స్ క్లబ్ భవన నిర్మాణం కోసం తమ వంతు సహకారం అందిస్తామన్నారు. గతంలో చాలా సందర్భాల్లో లయన్స్ క్లబ్ సమావేశంలో పాల్గొన్నానని, లయన్స్ క్లబ్ నిర్వాహకులు చేసిన మోటివేషన్ ఎంతగానో మార్చిందని, హనుమాన్ల రాజిరెడ్డి ఆధ్వర్యంలో పనిచేయడం సంతోషంగా ఉందన్నారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. నూతన కార్యవర్గం లయన్స్ క్లబ్ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కిషోర్ ఆర్ సి, కంటే శంకర్ జెడ్ సి, రాపల్లి శ్రీధర్ మాజీ ప్రెసిడెంట్, శ్రీనివాస్ నూతన ప్రెసిడెంట్, డాక్టర్ చికోటి సంతోష్, వెంకటేశ్వరరావు, గోయికారి శ్రీనివాస్, ప్రెస్ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.




# వేం నరేందర్ రెడ్డిని కలిసిన మహంత్ అర్జున్ కుమార్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూన్ 23:** తెలంగాణ ముఖ్యమంత్రి సలహాదారు (ప్రజా వ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డిని సోమవారం హైదారాబాద్ లోని తన నివాసంలో తెలంగాణ కాంగ్రెస్ యువజన రాష్ట్ర నాయకులు మహంత్ అర్జున్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలలో యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరానని ఆయన తెలిపారు.

# వేములవాడ పట్టణ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు.

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.
## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన విప్.
## లక్ష్మీపురం పెద్దమ్మ కాలనీలో పలు ఇండ్ల పరిశీలన, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి హామీ.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ పట్టణానికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. వేములవాడ పట్టణంలోని మూడో వార్డు లక్ష్మీపురం, 17వ వార్డు శాస్త్రి నగర్, 18 వ వార్డు గాంధీనగర్లలో 32 లక్షలతో సైడ్ డ్రైనేజ్, సిసి రోడ్లు మరియు సిసి కల్వర్టుల నిర్మాణానికి వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల సంక్షేమమే పరమావధిగా ముందుకు పోతున్నామని తెలిపారు. వేములవాడ పట్టణం, రాజన్న ఆలయం రెండు కళ్ళలాగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి తీవ్రంగా కృషి చేస్తున్నారని తెలిపారు. 52 సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న వేములవాడ పట్టణంలో రాజన్న ఆలయం ముందు రోడ్డు విస్తరణ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో ముందు అడుగు పడినట్లు తెలిపారు. ఇప్పటికే వందల కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకరం చుట్టారని వారి పేర్కొన్నారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఆశీర్వాదాలు అందజేయాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి
## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా** ప్రజావాణిలో స్వీకరించిన ధరఖాస్తులను సంబంధిత శాఖల అధికారలకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి డిఆర్ఓ హరిప్రియతో కలిసి కలెక్టరు (117) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం ఉండకూడదని అదనపు కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే ధరఖాస్తుల గురించి అర్జీదారులకు ఎందుకు తిరస్కరిస్తున్నామనే విషయాన్ని తప్పనిసరిగా వివరంగా తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా - అవగాహన వారోత్సవాల్లో భాగంగా మొక్కలు నాటిన వేములవాడ రూరల్ పోలీసులు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా - అవగాహన వారోత్సవాల్లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే ఆదేశాల మేరకు వేములవాడ రూరల్ మండలంలోని నూకలమర్రి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల యందు మొక్కలు నాటడం జరిగింది. అనంతరం వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల గురించి వాటి వల్ల జరిగే నష్టం గురించి విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలి అని, గుర్తు తెలియని వ్యక్తులు ఇచ్చే పదార్థాలు, చాక్లెట్లు, తీసుకోకూడదు అని ఏదైనా సమాచారం తెలిస్తే 1908 నెంబర్కు సమాచారం ఇవ్వవచ్చు అని తెలిపారు . ఈ కార్యక్రమంలో పోలీసులు, నూకలమర్రి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# గంజాయి రహిత సమాజ నిర్మాణమే మనందరి లక్ష్యం కావాలి

## మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూన్ 23:** యువత, ముఖ్యంగా విద్యార్థులు మత్తు పదార్థాల మహమ్మారికి దూరంగా ఉంటూ, ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, గంజాయి రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని మంచిర్యాల జిల్లా డెప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ) ఏ. భాస్కర్, ఐపీఎస్ పిలుపునిచ్చారు. యాంటీ-డ్రగ్ అవేర్నెస్ వారోత్సవాలలో భాగంగా సోమవారం మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన పలు కార్యక్రమాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ మోడల్ స్కూల్లో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో డీసీపీ మాట్లాడుతూ, "విద్యార్థి దశ మీ జీవితానికి అత్యంత కీలకమైన పునాది. ఈ సమయంలో తెలియని ఆకర్షణలకు లోనై గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన పడితే మీ భవిష్యత్తు అంధకారమయమవుతుంది .ఇది కేవలం మీ ఆరోగ్యాన్ని మాత్రమే కాదు, మీ కుటుంబాన్ని, మీ కలలను కూడా నాశనం చేస్తుంది. పోలీసులు మీ శ్రేయోభిలాషులు. ఎన్.డి.పి.ఎస్ యాక్ట్ చాలా కఠినమైనది, ఒకసారి ఈ కేసులో చిక్కుకుంటే జీవితాంతం దాని పర్యవసానాలు అనుభవించాల్సి వస్తుంది. కాబట్టి, మీరంతా చైతన్యవంతులై, మీ స్నేహితులను కూడా ఈ వ్యసనం వైపు వెళ్లకుండా కాపాడాలి" అని హితవు పలికారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా, గంజాయి దుష్ప్రభావాలను కళ్ళకు కట్టినట్లు చూపే దృశ్యరూపక వీడియోలను ప్రదర్శించి, వారిలో బలమైన అవగాహన కల్పించారు.




**పర్యావరణ పరిరక్షణతో పాటు సామాజిక చైతన్యం:**
అంతకుముందు, డీసీపీ ఇతర ఉన్నతాధికారులతో కలిసి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం మరియు తెలంగాణ మోడల్ స్కూల్ ఆవరణలలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణతో పాటు, విద్యార్థులలో సామాజిక బాధ్యతను పెంపొందించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని వారు పేర్కొన్నారు.

మంచిర్యాల జిల్లాను గంజాయి రహితంగా మార్చేందుకు పోలీస్ శాఖ అహర్నిశలు శ్రమిస్తోందని, ఇందులో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతిరోజూ వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నామని డీసీపీ తెలిపారు. ప్రజల చైతన్యం, సహకారంతోనే గంజాయిని పూర్తిగా నిర్మూలించగలమని, తద్వారా నేరరహిత సమాజాన్ని స్థాపించగలమని ఆయన గట్టిగా విశ్వాసం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమాలలో బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ కాసర్ల శశిధర్ రెడ్డి, మందమర్రి తహసిల్దార్ శ్రీ సతీష్ కుమార్, మందమర్రి ఎంపీడీవో, కస్తూర్బా స్కూల్స్ జిల్లా కోఆర్డినేటర్, కస్తూర్బా, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్స్, మందమర్రి ఎస్సై శివనీతి రాజశేఖర్, అదనపు ఎస్ఐ నూనె శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులుగా బండి సదానందం యాదవ్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూన్ 23:** మందమర్రి పట్టణ ఆటో యూనియన్ కు గౌరవ అధ్యక్షులుగా అఖిలభారత యాదవ సంఘం అధ్యక్షుడు బండి సదానంద యాదవ్ను ఆటో యూనియన్ అధ్యక్షులు మొయ్య రాంబాబు ఆధ్వర్యంలో సభ్యుల తో కలిసి ఎంపిక చేసుకొన్నారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ గౌరవాధ్యక్షుడు బండి సదానందం యాదవ్ మాట్లాడుతూ ఆటో యూనియన్ గౌరవాధ్యక్షులుగా ఎంపిక చేసుకున్నందుకు యూనియన్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ మందమరి పట్టణంలో యూనియన్ కు సొంత భవనాన్ని నిర్మించుకునేందుకు చెన్నూరు ఎమ్మెల్యే రాష్ట్ర గనుల కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామితో మాట్లాడి అనుమతి తీసుకోవడం జరుగుతుందని అలాగే ఆటో కార్మికులకు ఎలాంటి సమస్యలు ఉన్నప్పటికీ మంత్రితో చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్షుడు మొయ్య రాంబాబు మాట్లాడుతూ ఆటో కార్మికులు రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితిలో ఉన్నారని వారంతా సంఘటితంగా ఒకచోట కలిసి సమస్యలను చర్చించుకునేందుకు సొంత కార్యాలయ భవనానికి స్థలంతో పాటు నిధులను తీసుకువచ్చేందుకు గౌరవ అధ్యక్షులు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు కార్మికులు రాగిడి రాంరెడ్డి, రాజేష్ మధుకర్, నరహరి దుర్గయ్య, పెద్ది రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించిన ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు





**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ జూన్ 23 :** మంచిర్యాల జిల్లాలోని లక్షెటిపేట మున్సిపాలిటీలో నూతనంగా నిర్మాణమవుతున్న 30 పడకల ప్రభుత్వాసుపత్రి పనులను సోమవారం మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సందర్శించి పనులను వేగవంతం చేయాలని సూచించారు.అలాగే ప్రభుత్వ పాఠశాల,కళాశాలను సందర్శించి అక్కడి మౌలిక సదుపాయాల గురించి ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ...వచ్చే నెల జూలై మూడవ తేదీన ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఆరిఫ్, మండల అధ్యక్షుడు పింగిలి రమేష్,జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్ కుమార్,మాజీ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం,గడ్డం త్రిమూర్తి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నలిమేల రాజు,రాందేని చిన్న వెంకటేష్,షాహిద్ అలీ,సురేష్ నాయక్,గుత్తికొండ శ్రీధర్, నవాబ్, గోప చిన్న రమేష్,తోట రమేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలి.

**ప్రకృతిని ప్రేమిద్దాం – చెడు వ్యసనాలకు దూరంగా ఉందాం. ఆరోగ్యకరమైన జీవితం కోసం చెట్లునాటి మత్తు పదార్థాలను దూరం పెట్టే అలవాటు పెంచుకుందాం. సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే.**




**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఇల్లంతకుంట, ( ప్రజాబలం),** సోమవారం రోజున ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ ఆవరణలో విద్యార్థులు, పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ.

మాదకద్రవ్యాల దుర్వినియోగం – అక్రమ రవాణా అవగాహన వారోత్సవాల సందర్భంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి అవగాహన కల్పించిన పోలీస్ అధికారులు సిబ్బంది.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవితం కోసం ప్రతి ఒక్కరు ప్రకృతిని ప్రేమిస్తూ చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థిని, విద్యార్థులు భాగస్వామ్యం కీలకమని, మాదకద్రవ్యాల వలన కలుగు అనర్థాలపై కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, గ్రామాలలో అవగాహన కల్పించాలని, ప్రతి ఒక్కరు చెట్లు నాటుతూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా అలవాటు చేసుకోవాలన్నారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ అనంతరం వారితో కలిసి సెల్ఫీ పాయింట్ వద్ద సెల్ఫీ దిగి విద్యార్థులతో ముచ్చటించిన జిల్లా ఎస్పీ,

ఈ కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పి శేషాద్రి ని రెడ్డి, సిఐ మొగిలి, టాస్క్ ఫోర్స్ సిఐ నటేష్, ఆర్ ఐ లు మధుకర్, యాదగిరి, ఎస్ ఐ లు అశోక్, శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన విలువైన జీవితాలు నాశనం చేసుకోవద్దు

## లక్షెట్టిపేట ఎస్సై గోపతి సురేష్







**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ జూన్ 23 :** యువత మత్తులో చిత్తుచిత్తు కాకూడదని,విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని లక్షెట్టిపేట ఎస్సై గోపతి సతీష్ పేర్కొన్నారు.సోమవారం పట్టణంలోని గుడ్ షెఫెర్డ్ స్కూల్ విద్యార్థులకు పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...డ్రగ్స్ వాడటం వల్ల కలిగే నష్టాల గురించి విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. చాలా మంది విద్యార్థులు డ్రగ్స్ బారిన పడి వారి విలువైన జీవితాలు నాశనం చేసుకుంటున్న సంఘటనలు చాలా ఉన్నాయి అన్నారు. విద్యార్థులు ఎవరు డ్రగ్స్ కు అలవాటు కావద్దని తెలిపారు.విద్యార్థి దశ చాలా కీలకం కాబట్టి చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువు పై శ్రద్ధ వహించాలని పట్టుదల క్రమశిక్షణతో చదివి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకోని రావాలని సూచించారు.

అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థుల తో కలిసి మొక్కలు నాటారు. మానవాళి మనుగడకు మొక్కలు చాలా అవసరం అని ప్రతి ఒక్కరు విధిగా తమ పరిసరాల్లో మొక్కలను నాటి వాటిని పరిరక్షించాలని తెలిపారు. ఈకార్యక్రమం లో పాఠశాల కరెస్పాండంట్ వై.శ్రీనివాస్, ప్రిన్సిపాల్ సెభాస్టియన్, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల తరగతి గదులకు సరిపడే పెయింటింగ్స్ వితరణ.

**50వేల విలువ చేస్తే పెయింట్ అందజేస్తున్న సంఘ స్వామి యాదవ్ ను అభినందించిన పాఠశాల అధ్యాపక బృందం.**

**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ మున్సిపల్ విలీన గ్రామమైన శాతరాజు పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని తరగతి గదులకు



పెయింటింగ్ వేసేందుకు ఒకటవ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ సంఘ అనుమవ్వతో పాటు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మాజీ ఎంపీటీసీ సంఘ స్వామి యాదవ్ తమ వంతు సహాయంగా తరగతి గదులకు సరిపడా 50,000/- వేల విలువ చేసే పెయింట్ డబ్బాలను సోమవారం పాఠశాలకు అందజేశారు.

ఈ క్రమంలో పాఠశాలలోని అన్ని గదులకు పెయింటింగ్ వేయడానికి పెయింట్ అందజేసిన దాతలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్. జీవనజ్యోతి తో పాటు, ఉపాధ్యాయులు అభినందించారు.

సుమారు 50,000 వేల విలువైన పెయింట్ ను పాఠశాల బహుకరించడం పట్ల అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ పొన్నాల సరోజ హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ పాఠశాలకు ఇంకా ఎవరైనా సహాయ, సహకారాలు అందించాలంటే తమను సంప్రదించాలని, మీరు అందించే సహాయం ఎంతో విలువైనదని, పిల్లల బంగారు భవిష్యత్ ఎంతో ఉపయోగకరమైన అన్నారు.

ఎక్కువమంది దాతలు ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధికి సహకరించాలని ఆమె కోరారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com